సంపుటి : 9
సంచిక : 12
పుటలు : 52
రు. 25లు
ISSN NO: 2582-8738
యు.జి.సి. గుర్తింపు పొందినది


ఎల్లనాడుల అమ్మనుడుల పండుగ - 2024, ఫిబ్రవరి 21

తెలుగుజాతి పత్రిక

అమ్మనుడి

నుడి నాడు నెనరు

ఫిబ్రవరి 2024



తెలుగు భాషాభివృద్ధికి
అందివచ్చిన ప్రతి
అవకాశాన్ని వినియోగించుకొని
విద్యారంగంలో తెలుగును
కీర్తిశిఖరాలకు చేర్చిన
తెలుగుజాతి ముద్దుబిడ్డ
పి.వి.నరసింహారావుగారిని
'భారతరత్న'తో
గౌరవించి,
కేంద్ర ప్రభుత్వం
తెలుగు ప్రజలందరికీ
ఆనందం కలిగించింది.

ప్రచారం ఎరుగని రాజకీయ నాయకుడు,
ప్రాచుర్యం కోరుకోని సాహితీవేత్త,
మౌనాన్ని ప్రేమించే బహుభాషావేత్త,
పాలనాదక్షుడు. భారత ప్రధానిగా
కీర్తి గడించిన తెలుగు బిడ్డ
పి.వి.నరసింహారావు గారికి
తెలుగు ప్రజలంతా జేజేలు పలుకుతున్నారు

తెలుగు భాషాజాతి పునర్నిర్మాణ సందర్భం ఇది

UNESCO

అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం 2024



యునెస్కో (ఐక్యరాజ్యసమితి) ప్రకటన

నేడు, ప్రపంచ జనాభాలో 40 శాతం మందికి వారి మాతృభాషలో విద్య అందుబాటులో లేదు. కొన్ని దేశాలలో ఈ సంఖ్య 90 శాతం కంటే ఎక్కువే. అయినప్పటికీ పాఠశాలల్లో విద్యార్థులు తమ చదువులకు సొంత భాష(ల)ను వాడడంతో ఒక బలమైన పునాది ఏర్పడుతోంది. అంతేగాదు, ఆత్మగౌరవం, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు పెరగడానికి తోడ్పడుతోంది. తల్లిదండ్రులనుండి పిల్లలు అమ్మనుడిని నేర్చుకున్నట్లయితే భాషా పునరుజ్జీవనానికీ, వేల ఏండ్ల సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడటానికీ అది బాటలు పరుస్తుంది. బాల్యవిద్య, అక్షరాస్యత, అనియతవిద్య మొదలైనవాటిని స్థానిక భాషలలో నేర్చుకోవడానికి స్థానిక నిపుణుల అందుబాటు ఉంటుంది. ఇలాంటివారి ద్వారా మాత్రమే, తరతరాలుగా అందుతున్న జ్ఞానాన్నీ, మాతృభాషల వాడుకనూ మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరికీ సమగ్రమైన, నాణ్యమైన చదువులను బహుభాషా విద్యా విధానంలో భాగంగా ఎలా చేయవచ్చో చర్చించి అమలు పరచాలి అని 'యునెస్కో' తీర్మానించింది.

యునెస్కోవారి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం–2024 ఫిబ్రవరి 21న జరుపుకోవడం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు మూలస్తంభంగా బహుభాషా విద్యా విధానాన్ని దేశీయ భాషల అంతర్జాతీయ దశాబ్దం (2022 – 2032) సందర్భంలో అమలు పరచడానికి కృషిచేస్తోంది.

తెలుగు భాషోద్యమ సమాఖ్య పిలుపు

యునెస్కో ప్రకటన అనుసరించి ఇరవైమూడేళ్ళుగా తెలుగు రాష్ట్రాలలో 'అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవాన్ని మనం నిర్వహించుకుంటున్నాము. ఆ స్ఫూర్తితో తెలుగును అన్ని రంగాలలో కాపాడుకొంటూ సమున్నతం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టాం. ఈ సంవత్సరం (2024) ఫిబ్రవరి 21 నుండి 27వ తేదీ లోపల 'అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవాన్ని మనం రెండు తెలుగు రాష్ట్రాలలో జరుపుకొందాం. పాలనా భాషగా, బోధనా భాషగా తెలుగును పటిష్టం చేసుకునేందుకు కృషి చేద్దాం. తెలుగు కోసం కృషి చేస్తున్న అన్ని తెలుగు భాషా, సాహిత్య, సాంస్కృతిక సంఘాలన్నీ మరింత చైతన్యంతో కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాం.

– తెలుగు భాషోద్యమ సమాఖ్య పిలుపు

విజయవాడలో 2024 ఫిబ్రవరి 24 శనివారం బహిరంగ సభ ఆహ్వానం 5వ పుటలో చూడండి. అందరికీ ఆహ్వానం

◆ తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...

◆ తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...

◆ ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...

తెలుగుజాతి పత్రిక

అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు *9848016136*

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు, డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మానుద్దీన్ షేక్, సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి



ఫిబ్రవరి, 2024

రచయితలకు సూచనలు

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. రచనలను వ్యాసం, కథ, వచన కవిత, పాట – ఏ రూపంలోనైనా పంపవచ్చు.

1. వ్యాసాలు, కథలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విషయం పైనే ఉండాలి. వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి.

2. రచనలను యూనికోడ్‌లో పంపాలి. అనుఫాంట్‌లో టైప్ చేసినట్లయితే పి.యండి. మరియు పిడిఎఫ్‌లో కూడా పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్‌చేసి పంపాలి. *editorammanudi@gmail. com* కు మాత్రమే పంపాలి. కొరియర్‌లో గాని, రిజిష్టర్డ్‌పోస్టులో గాని పంపవచ్చు.

3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ–మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము.

4. హామీపత్రం తప్పనిసరి: **రచన సొంతమేనని, ఇతర పత్రికలకుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంపలేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ రచనతో జోడించాలి. హామీ పత్రంలేని రచనలను, ముందుగా సామాజిక మాధ్యమాల్లో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించలేము.**

5.దయచేసి ప్రచురణ కోసం పంపే రచనలను, వార్తలను ప్రతి నెల 15వ తేదీలోపుగా మాకు చేరునట్లు పంపండి. 20వ తేదీ దాటిన తరువాత చేరే వాటిని వెంటనే పరిశీలించడం వీలుకాదు. వ్యాసాలను ప్రచురించడానికి కనీసం 1-2 నెలల వ్యవధి పట్టవచ్చు.

లోపలి పుటలలో....

ముఖచిత్రం	ఫొటోలు	కార్టూన్లు	కంప్యూటర్
చిదంబరం రావు	**టి.యస్.రెడ్డి**	**సరసి,శేఖర్**	**యన్.రాజారావు**

ammanudi.org **వలగూటిలో అమ్మనుడి పాత సంచికలను చదువగలరు**

రచనలను, వార్తలను, వాట్సాప్ పంపవద్దు: 'అమ్మనుడి'లో ప్రచురణకై వార్తలు, ఫోటోలు, రచనలను కొందరు వాట్స్‌యాప్(WhatsApp) లో పంపుతున్నారు. వాటిని ప్రచురణకు స్వీకరించలేము. దయచేసి కొరియర్‌లో / రిజిష్టర్డ్ పోస్టులో, లేదా editorammanudi@gmail.com కు పంపించండి. – సంపాదకుడు

రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:

సంపాదకుడు: **అమ్మనుడి**, జి–2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం,విజయవాడ–520004.

సంపాదకుడు : *9848016136* *e-mail* : editorammanudi@gmail.com

తెలుగుజాతి పత్రిక

అమ్మనుడి

నుడి నాడు నెనరు మాసపత్రిక

చందా వివరాలు: జీవిత చందా: రూ.5000

4 సం॥: రూ.1000, 1 సం॥ :రూ.300

ఎం.ఓ. లేదా తెనాలిలో చెల్లునట్లు బ్యాంకు చెక్కు లేదా డి.డి.ని **'తెలుగుజాతి'** పేర పంపాలి.

బ్యాంక్‌ఖాతా, ఫోను వివరాలు

ఆన్‌లైన్ ద్వారా చందాను పంపేవారు NEFT / RTGS ద్వారా **'తెలుగుజాతి'**–యాక్సిస్ బ్యాంకు, తెనాలి శాఖకు పంపాలి.

TELUGU JAATHI - AXIS BANK, TENALI

అక్కౌంట్ నెం. **914020020387880**

IFSC Code : UTIB0000556

Telugu Jaathi
+91 94929 80244

9492980244@okbizaxis

ఈ **QR**కోడ్‌ను స్కాన్ చేసి లేదా **QR**కోడ్ క్రింద ఇచ్చిన యుపిఐ ఐడి నెంబరుకు మీరు విరాళాలు, చందాలు పంపవచ్చును.

ఆన్‌లైన్‌లో చందాను పంపేవారు వెంటనే ఇంటినెంబరు, వీధి పేరు, పోస్టాఫీసు, ఊరిపేరు, పిన్‌కోడ్ నెంబరుతో సహా తమపూర్తి చిరునామాను, ఫోన్‌నెంబరు, మెయిల్‌ఐడి తదితర వివరాలను జాబు ద్వారా తెలుపగలరు.

94404 48244 లేదా **94929 80244** ఫోన్‌కు సందేశం గాని, వాట్స్‌యాప్ ద్వారా గాని తెలుపగలరు.

చందాలు పంపడం, దానికి సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలకు చిరునామా

డా॥ సామల లక్ష్మణబాబు, ప్రచురణకర్త, 'అమ్మనుడి'
8–386, జీవక భవనం, అంగలకుదురు పోస్టు, **తెనాలి,**
గుంటూరు జిల్లా – 522 211.
ఫోన్ : 94404 48244, 94929 80244,
ఇ–మెయిల్ : ammanudi@gmail.com

చందాదారులకు సూచనలు

1. చందా కాలం, ముగింపు తేదీ– పత్రిక కవరుమీద మీచిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.
2. చందా కాలం ముగిసిపోయిన తర్వాత పత్రిక పంపబడదు. దయచేసి వెంటనే చందా పైకం పంపి, చందాను కొనసాగించుకోగోరుతున్నాము.
3. చందా పూర్తయ్యేందుకు ఒక నెల ముందే దయచేసి మీ చందాను పంపించండి.
4. మీ ఇంటి నెంబరుతో సహా పూర్తి చిరునామాను, పిన్‌కోడ్ నెంబరుతో సహా తెలియపరచాలి. మీ ఫోన్ నెంబరును, వుంటే మీ మెయిల్ ఐడి ని తెలుపండి.
5. మీ చిరునామా మారినట్లయితే దయచేసి వెంటనే తెలియజేయండి.
6. 'అమ్మనుడి' పత్రికను చందాదారులకు మాత్రమే పోస్టులో వంపించగలము. బయట ఎక్కడా అంగళ్లలో అమ్మకమునకు పెట్టడంలేదు. కనుక కావలసినవారు దయచేసి చందాదారులుగా చేరవలసిందిగా కోరుతున్నాము. చందాదారులు కోరినట్లయితే ఆన్‌లైన్‌లో కూడా పత్రికను పంపగలము. మీ ఇ–మెయిల్ ఐడిని తప్పక తెలియజేయండి.

గమనిక

పత్రికకు చందాదారులుగా చేరినవారి రచనలను తప్పనిసరిగా ప్రచురిస్తామనే హామీ ఏమీలేదు. ఏ రచనలను ప్రచురించాలో ఎంపిక చేసే బాధ్యత కేవలం పత్రిక సంపాదకుడిదే. దయచేసి ఎవ్వరూ వత్తిడి తేవద్దు. –ప్రచురణకర్త

ప్రోత్సాహకులుగా చేరండి

రు. 10,000/–లు, ఆపైన– విరాళంగా పంపి, 'తెలుగుజాతి ట్రస్టు'కు ప్రోత్సాహకులుగా మాతో చేరి సహకరించగోరుతున్నాము. అట్టి 'ప్రోత్సాహకులకు' పత్రికను శాశ్వతంగా పంపుతూ, ట్రస్టు ప్రచురించే ఇతర పుస్తకాలను కూడా వారికి సాదరంగా పంపగలము. దయచేసి మీరు ప్రోత్సాహకులుగా చేరి మా కృషికి తోడ్పడగోరుతున్నాము.

తెలుగుజాతి(ట్రస్టు) ప్రచురణ



అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా

ప్రజా చైతన్య సభ

తెలుగు భాషోద్యమ సమాఖ్య ఆహ్వానం

ఐక్యరాజ్యసమితి వారి విద్యా, శాస్త్ర సాంకేతిక సంస్థ (యునెస్కో) పిలుపును అందుకొని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం,2000 ఫిబ్రవరి 21న తెలుగు భాషోద్యమ సమాఖ్యను స్థాపించుకొన్నాం. తెలుగు నేలపైనా, పొరుగు రాష్ట్రాలలోనూ ఉన్న తెలుగుజాతి జనుల భాషాపరమైన హక్కుల సంరక్షణకూ,అభివృద్ధికీ మనం కట్టుబడి పనిచేస్తూ ప్రజల్లోనూ, ప్రభుత్వాలలోనూ చైతన్యం కోసం కృషి సల్పుతున్నాం. ఫలితంగా ప్రజల్లో ఈ అంశాలు బాగా ప్రచారమైనాయి. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలూ అధికారికంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 21న విద్యాసంస్థలలోనూ, పాలనా వ్యవస్థల్లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

మన పాలకుల్లో రాజకీయ సంకల్పం కొరవడినందువల్ల మాతృభాష తెలుగును పాలనాభాషగా,విద్యాబోధనా భాషగా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

ఈ సంవత్సరం, రానున్న రెండు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ సందర్భంలో అన్ని రాజకీయపార్టీల నేతలతో మాతృభాషల వినియోగం, అభివృద్ధి విషయంలో మరింత స్పృహను తెచ్చేందుకు 'ప్రజాచైతన్యసభ'ను నిర్వహించతలపెట్టాము. ఈ సభలో రెండు కీలకాంశాలపై ఇద్దరు నిపుణులు కీలక ప్రసంగాలు చేస్తారు. ఆ తర్వాత రాజకీయపార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలుపుతూ ప్రసంగిస్తారు.

వేదిక: పి.బి.సిద్ధార్థ కళాశాల సభామందిరం, మొగల్రాజపురం, విజయవాడ
సమయం: 2024, ఫిబ్రవరి 24, శనివారం సాయంత్రం గం॥ 5 నుండి.

కీలక ప్రసంగాలు:

మాతృభాషలో బోధన, విద్యారంగంలో నేటి పరిస్థితి:
శ్రీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, మాజీ ఎం.ఎల్.సి, విద్యారంగ నిపుణులు

ప్రజల భాషలో పరిపాలన–నేటి పరిస్థితి:
డా॥ గుంటుపల్లి శ్రీనివాస్, భాషోద్యమ నేత, తెలుగు భాషోద్యమ సమాఖ్య కార్యదర్శివర్గ సభ్యులు

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని
పై అంశాలపై స్పందిస్తూ, తమ పార్టీ విధానాన్ని తెలియజేస్తారు

సభకు సమాఖ్య అధ్యక్షులు ప్రొఫెసర్ గారపాటి ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

⊙వివిధ రంగాల ప్రముఖులూ, ఉపాధ్యాయులు,కళాశాలల,విశ్వవిద్యాలయాల ఆచార్యులు, రచయితలు,, కవులు,కళాకారులు, సామాజిక నేతలూ, మహిళాసంఘాలకూ అందరికీ ఆహ్వానం


⊙ఉన్నత పాఠశాలలూ, కళాశాలలూ, వృత్తి విద్యా సంస్థల విశ్వవిద్యాలయాల విద్యార్థులకూ ప్రత్యేక ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభ్యున్నతిని కోరే అందరూ పాల్గొని సభను విజయవంతం చేయ ప్రార్థన

సామల రమేష్‌బాబు	గారపాటి ఉమామహేశ్వరరావు	మొవ్వా శ్రీనివాసరెడ్డి
గౌరవాధ్యక్షుడు	అధ్యక్షుడు	ప్రధాన కార్యదర్శి
ఫోన్:9848016136	ఫోన్:9866128846	ఫోన్:9490333488

తెలుగుజాతి అస్తిత్వానికి ఆనవాలు, తెలుగు సమాజ అభివృద్ధికి ఆయువుపట్టు మాతృభాషలే

ఒడియా భాషాశాస్త్రవేత్త ఆచార్య దేబీ ప్రసన్న పట్టనాయక్‌కు మొదటి ప్రపంచ ఒడియా భాషా పురస్కారం



ప్రముఖ ఒడియా భాషావేత్త డాక్టర్ దేబీ ప్రసన్న పట్టనాయక్ మొదటి ప్రపంచ ఒడియా భాషా పురస్కార ప్రదానానికి ఎంపికయ్యారు. డాక్టర్ దేబీ ప్రసన్న పట్టనాయక్‌కు ముఖ్యమంత్రి నవీన్ పట్టనాయక్ అవార్డును అందజేయనున్నారు. అయనకు అందజేసే ఈ పురస్కారం, ప్రశంసా పత్రంతోపాటు మొత్తం రూ. 20 లక్షలు లాంఛనంగా ఇవ్వబడుతుంది. ఒడియా భాషపై నాణ్యమైన పరిశోధనకు ఆయన జీవితాంతం చేసిన కృషికి గుర్తింపుగా ఫిబ్రవరి 3–5 తేదీలలో జరగనున్న మొదటి ప్రపంచ ఒడియా భాషా సదస్సు సందర్భంగా ఈ అవార్డు ఇవ్వబడుతుంది. డాక్టర్ పట్నాయక్ ఒడియా భాషతోపాటు, అస్సామీ, బెంగాలీ, హిందీ భాషలపై చేసిన చారిత్రక పునర్నిర్మాణ పరిశోధన భారతీయ భాషల చారిత్రక వికాసంపై గొప్ప ప్రామాణిక గ్రంథంగా నిలిచింది. .

డాక్టర్ దేబి ప్రసన్న పట్టానాయక్ (పు. మార్చి 14, 1931) భారతదేశంలోని ప్రసిద్ధ విశిష్ట పండితుడు, భాషావేత్త. భారతీయ కేంద్ర భాషా సంస్థ(సెంట్రల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్) వ్యవస్థాపక నిర్దేశకునిగా ఎంతో పేరు సంపాదించుకున్నారు. భారతీయ భాషల అభివృద్ధికి ఆయన చేసిన కృషికి 1987లో పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. ఒడియా భాషకు శాస్త్రీయ హోదా కల్పించడంలో ఆయన చేసిన కృషి చెప్పుకోదగ్గది. విద్యావ్యవస్థలో భారతీయ భాషలూ, భారతదేశంలో బహుభాషావాదం, భాష– సామాజిక సమస్యలు, బహుభాషావాదం– మాతృభాషా విద్య, భాషా విధానం, అధునిక తమిళ రీడర్, హిందీ ఇంటెన్సివ్ కోర్సు, కుమౌని వ్యాకరణం, ఒరియా వ్యాకరణం, భాషా సాంస్కృతిక వైవిధ్యం– అవలోకనం: భాష, విద్య, సంస్కృతి మొదలైనవి ప్రధాన పరిశోధనలు.

భారతీయ భాషా మండలి అధ్యక్షులు ఆచార్య జి. ఉమామహేశ్వరరావు, అనువర్తిత భాషాశాస్త్ర అనువాద అధ్యయనాల కేంద్రం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం; ప్రొఫెసర్ సబితా ప్రధాన్, ఒడియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ పి.కె.స్వైన్, ఉత్కళ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసంత కుమార్ పాండా, భారత ప్రభుత్వ క్లాసికల్ ఒడియా విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టర్‌తో కూడిన కమిటీని ఒడిశా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఏకగ్రీవంగా డాక్టర్ దేబీ ప్రసన్నపట్టనాయక్ పేరును అవార్డుకు సిఫార్సు చేసింది.

మొదటి ప్రపంచ ఒరియా భాషా మహాసభల 'కోసం 'భాష యే భవిష్యత్తు' అనే శీర్షికగలిగిన చిహ్నాన్ని ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ ప్రపంచఒడియా మహాసభలు ఒడియా భాషకూ, ఒడిషాకు ఒక గుర్తింపు తేవటమేగాక. ఒడియా శాస్త్రీయ భాషను మరింతగా ప్రాచుర్యంలోకి తీసుకురావడంపై వివరణాత్మక చర్చ జరుగుతుంది. మారుతున్న నేటి పరిస్థితులు, సాంకేతిక యుగంలో ఈ భాషా సదస్సు యువతను ఒడియా భాష వైపు ఆకర్షిస్తుంది అని ఆయన అన్నారు.

కవిత

క్యాలెండర్...!

నీ నలుసు కడుపులో పడ్డ కాంచి
క్యాలెండర్ లో తేదీలు ఎంచడం మొదలైతది..
బొడ్డు పేగు తెంచుకొని భూమిపై పడ్డ కాంచి
కొత్త క్యాలెండర్ అయితది నీ జీవితం
ఒక ఋతువు పోయి మరో ఋతువు వచ్చినట్టుగా..
ఒక్కొక్క దశను అధిగమిస్తూ
రంగురంగుల క్యాలెండర్లు ఎన్నో దాటేస్తుంటావు..!
క్యాలెండర్ ఒకటే
ఒకరికి మోదం
మరొకరికి ఖేదం..!
ఒకడు తాగుతాడు మరొకడు తూలుతాడు..!
క్యాలెండర్లు ఎన్ని మారినా
క్యారెక్టర్ మార్చకుండా
క్యాలెండర్ చుట్టూ చేసేది అసలైన ప్రస్థానం...!
నీ ఉఛ్వాస నిఛ్వాసలు ఆగినప్పుడే...!
ఒక క్యాలెండర్ ముగింసి
మరొక క్యాలెండర్ (కీ.శే) మొదలైతది..!
క్యాలెండర్లు మారుతున్నట్లే
క్యారెక్టర్లు మారుతుంటయ్ ..!

మహమ్మద్ హసన్
సెల్ :9908059234.

సంపుటి : 9 సంచిక : 12
అమ్మనుడి
ఫిబ్రవరి 2024

సంపాదక హృదయం

తెలుగు భాషాజాతి పునర్నిర్మాణ సందర్భం ఇది

స్వాతంత్ర్యోద్యమ రోజుల్లోనే దేశభక్తుల, ప్రజాస్వామ్యవాదుల, సామాజిక చైతన్యమూర్తుల త్యాగాల ఫలితంగానే భాషారాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆ పోరాటంలో తెలుగుజాతి అగ్రభాగాన నిలిచింది. తెలుగు ప్రాంతాలన్నీ కలిసి సమైక్య రాష్ట్రంగా ఏర్పడాలన్న పెద్దల ఆశ అస్తవ్యస్తంగానైనా సఫలమైంది. కాని, కొన్నేళ్ళ సుదీర్ఘకాలం తర్వాత స్వార్ధపరులైన నేతల వల్ల సమైక్యరాష్ట్రం చెల్లాచెదురైంది. ఒక విఫల ప్రయోగంగా మిగిలింది. విభజన వల్ల ఏర్పడిన రెండు రాష్ట్రాలూ తెలుగు రాష్ట్రాలే కనుక, నాయకులు కలిసి మెలసి పనిచేసి తెలుగుజాతి అభివృద్ధికై కృషి చేస్తారని విజ్ఞులు ఆశించారు. మనం తెలంగాణ, ఆంధ్రరాష్ట్రాలుగా విడిపోయి ఇప్పటికి పదేళ్ళు గడిచిపోయాయి.

తెలంగాణ ప్రాంతం ఇటీవలే మూడవసారి శాసనసభకు ఎన్నికలు జరుపుకోగా, రెండు నెలల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు జరుపుకోనుంది.

సమైక్యరాష్ట్రం ఏర్పడిన కొత్తలో తెలుగుజాతి, తెలుగు ప్రజలు అనే మాటలను నాటి రాజకీయ పక్షాల నేతలు, పాలకులు ఎక్కువగా పలికేవారు. తెలుగు కీర్తి గురించీ, తెలుగు స్వాభిమానం గురించీ వాళ్ళు మాట్లాడేవారు. వీలైనంతగా, చేతనైనంతగా కృషిచేసేవారు కూడా. కాని, క్రమక్రమంగా ఆ స్థాయి పడిపోయింది. కేవలం రాజకీయాలే పరమార్థం అన్నట్టు, స్వార్థమే పరమావధి అన్నట్లు ప్రవర్తించసాగారు. మానవ జాతుల వికాసం, అభివృద్ధీ అంతా తమ భాషాభివృద్ధితోనే ముడిపడిఉంటుందని, మన నేతలు మరచిపోయారు. మాతృభాషలో పరిపాలనతో, అమ్మనుడిలో చదువులతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చుననే మౌలిక సూత్రంపైనే భాషా రాష్ట్రాలు ఏర్పడ్డాయన్న సంగతిని మన రాజకీయపార్టీల నేతలు–మన పాలకవర్గాలు మరచిపోయారు. మాతృభాషతోనే అన్నీ సాధించాలనే ప్రజాస్వామిక, మానవీయ సంకల్పం, చిత్తశుద్ధి వారిలో కొరవడ్డాయి. అందివచ్చిన అవకాశాలను దుర్వినియోగం చేసే నాయకులతో పాలనారంగం నిండిపోయింది. ఈ పరిస్థితుల్లో మొత్తం రాజకీయరంగమంతా అవినీతిమయమైపోయింది.

అన్ని శాస్త్రాల్లోకీ 'అర్థశాస్త్రమే' బలమైనదంటాడు చాణక్యుడు. ఎందుకంటే ఆధిపత్యమంతా పాలక వర్గాల గుప్పెట్లోకి వస్తుంది గనుక. రాజ్యాంగాన్నీ, కోర్టులను కూడా దుర్వినియోగం చేసే, ధిక్కరించే స్థాయికి వీరు చేరారు. వీరిలో తమ భాషాజాతిని, స్వాభిమానంతో, నిత్య చైతన్యంతో, ఉత్తమ సంస్కృతితో విలసిల్లే జాతిగా అన్ని రంగాల్లో పురోగమింపజేయాలనే సంకల్పమే మన పాలక వర్గాల్లో నశించింది. పొరుగు రాష్ట్రాలను, ఇతర దేశాలను చూచి అయినా మన నేతలు నేర్చుకోరు

ఐక్యరాజ్యసమితి వారి విద్యా, శాస్త్ర సాంస్కృతిక సంస్థ(యునెస్కో) 2000 సంవత్సరం నుండి పెద్ద ఎత్తున మొదలుపెట్టిన కార్యక్రమాల ఫలితంగా ప్రపంచంలో స్వభాషాచైతన్యం వికసిస్తున్నది. యునెస్కో తాజాగా ప్రకటించిన దాని ప్రకారం 'ప్రపంచ జనాభాలో ఇంకా 40 శాతం మందికి వారి మాతృభాషలో విద్య అందుబాటులో లేదని, కొన్ని దేశాలలో ఈ సంఖ్య 90 శాతం వరకూ ఉందని' తెలుస్తున్నది.

భాషాపరంగా ఎంతో ఎదిగిన మన తెలుగుజాతి పరిస్థితి ఇది కాదు. సొంత భాషతోనే అన్ని

రంగాలలో ఎంతఎత్తుకైనా ఎదగగల సత్తా ఉన్న భాషాజాతి మనది. అయినా ఆత్మవిస్మృతికి లోనైన నేటి మన పాలకుల దుష్ట పాలనవల్ల మన తొలితరాల నేతలు చేసిన కృషి చెదిరిపోతున్నది.

ఇటువంటి పరిస్థితులో 20 ఏళ్ళ క్రితం యునెస్కో పిలుపునందుకొని ప్రారంభమైన తెలుగు భాషోద్యమ సమాఖ్య ఎంతో కృషి చేస్తున్నది. ప్రభుత్వాలను, ప్రజలను చైతన్యపరచడానికి కార్యక్రమాలను చేపడుతున్నది. ఈ కృషిలో అందరూ పాలు పంచుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే నిత్యమూ మెలకువతో చైతన్యవంతంగా ఉద్యమిస్తూ ఉండవలసిందే. మన భాషను రక్షించుకోవడానికీ పాలన, బోధన రంగాలలో పూర్తిగా వినియోగంలోకి తెచ్చుకోవడానికి మన ప్రభుత్వాలనూ, ప్రజలనూ నిత్యం జాగృతపరుస్తూ ముందుకు సాగాల్సిందే.

నిజానికి మౌలికంగా అన్ని భాషల లక్షణం, శక్తీ ఒక్కటే. ఏ భాషైనా, దానిని, ఆ భాషాజాతీయులు వాడేకొద్దీ – అవసరానికి తగ్గట్టు ఆభాషను వినియోగించుకుంటూ పదసంపదను పెంచుకుంటూ ఉంటే ఆ భాష ఎంతఎత్తుకైనా ఎదుగుతుంది. ఈ ఆధునిక యుగంలో మాతృభాషలను కేవలం కొన్ని అవసరాలకు మాత్రమే వాడుకుంటూ దానిని పోటాపోటీగా అభివృద్ధి చేసుకోకపోతే, ఆ భాషాజాతులు పెరుగుతున్న అవసరాలకోసం అందుబాటులోని ఇతర భాషలను ఆశ్రయించేకొద్దీ స్వభాష వాడిపోతూనే వుంటుంది. ఎప్పుడైనా జరిగేది ఇదే. కాని, భాషారాష్ట్రాలు ఏర్పడి, తర్వాత మనమే పాలకులమైన తర్వాత ఈ ప్రజాసామ్యయుగంలో పాలనలో,చదువులలో మనం పరాయి భాషలపై ఆధారపడుతున్నామంటే అది మన ప్రభుత్వాల పట్టనితనానికీ బానిస ప్రవృత్తికీ నిదర్శనం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో పరిస్థితి ఇదే . ఏ పార్టీవారైనా మన పాలకులను ఈ అంశంపై నిగ్గదీయకపోతే మనం సామాజికంగా ఆర్థికంగా, సాంస్కృతికంగా అన్ని విధాలా నష్టపోతాం. జరుగుతున్నది ఇదే. ఆత్మాభిమానాన్ని కోల్పోయిన జాతిగా వలసపాలనలో నలుగుతున్న జాతిగా మనం అణగారిపోతున్నాం. ఈ పరిస్థితి నుండి బయటపడడానికై ఒక జాతిగా మనం ఉద్యమించాలి. మన జాతిని మనమే పునర్నిర్మించుకోవాలి. ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలూ తమ తమ రాష్ట్రాల అస్తిత్వాన్ని కాపాడుకొంటూనే, అభివృద్ధి చెందుతూనే, ఒక భాషాజాతిగా పరస్పర ప్రేమానురాగాలతో ఐక్యతతో వర్ధిల్లవచ్చు.

15-02-2024

ప్రకటన

1. ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు 'అమ్మనుడి' సంపాదకత్వంలో నా బాధ్యతను పంచుకోవడానికి ముందుకు వచ్చారు. 'ఉగాది' (2024 ఏప్రిల్) సంచిక నుండి 'అమ్మనుడి' సహసంపాదకులుగా ఆయన వ్యవహరిస్తారు.

2 ఈనెల (ఫిబ్రవరి,2024 సంచికను చాలా ఆలస్యంగా విడుదల చేస్తున్నందుకు చింతిస్తున్నాము. వ్యవధి చాలనందున మార్చి 2024 సంచిక వెలువడదు. ఏప్రిల్ సంచికను ఉగాది సంచికగా ఏప్రిల్ 1వ తేదీన ప్రచురిస్తాము. పాఠకులు, రచయితలు మన్నించి, సహకరించగోరుతున్నాము.

- సామల రమేష్‌బాబు, సంపాదకుడు

ఇవీ సంగతులు!

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా కమిషన్ వారు **విమానయాన సేవలు అందిస్తున్న సంస్థలకు తెలుగు రాష్ట్రాల్లో నడిపే విమానాల్లో ప్రకటనలు హిందీ ఆంగ్లంతో పాటుగా తెలుగులో కూడా ఇవ్వాలని** కోరుతూ లేఖలు రాయాలని నిర్ణయించారు. వివిధ విమాన సేవా సంస్థలకు లేఖలు రాసి పంపనున్నారు.

2. నేటి ఆధునికీకరణ, ప్రపంచీకరణ, నగరీకరణ వలన సగటున మనం రెండు వారాలకొక భాష కనుమరుగవ్వడం చూస్తున్నాం. అయితే **ఏఐ వలన భాషలను పరిరక్షించవచ్చని** భాషాశాస్త్రవేత్తలు అనస్తాషియా రీల్, అంద్రెస్ కొర్నాయ్ అంటున్నారు. వారి ప్రకారం ప్రపంచ భాషల్లో కేవలం 5% మాత్రమే డిజిటల్ లోకంలో చేరాయి ఇంకా 95% భాషలకు ఆ అవకాశం కలుగలేదు.

3. మైక్రోసాఫ్ట్ సంస్థ భారతీయ భాషల్లో అందిస్తున్న **టైపింగ్, అంతరవర్తిని మొదలగు సేవలను ఇప్పుడున్న 20 భాషలకు అదనంగా మరో రెండు భాషలు – ఛత్తీస్ఘడీ, మణిపురి లలో అందించనుంది.**

4. **మైక్రోసాఫ్ట్ సంస్థ భారతీయ భాషల్లో ఏఐ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.** భాషల పరస్పర సంపర్కంలో కూడా ఈ ఏఐ ఉపకరణాలు సహాయపడేలా అభివృద్ధి జరగనుంది.

5. **కేరళలోని కన్నూరులో ఒక భాష త్వరలో కనుమరుగు కానుంది.** మధిక అని పిలుచుకునే ఈ భాష మాట్లాడే చాకలియ తెగ వారు కర్నాటక నుంచి కేరళకు వలస వచ్చారు. కొత్త తరం వారు ప్రాంతీయ మలయాళ భాషలోనే చదువులు, వ్యవహారం, మాట్లాడ్డం మొ॥ చేయడం వలన ఈ భాషను తరువాతి తరాల వారు నేర్చుకోవడం లేదు. ప్రస్తుతం ఈ భాష మాట్లాడేవాళ్ళు ఇద్దరే ఉన్నారు. వీరు కనుమరుగైతే వారితో పాటే ఈ భాష కూడా అంతరించిపోతుంది.

6. ఫ్రెంచ్ ప్రధానమంత్రి ఇమ్మనుయెల్ మాక్రన్ **భారతీయ విద్యార్థులకు ఫ్రెంచ్ భాష నేర్చుకుని పైచదువులు ఫ్రాన్స్‌లో చదువుకునేలా అవకాశం** కల్పించారు. దీనివల్ల ఫ్రెంచ్ భాషలోనే అందించే కోర్సుల్లో భారతీయ విద్యార్థులకు అవకాశం పెరిగింది.

7. **మరాఠీ భాషను, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసే బాధ్యత మరాఠీ ప్రజలదేనని** మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బెయ్స్ అన్నారు. సంగీతం, సాహిత్యం, వినోదం, పుస్తకపఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు మొ॥ మార్గాల ద్వారా మరాఠీ భాషను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

8. **అమెరికాలో ఓ వీధికి తెలుగు వైద్యుడి పేరు.** అమెరికాలో స్థిరపడిన తెలుగు వైద్యుడు బావికాటి జయరాంనాయుడికి అరుదైన గౌరవం లభించింది. వైద్యవృత్తిలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తించిన అక్కడి ప్రభుత్వం ఓ వీధికి ఆయన పేరు పెడుతూ నిర్ణయం తీసుకుంది.

9. కోరోవర్ డాట్ ఏఐ సంస్థ భారత్ చాట్‌జిపిటి పేరుతో ఒక లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ను జనవరి నాలుగో వారంలో విడుదల చేసింది. ఈ మోడల్ 22 భారతీయ భాషల్లో చాట్‌జిపిటి లాంటి సామర్థ్యం గల చాట్‌బాట్‌ను అందిస్తుంది.

కర్పూరీ ఠాకూర్ (1924– జనవరి 24–1988 ఫిబ్రవరి 17) బీహార్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు ఎంపికై విలువైన సేవలు అందించారు. ఆయనకు కేంద్రప్రభుత్వం భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ 2024 జనవరి23న ఒక ప్రకటన విడుదల చేసింది. బీహార్‌లోని అత్యంత వెనుకబడిన సామాజిక వర్గం నుండి పెద్దనాయకుడిగా ఎదిగారు. ఆయన బీహార్‌లో సామాజిక ఉద్యమాలకు గుర్తింపు తెచ్చిన నాయకుడు. ఈరోజు బీహార్‌లోని అన్ని పార్టీలు అన్నీ తాము ఆయనకు వారసులమని ప్రకటించుకోవటం ఆయన సామాజిక చైతన్యానికి చేసిన సేవలకు గుర్తింపు. ఆయన సమస్తిపూర్ లోని పితౌఝియా గ్రామం (కర్పూరీ గ్రామ్) ఒక పేద కుటుంబంలో పుట్టారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, ఆతర్వాత లీన్నో విద్యార్థులూ రైతుల ఉద్యమాలలో పాల్గొన్నారు. ప్రముఖ సోషలిస్ట్ నాయకుడిగా బలహీన వర్గాల ఉమ్మడి ప్రయోజనాలను వ్యక్తీకరించటంలో అందరి మన్ననలను పొందిన నాయకుడిగా గుర్తింపు ఆయన సొంతం

కర్పూరి ఠాకూర్ అత్యంత ప్రభావవంతమైన లోహియా సామాజిక ఆలోచన పరంపరకు చెందిన నాయకులలో ఒకరు. కర్పూరి ఠాకూర్ ఫార్ములాగా పేరుపొందిన **'భాష రిజర్వేషన్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు'** అనే మూడు సూత్రాలు ఆధారంగా సామాజిక అభ్యున్నతికై కృషి చేశారు. దీనిలో భాగంగానే, అప్పటికే ఉన్న ఆంగ్లేషు మీడియాన్ని ఎత్తివేసి అందరికీ ఒకే విధమైన సమాన అవకాశం కల్పిస్తూ మాతృభాషా (హిందీ) మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం ఆయన సామాజిక స్పృహకు నిదర్శనం. వెనుకబడిన రాష్ట్రమైనా, ఈనాటికీ బీహార్ నుంచి (మిగిలిన హిందీ రాష్ట్రాలనుంచి కూడా) అత్యధికంగా ఐఏఎస్ అధికారులు గణరాజ్య జన సేవాస సమితి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్) పరీక్షలలో నెగ్గడానికి ఇదే ప్రధాన కారణం

'లక్ష్యాలను సాధించడంలోపరాయి భాష దోహదపడుతుందనే భ్రమల్లో జీవించకూడదు'

మాతృభాషలో విద్య ఉండాలంటూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చరోతర్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 13వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ చెప్పారు.

కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రపంచ నాయకులు కావడానికి "పెద్ద లక్ష్యాలను సాధించడానికి ఏదైనా విషయంలో అవగాహన కావాలి" అందుకు మాతృభాషా విద్యా విధానం అవసరం అని నొక్కి చెప్పారు.

ఐదేళ్లలో జీవితంలోని అన్ని రంగాల్లో కృత్రిమ బుద్ధి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అనివార్యమవుతుందని ప్రధాన్ సూచించారు.ప్రధాన్ తన ప్రసంగంలో, నూతన విద్యా విధానం ప్రకారం, ఆవిష్కరణలు అనేవినైపుణ్య ఆధారిత విద్యతోనే సాధ్యం. ఉద్యోగ కల్పన మన బాధ్యత. ఇవన్నీ స్థానిక భాషలలో ఆలోచించినప్పుడే సాధ్యమవుతాయి ---' అన్నారు.

పరాయి భాషల ఆలంబనతో మనం స్వావలంబన, ఆత్మగౌరవం, పెద్ద లక్ష్యాలను సాధించగలమనే భ్రమల్లో బతకకూడదని అన్నారు. ప్రపంచ నాయకత్వాన్ని మన చేతుల్లోకి తీసుకోవడానికి మనకు అవసరమైన భాషలను నేర్చుకుంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న

మనస్తత్వవేత్తలూ సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం మనం మన మాతృభాషలో స్పష్టంగా ఆలోచించగలుగుతాం – బిడ్డ మొదటిసారి వినే భాష, మెదడు అభివృద్ధి చెందుతున్న వయస్సులో చదువుతున్నప్పుడు – మనం ఏ ప్రపంచ భాషనైనా నేర్చుకోవచ్చు.

ఇంగ్లిష్‌లో స్పష్టత ఉండాలంటే మాతృభాషలో స్పష్టత ఉండటం ఔచిత్యమని, అందుకే జాతీయ విద్యా విధానంలో 8వ తరగతి వరకు మాతృభాషల్లోనే బోధన జరగాలని సూచించారని ఆయన అన్నారు.

వలసవాద మనస్తత్వం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జనవరి 15–19 తేదీల మధ్య దావోస్ లో జరిగిన అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పాల్గొని వివిధ ప్రతినిధులతో అనేక సమావేశాలలో మాట్లాడారు. అయితేఈసందర్భంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానంపైన అంతర్జాతీయ వేదికలపై ఆయన ప్రసంగాలవల్ల తెలంగాణను ప్రపంచం ఎలా చూస్తుందోననే విషయాలపై విపక్ష నాయకులూ, కార్యకర్తలూ, మద్దతుదారులూ సోషల్ మీడియాలో ప్రతికూల వాదనలను లేవనెత్తడం మన ఏలినవారి ప్రజాస్వామ్య పరణితికి నిదర్శనం. వలసవాద మనస్తత్వం నుంచి మన నాయకులు బయట పడలేనితనానికి ఇది మచ్చుతునక. అదే సమయంలో, తెలంగాణలో ప్రభుత్వం నడపడానికి ముఖ్యమంత్రికి కావాల్సింది ఇంగ్లిష్ భాషా లేక పరిపాలనా దక్షతా, ఇతర సామర్థ్యాలా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుకూల వాదనలతో తిప్పికొట్టడం గూడా జరిగింది.

కన్నడం, స్థానిక భాషలోనే బోర్డులు

కన్నడం, స్థానిక భాష–మాట్లాడండి...కర్ణాటకలో మళ్లీ భాషా పరమైన చర్చకు తెరలేచింది. ఈసారి, ఇదివరకు మల్లే కన్నడకు పోటీ హిందీ కాదు. దాని బదులు, కన్నడకు పోటీ ఇంగ్లీష్ కావడం. ఫిబ్రవరి 2024 చివరి నాటికి అన్ని వాణిజ్య సంస్థల ప్రకటనా పలకలపై60 శాతం చోటు కన్నడంలో ఉండాలని నిర్దేశించే ఇటీవలి అధికార సూచనను అమలు చేయాలనే కర్ణాటక రక్షణా వేదిక (క.ర.వే.) కోరిక. అమలుకు చివరి తేదీ ఇంకా రెండు నెలలు ఉండగానే, క.ర.వె. ఈ విషయంపై దృష్టి సారించాలని నిర్ణయించింది. దీనికోసం కొంతమంది కార్యకర్తల బృందం ఊరేగింపును చేపట్టింది. అయితే, ఇది కన్నడంలో లేని సంకేతాల పలకలనుక్రలూ రాళ్లతో కొట్టడం, ఇంగ్లీషుబోర్డులను నల్లబరచటం, దించిపారెయ్యడంతో హింసాత్మకంగా మారింది. వీధులన్నీ ముక్కచెక్కలై విరిగి పడిన ప్రకటనా పలకలతో నిండిపోయాయి. ఇదంతా పోలీసులు రంగప్రవేశం చేయడానికి కొన్ని గంటల ముందేపూర్తయింది. అంయితే ఇంగ్లీషు టెలివిజన్ ఛానెళ్లు మాత్రం ఎప్పటిలాగే ఆగ్రహావేశపూరిత వార్తలలు వండివార్చాయి. బ్రాండ్ బెంగళూరు దెబ్బతింది అనీ. శాంతియుత నగరం సహనం కోల్పోయిందనీ, ఇప్పటివరకూ ఉన్న బెంగుళూరుప్రతిష్ఠ చెడిపోయిందనీ ఆక్రోశించాయి.

కవిత

భూమిక

ఇప్పటికీ భోనగిరే మా ఊరు
అది మారదు.
నగరంలో నా నివాసం
ఎన్నో ఏరియాలకు మారింది
సెంటిమెంటు ముక్కలు ముక్కలుగా
కొన్నాళ్లు బాధ పెట్టింది.

బాల్యం బల్లమీద కూచొని
చదువుకున్న క్షణాలు చెరిగిపోవు
ఇప్పుడిక్కడ
ఇంటి నిండా ఫర్నిచరు పరచుకున్నా
దానికి నాటి చెట్టు గుణం పోదు.

తెలుగు నా తొలి శ్వాస
ఇతర భాషలు ప్రాణాయామం
కవిత్వాన్ని మాత్రం
స్వభాషలోనే ఆలోచిస్తాను నేను.

ముడతలు పడ్డ
నా చేతుల్ని గమనిస్తే
మా తండ్రి గుర్తుకు రాక మానదు
ఆనాటి ఆయన కష్టం
ఇంకా నా నరాల్లో పరవళ్లు తొక్కుతుంది
హాంగర్‌కు వేలాడే
నా షర్టును చూస్తే
ఆనాటి దారాలే
దానిలో చిక్కు వడ్డాయనిపిస్తుంది.

నేను కూర్చొనీ కూర్చొనీ
మా అరుగు మీద రాయి అరిగిపోయింది
జీవన ప్రవాహంలోని ఈ సాలగ్రామ
ఫలకంపై
నా చరిత్రను చదువుకోవచ్చు.

మార్పు సహజమే
కాదనను
అయితే అది ఉపరితలమే
అంతరాంతరాల్లో మాత్రం
చల్లారని తాత్త్విక జ్వలన శీలం.

త్రికాలాల
అవిచ్ఛిన్న అంతస్సూత్రమే జీవితం
వాటి సహజీవనం

డా.ఎన్. గోపి
91 4027037585

ముఖచిత్ర కథనం

గంధం సుబ్బారావు
9440624678

తెలుగు తేజానికి భారతరత్న

ఆయన ప్రచారం ఎరుగని రాజకీయ నాయకుడు. ప్రాచుర్యం కోరుకోని సాహితీవేత్త. మౌనాన్ని ప్రేమించే బహుభాషాకోవిదుడు. ఆర్భాటం లేని గొప్ప వక్త. తెలుగు భాషాభివృద్ధికి అందివచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకున్న స్థితప్రజ్ఞుడు. నిజాం వ్యతిరేక ఉద్యమాన్ని 'వందేమాతరం' గీతాలాపనతో ఉరకలెత్తించి, తెలంగాణ విమోచనోద్యమకారులకు చేయూతగా నిలచిన నిశ్శబ్ద విప్లవకారుడు. దేశప్రధానిగా మైనారిటీ ప్రభుత్వాన్ని ఐదేళ్ళ పూర్తి కాలం 'నల్లేరుమీద బండి'లా సునాయాసంగా నడిపిన అపరచాణక్యుడు. ఆయనకు దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' ప్రకటిస్తే, ప్రపంచంలోని తెలుగువారంతా తమ ఆత్మీయుడికి, తమ కుటుంబపెద్దకు ఆ గౌరవం దక్కినట్లుగా ఆనందంతో పొంగిపోతున్నారు. ఈ అరుదైన వ్యక్తిత్వం గల పి.వి. నరసింహారావు గారి ప్రతిభాపాటవాలను గుర్తుచేసుకుంటూ నాలుగు మాటలు –



పీవీ నరసింహారావుగారి రాజకీయ జీవితం గురించి, ఆయన దేశానికి చేసిన సేవల గురించి, ద్రవ్యోల్బణం సుడిగుండంలో అధోగతికి దిగజారిన దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానమంత్రిగా చక్కదిద్ది, సరళీకృత సంస్కరణలకు ఆద్యుడై, దేశ ఉజ్జ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిన ‹ఆధునిక భారత నిర్మాత› అని అందరికీ తెలుసు. అయితే, మౌనంగా ఆయన తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి అంతగా వెలుగులోకి రాలేదు.

ఆంధ్రప్రదేశ్, తొలి భాషాప్రయుక్త రాష్ట్రంగా 1956లో ఏర్పడింది. ఇక తెలుగుకు మంచి రోజులు వచ్చాయని భాషా ప్రేమికులంతా సంతోషించారు. అయితే, వారి ఆశలు అడియాశలే. ఏళ్ళు గడుస్తున్నా ఏలికలు తమ రాజకీయాలలో ఎత్తులకు పైఎత్తులు వేసుకోవడమే తప్ప, పాలనలో తెలుగును పెట్టడానికి చర్యలు తీసుకోలేదు. దానితో ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ఆంగ్లంలోనే కొనసాగుతూ వచ్చాయి.

పి.వి. నరసింహారావు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయశాఖా మంత్రిగా వుండగా, 1966లో యాక్ట్ నెంబర్ 9/1966 ద్వారా అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

1968లో ఆయన కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. దానితో మాతృభాషాభివృద్ధికి ఆయనకు అవకాశం లభించింది. వెంటనే తెలుగు భాషా సముద్ధరణకు, రాష్ట్ర విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన పట్టుదల, కార్యదీక్ష, దూరదృష్టి, విజ్ఞతల వల్ల రాష్ట్రంలో అనేక విద్యా సంస్కరణలు విజయవంతంగా అమలు అయ్యాయి.

అప్పటి వరకు హైస్కూల్ విద్యకు ఆంధ్రప్రాంతంలో ఎస్.ఎస్.ఎల్.సి., తెలంగాణాలో హెచ్.ఎస్.సి. పేర్లతో రెండు బోర్డులు 11వ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహిస్తుండేవి. పి.వి. ఈ విధానాన్ని రద్దు చేసి, 1970 నుంచి రాష్ట్రమంతటికీ ఒకే విద్యా విధానం 10+2ను ప్రవేశపెట్టారు. పదవతరగతిలో బోర్డు ఎగ్జామ్ తరువాత రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యా విధానం అమల్లోకి రావడంతో, ఈ తరగతులలో చదువుకోడానికి రాష్ట్రమంతటా జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశారు. ఇందుమూలంగా వేలాది మందికి ఆ కళాశాలల్లో ఉద్యోగాలు లభించాయి.

రాష్ట్ర విద్యారంగంలో తెలుగుకు ప్రాధాన్యత లేకపోవడం పీవీని తీవ్రంగా కలచివేసింది. ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన తెలుగులోనే ఉండాలని ఉత్తర్వులు జారీ చేశారు (వినయ్ సీతాపతి, 'నరసింహ' పుట–41).

పీవీ గారికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తెలుగు మీడియం తీసుకురావాలని పట్టుదలగా ఉండేది. తెలుగులో ఇంటర్మీడియట్, డిగ్రీ,

పి.జి. లకు పాఠ్యపుస్తకాలు లేవు. ఈ సమస్యను అధిగమించడానికి 1968 ఆగష్టు 6వ తేదీన తెలుగు అకాడమీని స్థాపించారు. ఈ సంస్థ మొదట ఇంటర్మీడియట్ కు, తరువాత డిగ్రీకి, పి.జి. కి పాఠ్యపుస్తకాలను యుద్ధప్రాతిపదికన ముద్రించడం ప్రారంభించింది. ఈ పాఠ్య గ్రంథాలతో పాటు, సంప్రదింపు గ్రంథాలు, శాస్త్ర నిఘంటువులు, పారిభాషిక పదకోశాలు ప్రచురించే కార్యక్రమాన్ని కూడా ఈ అకాడమీ చేపట్టింది. విద్యా మంత్రిగా తెలుగు అకాడమీకి పివిగారే చైర్మన్. ఆ తరువాత ఆయన ముఖ్యమంత్రి అయినా కూడా ఈ సంస్థకు ఆయనే చైర్మన్ గా కొనసాగారు. ఆనాడు పివి గారు ఆ విధంగా నెలకొల్పిన తెలుగు అకాడమీ, తెలుగు మాధ్యమంలో చదువుకున్న గ్రామీణ విద్యార్థులకు వరప్రదాయినిగా మారి, వారు పి.జి స్థాయి వరకు మాతృభాషలో సునాయాసంగా విద్యనభ్యసించే అవకాశం లభించింది.

ఇంటర్మీడియట్ స్థాయి నుంచి రాష్ట్రంలో అన్ని కళాశాలల్లో తెలుగు మాధ్యమాన్ని ప్రవేశ పెట్టినా కొన్ని కళాశాలల్లో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో కళాశాలల అధ్యాపకులు దశాబ్దాల తరబడి ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి అలవాటుపడి తెలుగులో చెప్పడానికి ఇబ్బంది పడేవారు. అందుచేత తెలుగు మీడియంలో చేరుతామన్న విద్యార్థులను వారు నిరుత్సాహపరచి ఇంగ్లీష్ మీడియంలో చేరమని ఒత్తిడి తెచ్చేవారు. ఈ సమస్యను అధిగమించడానికి పివి గారు హైదరాబాద్ విద్యానగరంలో 'తెలుగు కళాశాల'ను స్థాపించి, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు తెలుగులో మాత్రమే విద్యాబోధన చేసే ఏర్పాటు చేశారు.

తెలుగును బోధించే అధ్యాపకుల కొరతను దృష్టిలో వుంచుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఓరియంటల్ (బి.డి.లీల్,ఎం,ఓ.ఎల్) డిగ్రీ కోర్సులను ఏర్పాటు చేసి, ఆ డిగ్రీలు చదివే విద్యార్థులందరికీ నెలకు అరవై రూపాయల స్కాలర్ షిప్పును కూడా ఏర్పాటు చేశారు. దీనితో 4-5 ఏళ్ళలో తెలుగులో బోధించడానికి అధ్యాపకులు అందుబాటులోకి వచ్చారు (నమస్తే తెలంగాణ దినపత్రిక తేదీ: 06-07-2020)

విద్యారంగంలో పివి గారు రూపకల్పన చేసిన మరొక మహోన్నత వ్యవస్థ గురుకుల పాఠశాలలు. ఇది మన ప్రాచీన భారతదేశంలోని గురుకుల సంప్రదాయానికి, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 'శాంతినికేతన్'కు దగ్గరగా వుండే విధానం. గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు 'కల్పవృక్షాలు' గా మారాయి. ఉన్నత ప్రమాణాలతో విద్యనభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యున్నత ప్రమాణాలతో విద్య గరపడం ఈ గురుకులాల లక్ష్యం. వీటి నిర్వహణ కోసం పివి గారు 'ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ'ని స్థాపించి, దానిని సొసైటీస్ యాక్ట్ కింద రిజిస్టర్ చేయించారు.

మొట్టమొదటి గురుకుల పాఠశాలను నల్గొండ జిల్లా సంస్థాన్ నారాయణ్ పూర్ మండలంలోని 'సర్వాయిల్' అనే మారుమూల గ్రామంలో 44 ఎకరాల సువిశాలమైన ఆహ్లాదకర ప్రాంగణంలో స్థాపించారు. ఈ విద్యాలయాన్ని పివి నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా 23 నవంబర్ 1971న ప్రారంభించారు.

1972లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 'ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల సొసైటీ' బిల్లును పాస్ చేసి, గుంటూరు జిల్లా తాడిపత్రిలో ఒక గురుకుల పాఠశాలను, అనంతపురం జిల్లా కొడిగినహళ్ళిలో మరొక గురుకుల పాఠశాలను స్థాపించారు.

ఈ గురుకుల పాఠశాలలు గ్రామీణ ప్రాంతంలోని మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తెచ్చాయి. ఈ విద్యాలయాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలకు ఎంపికయ్యారు. విశ్వవిద్యాలయాల ఆచార్యులుగానూ, కళాశాలల ప్రిన్సిపల్స్ గానూ, ప్రజాప్రతినిధులుగానూ ఎదగడమే కాక, ఉత్తమ పౌరులుగా రూపొందారు.

ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టడానికి ముఖ్యమైన అడ్డంకి తెలుగు టైప్ రైటర్ల కొరత. అప్పటికి తెలుగులో లినో టైపింగ్ కూడా లేదు. ఈ సమస్యలను అధిగమించడానికి హైదరాబాద్ చంచల్గుడాలోని ప్రభుత్వ ముద్రణాలయంలో ఒక రీసెర్చ్సెల్ ను ఏర్పాటు చేశారు. తెలుగు లిపి సంస్కరణల సంఘాన్ని ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య గారు మొదలైన వారితో ఏర్పాటు చేశారు. ఈ సెల్‌లో పరిశోధనాధికారులుగా పనిచేసిన శ్రీ కె.ఎస్.బి.వి.కె.శివరావుగారు, శ్రీ కె.వి. నరసింహారావుగారు శ్రద్ధాసక్తులతో అత్యంత తక్కువ వ్యవధిలో తెలుగు టైపు రైటర్లను ఆధునీకరించడమే కాక, లినో టైపింగ్ కూడా రూపొందించారు.

పి.వి. గారు సహజకవి. రచయిత. భావుకుడు. ఆయనకు బాల్యం నుంచే భావావేశం సహజంగా అబ్బింది. ఆయన రచనలలో వ్యంగ్యంతో కూడిన సునిశిత హాస్యం తొణికిసలాడుతుంది. 1949లోనే వరంగల్ నుంచి 'కాకతీయ పత్రిక'ను నడిపారు. విశ్వనాథ సత్యనారాయణ గారి 'వేయిపడగలు' నవలను 'సహస్ర ఫణ్' పేరుతో హిందీలోకి అనువదించారు. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. తన ఆత్మకథను కొంత కాల్పనికత మేళవించి 'ఇన్సైడర్' అనే నవలను వ్రాశారు. ఆయనకు శాస్త్రీయ సంగీతమంటే చిన్నప్పటి నుంచి మక్కువ. బాల్యంలో హార్మోనియం వాయిస్తూ, భజనలు మొదలైన కార్యక్రమాలలో పాల్గొనేవారు. త్యాగరాయ కృతులు, జావళీలు అంటే మహా ఇష్టం. బాల్యం నుంచి పద్యాలను, పాటలను శ్రావ్యంగా పాడేవారు.

పి.వి. గారి మాతృభాషామమకారం అంచంచలమైనది. ఆయన అనర్గళంగా ఎన్ని భాషలు మాట్లాడగలిగినా, ఏ పదవిలో వున్నా, తెలుగునేలపై ఎప్పుడూ తెలుగులోనే మాట్లాడేవారు. ప్రజాప్రతినిధులుగా వచ్చిన తెలుగు వారిలో పివి నరసింహారావు గారు మొదటి స్థానంలో నిలుస్తారు. ఆయనకు 'భారతరత్న' రావడాన్ని తెలుగువారంతా, ఆ బిరుదు తమకే వచ్చినంతగా ఆనందిస్తున్నారు.

R"

కథ

ఒక మంత్రి గారి బాధలు

శ్రీ పి.వీ నరసింహారావుగారి "SORROW OF A MINISTER ఆంగ్లకథకు అనువాదం . కాంగ్రెస్ సావనీర్ – 1968లో ప్రచురితమైనది. అనువాదకులు:డా.గంధం సుబ్బారావు

'ఆc! ఏమిటి? దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఒక మంత్రి రూల్స్ గురించి మాట్లాడటమా? బాగుంది. చాలా బాగుంది. మనమూ చూద్దాం ఇతనెంత కాలం మంత్రిగా కొనసాగుతాడో! హతవిధీ! ఎంత విశ్వాసహీనుడు! ఎంత నిజాయితీ లేని మనిషి! ఆ గుర్రం బొమ్మ గుర్తు అభ్యర్థి మాకు ఎన్ని తాయిలాలు ఎర చూపినా, ఏ ప్రలోభానికీ లోను కాకుండా రాత్రనక, పగలనక ఇతనికి ఓట్లు సంపాదించడానికి ఎంత కష్టపడ్డామో? ఇతన్ని యాభై జోడెడ్ల బండ్ల ఊరేగింపుతో ఆ ఊళ్ళన్నీ తిప్పామే! మా కులం వాడైన ఆ సైకిల్ గుర్తు అతనికి మద్దతు ఇవ్వనందుకు మా కులం వాళ్ళంతా మా పై ఎంత ద్వేషం పెంచుకున్నారు. ఈ ఎన్నికలనే మాయలో పడి సర్వం కోల్పోయాం. వేరే అభ్యర్థికి మద్దతు ఇవ్వని పాపానికి మాకు మంచి శాస్తి జరిగింది. ఒకణ్ణి కాకుండా ఇద్దరు అభ్యర్థులకు మా మద్దతు తెలిపి ఉంటే మేమింకా మంచి స్థితిలో వుండే వాళ్ళం. ఎన్నికలలో మన ఉనికి నాణ్యమైన కాగితంలో వాటర్ కలర్ లాగా కనపడీ కనపడనట్లు ఉంటేనే మనకు అన్నివిధాలా శ్రేయస్కరం అని మేము గ్రహించలేకపోయాము. మా ఖర్మ కొద్దీ రూల్స్ పట్టుకు వేళ్ళాడే ఈ మంత్రి దొరికాడు. మాకు రూల్స్ తెలియనట్లు ఈయన వచ్చి మాకు రూల్స్ గురించి చెబుతున్నాడు. దేవుడా! లోకం ఎంతగా మారిపోయింది?'.

సచివాలయంలో మంత్రి గారి ఆఫీస్ ముందు జనం ఎక్కువగా తిరిగే నడవాలో నల్ల కళ్ళద్దాలు, పెళపెళలాడే సిల్క్ లాల్చీ, ఇస్త్రీ మడతలతో తెల్లగా మెరిసిపోతున్న ధోవతి, బంగారు గొలుసు గడియారం ధరించిన ఒక లావాటి పెద్దమనిషి ఆవేశంగా పెద్ద గొంతుతో ఉపన్యాసం దంచుతున్నాడు. తలుపుకు అవతల గదిలో కూర్చున్న మంత్రిగారు వినాలనే అతను అంత పెద్దగా ఉపన్యసిస్తున్నాడనడంలో ఏ అనుమానమూ లేదు.

ఆ పెద్దమనిషిని గత కొంత కాలంగా నేనెరుగుదును. దగ్గరకు వెళ్ళి 'నమస్కారమండి!' అన్నాను. ఎలక్షన్, ఎలక్షన్ కి ఆయన ఆదాయం ఎంతగా పెరిగిందంటే, మన దేశపు రూపాయి విలువ ఆయన ఆదాయంతో సమానంగా పెరిగివుంటే, ఈనాడు అమెరికా డాలర్ ను చూసి పగలబడి నవ్వి ఉండేది. అయితే, ఈసారి అతని అంచనా తారుమారైంది. మంత్రి అవుతాడనుకున్న అభ్యర్థి గురించి ఆయన వేసిన పాచికలు బాగానే పారి, ఆ అభ్యర్థి మంత్రి అయినాడు. అయితే మంత్రి అయి ఏమిటి ప్రయోజనం తన మద్దతుదారులకు ఉపయోగపడనప్పుడు?

రూల్స్ ప్రకారం చేసే అవకాశం లేని పనులు చేయలేరు కదా అని నేను అతనిని సముదాయించబోయాను. ఆయన వెంటనే తన కోపాన్ని నా మీదికి మళ్ళించి, చూడు బాబూ! రూల్స్ గురించి నాకూ కొద్దో, గొప్పో తెలుసు. రూల్స్ ప్రకారం జరిగే పనుల కోసం నేను ఈ మంత్రి దగ్గరకు ఎందుకు వస్తాను? ఆ పనులు స్థానికంగా వుండే ఇన్స్పెక్టరే చేస్తాడు. లేదా జిల్లా అధికారీ చేస్తాడు. స్థానిక మహిళా మండలికి ఆయన భార్య అధ్యక్షురాలు, మా ఆవిడ కార్యదర్శి. అసలు ఇక్కడ సెక్రటరీనే నా పని చాలా సంతోషంగా చేసేవాడు – ఆయనదీ మా కులమే. అయితే, దరిద్రమేమిటంటే రూల్స్ ఒప్పుకోవు కాబట్టే మంత్రి అనే ఈ పెద్దమనిషి దగ్గరకు రావాల్సి వచ్చింది. ఈయన రూల్స్ వల్లిస్తున్నాడు!'

'అంటే, రూల్స్ ను తుంగలో తొక్కి, అడ్డగోలుగా పనులు చేసిపెట్టడానికేనా మంత్రిగారున్నది?' అన్నాను.

'అవును – నువ్వట్లా అనుకుంటే అంతే. కాకుంటే, ఒక గుమస్తాకు, మంత్రికి తేడా ఏమిటి?'

అతను ఇంత స్పష్టంగా అర్థమయ్యేటట్లు చెప్పిన తరువాత నేను నెమ్మదిగా మంత్రిగారి ఆఫీసులోకి వెళ్ళాను. మంత్రి గారి వ్యక్తిగత కార్యదర్శి గదిలో దాదాపు ఒక డజన్ మంది సందర్శకులు వివిధ భంగిమల్లో కూర్చుని కనిపించారు. కొందరు చుట్టలు కాలుస్తున్నారు. మరికొందరు చెవులు విరిగిన కప్పుల్లోంచి టీ ని మురికి పట్టిన సాసర్లలోకి వంచుకుని, బేరింగ్స్ అరిగిపోయిన టేబుల్ ఫ్యాన్ మాదిరి చప్పుడు చేస్తూ జుర్రుకు త్రాగుతున్నారు. గోడలన్నీ పాన్లు నమిలి ఉమ్మేసిన మరకలతో నిండి వున్నాయి. ఆ మరకలు ఉమ్మిన కాలాన్ని బట్టి కొన్ని వెలిసిపోయి, కొన్ని వెలాతెలా పోతూ, కొన్ని తాజాగానూ రకరకాల తీరులో వున్నాయి. టేబుళ్ళ మీద, కుర్చీల మీద వేల కొద్దీ నల్లులను చంపిన మరకలున్నాయి. అక్కడి దృశ్యమంతా ఎంతో వికారంగా వుంది.

మంత్రి గారికి చిన్నప్పటి క్లాస్‌మేట్నని నన్ను నేను పరిచయం చేసుకుని మంత్రిగారిని కలవాలని చెప్పాను. వెంటనే లోపలి వెళ్ళే అవకాశం దొరికింది. మంత్రిగారి ఛాంబర్ లోకి వెళ్తుంటే, గుండె కొంచెం వేగంగా కొట్టుకుంటున్నట్లు అనిపించింది. లోపలి వెళ్ళాను. నా బాల్య స్నేహితుడైన మంత్రిగారు ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఆయన కొద్దిగా లావయ్యాడు. మోహంలో ఇదివరకటి చురుకుదనం లేదు. చూపుల్లో దైన్యం ఉట్టిపడుతున్నది. కళ్ళు ఉబ్బి వున్నాయి. నిస్సహాయత కమ్మేసిన వాడిలా కనిపిస్తున్నాడు. నాకు చాలా బాధ కలిగింది.

ఎవరో ఒక నాయకుడు ఆయనతో తీవ్రంగా వాదిస్తున్నాడు. 'చూడండి సార్! వీణ్ణి వెంటనే ట్రాన్స్ఫర్ చేయకపోతే మన గ్రూప్ మొత్తం దెబ్బతింటుంది. అది మాత్రం తప్పదు....' 'కాని అదెట్లా సాధ్యం? అతన్ని అక్కడ వేసి నెలైనా కాలేదు' మంత్రి గారు

కసురుకుంటున్నాడు.

'అదే మరి. వెంటనే వీణ్ణక్కడ నుంచి మారిస్తే ఇకపై ఎవడూ మన గ్రూప్ జోలికిరాడు.

'నేనీబదిలీ చేయలేను. అతన్నక్కడ జిల్లా అధికారి వేశారు'.

'సరిగ్గా చెప్పారు. ఆయనకు వెంటనే ఒక ట్రంక్ కాల్ బుక్ చేసి, వాణ్ణి తక్షణం అక్కడి నుంచి బదిలీ చేయమని చెప్పండి'.

మంత్రి గారి ముఖం పైకి గంభీరంగా మారింది. అయితే ఆయన మాట మాత్రం బలహీనంగా ఉంది. ప్రక్కనున్న ఇంకొక సందర్శకుడు – బి.ఏ. తృతీయ శ్రేణిలో పాసైన తన మేనల్లుడిని ఒక పెద్ద ఉద్యోగంలో వేయమని సంబంధిత అధికారికి చెప్పమంటున్నాడు.

కానీ ఆ పోస్టుకు అప్లై చేసిన వారిలో చాలా మంది ప్రథమ శ్రేణిలో పాస్ అయిన వారున్నారని మంత్రిగారంటున్నారు.

'అయితే ఏమిటి? మా మేనల్లుడికి ఆ ఉద్యోగం ఇవ్వాల్సిందే' అంటాడా పెద్దమనిషి.

మరొక సందర్శకుడు తన కొడుక్కి ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ ఇప్పించమంటున్నాడు 'వాడికి మంచి మార్కులే వచ్చాయి – యాభై శాతం దాకా'. 'అది అసంభవం' మంత్రి మొత్తుకున్నాడు. 'తొంభై శాతం మార్కులు వచ్చినవారున్నారు'.

'మా అబ్బాయికి తొంభై శాతం మార్కులు వస్తే, మీ దగ్గరకెందుకు వస్తాను' – రెట్టించాడా పెద్దమనిషి.

ఇక నాల్గవ సందర్శకుడు – చాలా డొంకతిరుగుడు మనిషి. 'సార్! ఆ రోజు మీ ఉపన్యాసం మహాద్భుతంగా వుంది. జనం తెప్పరిల్లుకోలేదు. వాళ్ళు ఎడతెరిపి లేకుండా పొగడ్తలతో మిమ్మల్ని ముంచెత్తారు. ఊళ్ళో అంతా మీ గురించే మాట్లాడుకుంటున్నారు....'.

'కాని నేనారోజు ఏమీ ఉపన్యాసమివ్వలేదే?' మంత్రి గారి ప్రశ్న. 'చివరి నిమిషంలో నా టూర్ ప్రోగ్రామ్ రద్దు చేసుకోవాల్సి వచ్చింది'.

ఆ సందర్శకుడు వెర్రి మొహం వేశాడు – అదీ కొన్ని క్షణాలు మాత్రమే. ఆలస్యం లేకుండా అతను మరొక విషయంలోకి మారి, తన ఊకదంపుడు కొనసాగించాడు. అతను మంత్రిగారి ఛాంబర్ నుంచి వెళ్ళనూ లేదు – వచ్చిన పనేమిటో చెప్పనూ లేదు.

ఆ తరువాత వచ్చిన సందర్శకులు కొందరు శంకుస్థాపనలు చేయమని, టేప్ కత్తిరించి పాన్ షాప్ ఓపెన్ చేయమని, పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొనమని, సేట్ గారు ఇచ్చే విందులో పాల్గొనమని, ఫలానా మేళాలో బహుమతులు పంచమని.... రకరకాల కోరికలను వెళ్ళబుచ్చారు. 'అవతలి గ్రూప్ వారు వాళ్ళ కార్యక్రమానికి ఇంకొక మంత్రిని బుక్ చేసుకున్నారు. కాబట్టి మీరు మా కార్యక్రమానికి తప్పనిసరిగా రావాలి' – ఇది అందరూ పాడిన పాట. 'అటువైపు మంత్రిగారొస్తే, ఇటు కూడా మంత్రిగారు రావాలి – అప్పుడే మాకు పరువు దక్కుతుంది' అన్నారు అందరూ.

అప్పుడు దూసుకొచ్చాడొక ఆసక్తికరమైన వ్యక్తి. చేతుల్లో ఒక పూలమాలతో వచ్చాడు. ఆ దండ నగరంలో కెల్లా నాణ్యమైన రోజాలతో కట్టినదనిపించింది నాకు. అతని ప్రవర్తన, ఆ అట్టహాసం చాలా నాటకీయంగా వున్నాయి. కొంత తడవు అతడు తన వాచాలతను, వదరుబోతుతనాన్ని ప్రదర్శించాడు. అప్పుడు బయటపెట్టాడు – తనకు వ్యక్తిగతంగా లబ్ధిని చేకూర్చే ఫైల్ ఒకటి మంత్రి గారి ముందుకు రాబోతున్నది. చెప్రాసీ నుంచి పై అధికారి దాకా అందరూ నూటికి నూరుపాళ్ళూ తనకు అనుకూలంగా వున్నారు. మంత్రి గారు అనవసరమైన శ్రమ తీసుకుని దానిని పరిశీలించకుండా, సింపుల్ గా ఒక సంతకం పడేస్తే చాలు. మంత్రి గారు ఏదో గొణిగిన తరువాత – ఆ గొణుగుడుకు ఎన్ని అర్థాలైనా చెప్పవచ్చు – ఆ విలక్షణమైన శాల్తీ తుఫాను వెలిసినట్లు బయటకు వెళ్ళిపోయాడు.

ఆ తరువాత ఒక పెద్ద గుంపు లోపలకి వచ్చింది. అందులో పెద్దవారు, చిన్నవారు, మగవారు, ఆడవారు, అధికారులు, అనధికారులు, యువకులు, వయసుమళ్ళినవారు – అన్ని రకాల వారు వున్నారు. వారిలో మంచివారు, చెడ్డవారు కూడా ఉన్నారేమో నాకు తెలియదు. వారంతా మంత్రిగారిని ఒక కార్యక్రమానికి తీసుకువెళ్ళడానికి వచ్చారు. నేను బాల్య స్నేహితుడిని కాబట్టి మంత్రి గారు నా చేయి పట్టుకుని నన్ను కూడా అక్కడికి లాక్కు వెళ్ళారు. ఆ కార్యక్రమంలో చాలా మంది అనేక భాషల్లో చాలా గంటలు మాట్లాడారు. చివరకు ఎవరేం చెప్పారో ఎవరూ చెప్పలేని పరిస్థితి.

మేము పూర్తిగా అలసిపోయి మంత్రి గారింటికి చేరుకున్నాం. అయినా, ఆ రోజుకు పనులన్నీ అయిపోయినందుకు హాయిగా వుంది. ఆయన నుంచి సెలవు తీసుకుంటూ ఆయన్నొక ప్రశ్న అడిగాను. 'ఎన్నో రకాల పనులు చేస్తూ, నీవెంతో తీరిక లేకుండా వున్నావు. అయితే దేన్ని గురించైనా ఆలోచించడానికి నీకసలు ఎప్పుడైనా సమయం చిక్కుతుందా' అని. ఆయన ఒక వింత నవ్వు నవ్వి – 'అసలు నేనేదైనా ఆలోచిస్తానని నీకెందుకనిపించింది?' అన్నాడు.

విజ్ఞాన శాస్త్రాన్ని అమ్మభాషలో బోధించాలని ఉపాధ్యాయులను కోరుతున్నా. దానివల్ల చిన్నారుల్లో 'సైన్స్ సృజనాత్మకత' పెరుగుతుంది. పాఠ్యాంశాన్ని త్వరగా అర్థం చేసుకునే శక్తీ సమకూరుతుంది. నేను పదో తరగతి వరకూ మాతృభాషామాధ్యమంలోనే చదువుకున్నా. తర్వాత ఆంగ్లం నేర్చుకున్నా. ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లలు చూపించే సృజనాత్మకతే వారి భవిష్యత్తుకు పునాది. ఆ సృజనాత్మకత అమ్మభాషలో చదవువల్లే సాధ్యం.

డా.ఎ.పి.జె.అబ్దుల్ కలామ్

ముఖాముఖి



ప్రొఫెసర్ నొజొము కొదమ

ఆచార్య నొజొమి కొదమ కుమమొటొ విశ్వవిద్యాలయం, జపానులో మూడు దశాబ్దాలుగా తెలుగు భాషా పరిశోధన, బోధన చేస్తున్నారు. ఆయన భాషాశాస్త్రం- సమాచార విజ్ఞాన విభాగం,మానవీయ సామాజిక శాస్త్రాలు, కుమమొటొ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా ఉన్నారు. భాషాశాస్త్రం, ధ్వనిశాస్త్రం, శబ్దశాస్త్రం, ఛందస్సు మొదలైనవాటిలో పరిశోధన, బోధనలో ముప్ఫై ఏండ్లకు పైగా ఆచార్యులుగా ఉన్నారు.

ఇప్పటివరకూ చేసిన పరిశోధనలలో ముఖ్యమైనవి, ద్రావిడ భాషలలో వ్యాకరణ సంబంధాలు,ద్రావిడ భాషలలో స్వర్శాలు, తెలుగు క్రియలలోదశ-వృత్తి-కాల బోధక నిర్మాణ ప్రక్రియలు; తెలుగులో వర్ణ బంధాలలో ఛందోవిధాననిర్ణయం; తెలుగులో పదాంశాత్మక ప్రేరణార్థక క్రియలూ; తెలుగులో చతుర్థీ విభక్త్యర్థకం; తెలుగు వాక్య నిర్మాణ సంక్లిష్టత; తెలుగు లిపి పరిణామం; సింధులోయ నాగరికత: దక్షిణాసియాలోని అధస్తర జనసమూహాల అన్వేషణ; దక్షిణాసియా భాషల అట్లాసు నిర్మాణం, తుళువ భాషలో మార్పు చెందని భాషా విన్యాసాలు: తులనాత్మక అధ్యయనాలకు కొత్త దృక్కోణం; ద్రావిడ భాషల పుట్టుక; బ్రాహ్మీ లిపి, తెలుగు లిపి, వట్టెళుత్తు లిపుల పుట్టుపూర్వోత్తరాలు; ద్రావిడ ప్రపంచం మొదలైన వ్యాసాలను ప్రకటించారు.

జాపనీసు ఇతర ప్రపంచ భాషలలో నామవాచక-విశేషణ వ్యక్తీకరణలు, జాపనీసు భాషా మూలాల సిద్ధాంతచర్చ, చరిత్ర విశేషాలు: జాపనీసులో యాసలూ వాటి చరిత్ర, పునర్నిర్మాణం, ప్రస్తుతం జాపనీసు-తెలుగు భాషల ఉచ్చారణలో స్వరం ఊనికస్థాయీ భేదాలపై ప్రత్యేక పరిశోధన చేయడంకోసం తెలుగు రాష్ట్రాలలో మాండలికాల క్షేత్ర పరిశీలనలో పర్యటనకోసం వచ్చారు.

అమ్మనుడి: మీకు తెలుగూ తదితర భారతీయ భాషలపై పరిశోధన చేయాలనే ఆసక్తి ఎలా కలిగింది?

కొదమ:ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు, విశ్వవిఖ్యాత ద్రావిడ భాషాశాస్త్రవేత్తేకాక గొప్ప చారిత్రక భాషాశాస్త్రజ్ఞులు కూడా. ఒకసారి 1982లో అనుకుంటా, ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు, ద్రావిడ-జాపనీసు భాషల జన్యు సంబంధాలపై పరిశోధన చేస్తున్న ఆచార్య సుసుమొ ఓనొ, దక్షిణ భారతీయ భాషల శాసనాలపై ప్రత్యేక పరిశోధన చేస్తున్న ప్రపంచ ప్రఖ్యాత దక్షిణాసియా చరిత్రకారుడూఅయిన ఆచార్య నొబొరు కరషిమ ఆహ్వానంపై జాపనీసు-ద్రావిడ భాషల జన్యుసంబంధంపై చర్చాగోష్ఠిలో పాల్గొనేందుకు జపాను లోని టోక్యో నగరానికి వెళ్లినప్పుడు అక్కడ పరిశోధక విద్యార్థిగా ఉన్న నేను (నొజొమి కొదమ)మొట్టమొదటి సారిఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారిని కలవటం జరిగింది. చారిత్రక భాషాశాస్త్రంలో కృష్ణమూర్తిగారి అసమాన ప్రతిభాపాటవాలు, ఆయన వ్యక్తిత్వం నన్ను ఆయన దగ్గర ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయనం చేసేందుకు పురికోల్పాయి. ఆ తరువాత కృష్ణమూర్తిగారిదగ్గర 1984లో మూడు నెలలకు పైగా తెలుగూ తదితర ద్రావిడ భాషల అధ్యయనం చేశాను. అప్పటినుంచీ ఇప్పటివరకూ సుమారు ఇరవైసార్లు అయినా ఉస్మానియా, హైదరాబాదు విశ్వవిద్యాలయాలకు వచ్చి మూడు నెలలో, ఆరు నెలలో ఒకసారైతే సంవత్సరంపైగా పరిశోధనలో గడిపేవాడిని.

అమ్మనుడి: మీరు ఇలా తెలుగూ తదితర ద్రావిడ భాషల తులనాత్మక పరిశోధన వైపు మళ్లి, ముప్ఫై ఏండ్లుకు పైగా అయిందిగదా, ఇంకా ఈ పరిశోధనను కొనసాగిస్తూనే ఉన్నారా?

కొదమ: ఒకవైపు ద్రావిడ భాషల తులనాత్మక పరిశోధన చేస్తూనే మరోవేపు జపనీసు భాషా మాండలికాల్లోను, తెలుగు భాషా మాండలికాల్లోనూ స్వరితోచ్చారణలో తారతమ్యాలూ సామ్యాలూ తులనాత్మకంగా పరిశోధించి చారిత్రకంగా జరిగిన మార్పులను పరిశీలించి మూల జాపనీసుకు స్వరితోచ్చారణను పునర్నిర్మించి ఆధునిక జాపనీసులో వచ్చిన మార్పులను వర్ణించటం ప్రధాన లక్ష్యం. తద్వారా జాపనీసు స్వరితోచ్చారణకు దగ్గరగా ఉందనిపించే తెలుగు వర్ణబంధాల ఉచ్చారణలో జరుగుతున్న మార్పులనూ మాండలికాలలోని యాసల మార్పులను అర్థం చేసుకోవటం మరొక లక్ష్యం.

అమ్మనుడి: మీ పరిశోధనల వలన సామాన్య ప్రజలకు జపానులోగానీ తెలుగు రాష్ట్రాలలోగానీ భాషలవలన ఉత్పన్నమయ్యే సమస్యలకు ఎలాంటి పరిష్కారం అందించగలదు అనుకొంటున్నారు?

కొదమ:గత కొన్ని ఏండ్లుగా జపానులో తెలుగు సినిమాలకు అందుతున్న ఆదరణ,కొనసాగుతున్న ప్రాచుర్యం మీరు వినే ఉంటారు. తెలుగు సినిమాలలో యమదొంగ, బాహుబలి-1, బాహుబలి-2, పుష్ప1,మగధీర... ఎన్నో థియేటర్లలో ప్రదర్శించారు.

పోయిన ఏడాది, జపాన్లో అక్టోబర్ 21న విడుదలై, యాక్షన్ చిత్రంగా జపాన్ బాక్సాఫీస్ వద్ద అత్యద్భుతంగా 100 రోజులు పూర్తి చేసుకొన్న రామ్చరణ్, జూ. ఎన్.టీ.ఆర్. నటించిన రాజమౌళి చిత్రం RRR జపాన్లో అత్యధిక వసూళ్లు (రూ. 25 కోట్లకు పైనే) సాధించిన

గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్(సాహిత్య విభాగం) నొజొమి కొదమ

దక్షిణ భారతదేశంలోని మైనారిటీ భాషల భాషా చరిత్ర పరిశోధనలో ప్రత్యేకత, అటీవలి సంవత్సరాలలో, జపనీస్ స్వరాల చరిత్ర గురించి కొత్త సిద్ధాంతాలను అభివృద్ధిచేశారు



భారతీయ చిత్రంగా పెద్ద మైలురాయిగా నిలిచింది. ఈ వరవడి సినిమాల వరకి మాత్రమే గాక తెలుగు భాషవరకూ వ్యాపించిందనాలి. ఎందుకంటే, తెలుగు చిత్రాలు వరుసగా బాక్సాఫీసుల విజయ పరంపరతో వాటిపట్ల జాపనీయులలో ఆదరణ విపరీతంగా పెరిగింది. దాంతోపాటు, తెలుగు భాషను నేర్చుకొనాలనే తపనను పెంచుతోంది.

దీంతో, కొన్ని సంస్థల కోరికమేరకు ఒక విదేశీ భాషగా ప్రస్తుతం కొత్తతరం తెలుగు నేర్పే విధానానికి శ్రీకారం చుట్టాం.



అక్కడివారికి తెలుగును నేర్చుకోవాలనే ఆసక్తి పెరగటం, దానికి అనుగుణంగానే ఆన్‌లైన్లో RRR సినిమాతో తెలుగు నేర్చుకోండి అనే ప్రకటనలు. ఆయన మాటల్లో, 'మీరు RRR సినిమా చూశారా? దాన్ని ఇక్కడ తెలుగులో, ఇంకా జాపనీసు సంక్షిప్త సంభాషణలతో చూపించారు. ఒక సంవత్సరం పాటు జాపనీస్‌లో శ్రీమతి కేయికొ యమడ సంక్షిప్త సంభాషణలను తనిఖీ చేశారు కూడా.

అమ్మనుడి: జపానులో కొంతమందికైనా తెలుగు నేర్చుకోవాలనే ఆసక్తి ఎందుకు కలిగింది అంటారు?

కొదమ: ఇప్పుడు, తెలుగు నేర్చుకోవడానికి ఆసక్తిగా ఉన్న అభిమానులు ఎందరో ఉన్నారు. కెయికొ రచించి 2007లో ప్రచురించిన ప్రాథమిక తెలుగు వ్యాకరణం ప్రతులు అన్నీ అమ్ముడైపోయాయి. ఇప్పుడు మళ్లీ పునర్ముద్రించాము. నేను కూడా ఇప్పుడు ఈ సినిమా జ్వరంలో చిక్కుకున్నాను.

ఈ క్రింది వాటిని చూడండి:

ఒక RRR విజ్ఞాపన పత్రం"లో ఇలా ఉంది: ఒక తెలుగు భాషా వ్యాఖ్యాత ఉపన్యాసంతో మీరు కేవలం RRR లోని సంభాషణలలోనిపంక్తులతో తెలుగును అర్థం చేసుకొనేంతవరకూ నేర్చుకోగలుగుతారు!

RRR లోని పంక్తులనే పాఠాలుగా ఉపయోగించి తెలుగు ఉచ్చారణ, అర్థం ఇంకా సాధారణ వ్యాకరణాన్నీ నేర్చుకోవచ్చు. పదం-పదం అనువాదం తెరపై చూస్తున్నప్పుడు పంక్తులలోనివాక్యాల నుండి తెలుగును ఆస్వాదించడం ప్రారంభించండి.

ఆ కింది పంక్తిని తెలుగులో చదవండి!

మీరు భవిష్యత్తులో ఇతర తెలుగు సినిమాలను చూసేటప్పుడు ఉపయోఆగకరంగా ఉండే నిఘంటు సూచనలను కూడా అందుకొంటారు!

(ఆన్‌లైన్ కోర్సు సమాచారం)

1) క్రియలు లేని వాక్యాలు (కాలం, సర్వనామాలు, వ్యక్తిగత వ్యక్తీకరణలు, వివిధ రకాల ప్రశ్న వాక్యాలు, నకారాత్మక వాక్యాలు మొదలైన వాటిపై దృష్టి పెట్టడం అవసరం.

2) క్రియలను ఎలా గుర్తించాలి: తప్పనిసరిగా వాక్యాల మొదలు నుండి వాక్యం చివరిలో ఉన్న కాల సంజ్ఞలను గుర్తించడం వరకు!

3) నిఘంటువును ఎలా వెతకాలి (సమగ్ర పదజాలం జాబితాను ఉదాహరణగా ఉపయోగించడం): ఆంగ్ల-శైలి ఆల్ఫాబెటిక్ సంజ్ఞామానం, తెలుగు సంజ్ఞామానం మొదలైనవి.

ఈ కోర్సు జూమ్ వెబ్‌నార్‌ని ఉపయోగించే ఆన్‌లైన్ కోర్సు. మీరు మీ కంప్యూటర్, టాబ్లెట్ లేదా స్మార్ట్‌ఫోన్‌లో ప్రసారాన్ని చూడవచ్చు. పాల్గొనేవారు వీడియో ఇంకా ఆడియో ఇతరులకు పంపిణీ చేయగూడదు.

ఈ ఆన్లైన్ కోర్సుకు నమోదుచేసుకున్న సాధారణ వ్యక్తులు సుమారు రూ. 9000/- రుసుం చెల్లించాలి. సభ్యులకు కొంత వెసులుబాటు ఉంటుంది.

ఆన్‌లైన్ కోర్సులు తీసుకునేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు:

ఈ జనవరి, ఫిబ్రవరి నెలలలో RRR' సంభాషణలతో తెలుగును నేర్చుకోండి" అనే శీర్షికతో ఆన్‌లైన్ ఉపన్యాసాలు మొదలు పెడుతున్నాం. ఈసందర్భంలో చాలావరకు తెలుగు, కోయ, గోండు ప్రజల వర్ణనలకూ సంభాషణలకూ సంబంధించిన సాంస్కృతిక విషయాల గురించి నేను మాట్లాడవలసి ఉంటుంది.

అమ్మనుడి:సాధారణ జాపనీయులకు సినిమా నేపథ్యం అర్థం కాదు గదా! ఉదాహరణకు, చాలా బహుభాషాపాత్రల సంభాషణలు వారి నేపథ్య పరిస్థితులు జాపనీయ ప్రేక్షకులకు ఒకే విధంగా ఉంటాయి.

కొదమ:నాకైతేవారి నేపథ్యం తెలుసు కాబట్టి వేటినైనా ఆనందిస్తాను, ఆస్వాదించాను. మరి జాపనీయుల సంగతి?

కొదమ:భీమ్ (జూనియర్ ఎన్టీఆర్) భాష, యాస మార్పిడులకు

సంబంధించిన సమాచారం సేకరించవలసివచ్చింది. అయితే, సాధారణ జాపనీయుడిలాగాక తెలుగుతో ఎంతో పరిచయం ఉన్న నేను ఆ సినిమాను ఆస్వాదించాను. RRR లోని మాటలూ పాటలన్నింటిని సేకరించి వాటిని విశ్లేషించి సందర్భానుసారంగా వాటి అర్థభేదాలనూ వాటి నేపథ్యాన్నీ జాపనీసులో వివరించటం జరుగుతోంది.

కొదమ: జపాన్‌లో RRR సందోహానికి మరో ఉదాహరణ, తకరాజుకా రెవూ. తకరాజుకా రెవూ అనేది ఒక ప్రపంచ ప్రసిద్ధి చెందిన నాటక సంస్థ. ఇది మహిళా అభిమానులతో స్థాపించబడి శతాబ్దానికి పైగా నడుస్తున్న ఒక భారీ మహిళా వినోద పరిశ్రమ.

వారి ప్రదర్శనలన్నీ సంగీత నాటకాలే. అలా జపనీసు భాషలో పాటలు పాడుతూ ఆడుతారు. హింసాత్మక పోరాట సన్నివేశాలు కొంచెం తక్కువే.

సినిమాని స్టేజీపై లీలా ప్రదర్శిస్తారు?

అమ్మనుడి: మరి అలాంటిదాన్లో, వారు RRRతో సరిగ్గా ఏం చేస్తారు. వారు వేదికపై మరింత ప్రత్యక్షంగా నాటకీయంగా తిరిగి అదే విధంగా నటిస్తారా? దాన్ని ప్రేక్షకులు ఎలా ఆస్వాదించారు?


కొదమ: నేను దానిని చూడలేదు. అయితే, అభిమాన సంఘాల సభ్యులకు కూడా టిక్కెట్లు దొరకడం కష్టం అయింది. కానీ సామాజిక అంతర్జాలికా సేవల (సోషల్ నెట్‌వర్కింగ్ సర్వీసెస్) వ్యాఖ్యలను బట్టి చూస్తే అభిమానులు సంతృప్తి చెందినట్లు కనిపిస్తోంది. తకరాజుకా అనేది ఒసాకా సమీపంలోని ప్రదేశం. దానినుంచే ఈ నాటక సంస్థకు ఈ పేరు వచ్చింది.

అమ్మనుడి: చాలా ఆసక్తికరంగా ఉంది.

ఆచార్య నొజొమి కొదమ గారూ మీతో జరిపిన ఈ ముఖాముఖితో



తెలుగు భాషపై మీరు గత మూడు దశాబ్దాలుగా చేస్తున్న నిరంతర కృషి ఇతరులకు ప్రత్యేకంగా తెలుగు యువతకు చాలా స్ఫూర్తిదాయకంగానే గాక జపానులో ఈ మధ్యనే ప్రాచుర్యం పొందుతున్న తెలుగు సినిమా గురించి తెలుసుకోవడం చాలా ఆనందంగానూ ఆసక్తిగానూ ఉంది. మీరు మాకు ఇచ్చిన సమయానికీ, మీ ఓపికకూ అమ్మనుడి తరపున కృతజ్ఞతలండి, మళ్లీ కలుద్దాం. ఈసారి, అమ్మనుడిలో ప్రచురణకు మీ వ్యాసం కోసం ఎదురు చూస్తాం.



గణేష్ తొట్టెంపూడి
+49 17630163660

భాష-ఆధునిక హంగు

ఫిబ్రవరి నెలలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు జరుపుకునే పండుగ మాతృభాషాదినోత్సవం. అదే అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం. ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వెనక ఉన్న విషాదం చాలా మందికి తెలీదు. ఈ వ్యాసం చదివే ముందు మీకు మీ అమ్మభాషపై అభిమానం ఉందా? నీ సంస్కృతిపై నీకు గౌరవం ఉందా? అని ఆలోచించి చదవండి. తన భాషనీ తన సంస్కృతినీ తక్కువ చేసినప్పుడు మండిన గుండెల్లో నుంచీ పుట్టినదే ఈ అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం. భాషా సంస్కృతుల పరిరక్షణకి ఒకే దేశానికి చెందిన రెండు విభిన్న సంస్కృతుల వైరుధ్యం, మారణహోమం ఈ అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవానికి పునాది వేసింది. 1947లో పాకిస్తాన్ తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్), పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుత పాకిస్తాన్) గా ఏర్పడ్డాక తూర్పు పాకిస్తాన్ లో బెంగాలీ ప్రధాన భాషగా ఉండగా పశ్చిమ పాకిస్తాన్ లో ఉర్దూ ప్రధాన భాషగా ఉండేది. ఈ రెండు ప్రాంతాల్లో జనాల్లో మతపరమైన సామీప్యం ఉన్నా భాష, సాంస్కృతిక పరంగా చాలా వైరుధ్యం ఉంది. పాకిస్తాన్ ఉర్దూని ప్రధాన భాషగా పశ్చిమ పాకిస్తాన్ లో ఉన్న సంస్కృతికి పాధాన్యత ఇవ్వటం వల్ల తూర్పు పాకిస్తానీయుల్లో చెలరేగిన ఆందోళన హింసాత్మకంగా మారి ఫిబ్రవరి 21 - 1951లో అబ్దుల్ బర్కత్, అబ్దుల్ జబ్బర్, ఉద్దీన్ అహ్మద్, అబ్దుల్ సలాం అన్న వ్యక్తులు పోలీసు కాల్పుల్లో మరణించారు. అమ్మ భాషకోసం, సంస్కృతి కోసం జరిగిన పోరాటాల్లో ప్రాణాలు కోల్పోవటం చాలా అరుదు. అప్పటినుండీ బంగ్లాదేశ్ పిబ్రవరి 21ని మాతృభాషాదినోత్సవంగా ప్రకటించింది. తర్వాత కెనడాలో ఉన్న రఫెక్యూ ఇస్మాయిల్ దీన్ని యునెస్కో నుండీ అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవంగా ప్రకటించాల్సిందిగా అప్పటి యునెస్కో చైర్మన్ కోఫీఅన్నన్ కి ప్రతిపాదించగా అప్పటినుండీ యునెస్కో ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం నిర్వహించబడుతోంది. మనం ఘనంగా జరుపుకునే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో ఒక భాషా సాంస్కృతిక పరమైన మారణ హోమం దాగి ఉందని, తమ భాష, తమ సంస్కృతి పరిరక్షణలో ప్రజలు అసువులుబాశారని తెలుగు భాష, సంస్కృతిని మరిచిన ఈ నాటి వారికి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మన భాషని సంస్కృతిని కాపాడుకోకపోతే ఏమవుతుంది? క్రీ.పూ 332 లో అలగ్జాండర్ ఈజిప్ట్ ని ఆక్రమించే నాటికి ఈజిప్ట్ శాస్త్రసాంకేతికతలో చాలా ముందు ఉంది. ఈజిప్షియన్లని నాశనం చేయటానికి అలగ్జాండర్ వాడిన అణ్వాయుధం గ్రీక్ భాష. విద్య, పాలన రంగాల్లో స్థానిక ఈజిప్షియన్ల భాష బదులు గ్రీక్ ని చొప్పించి ఈ నాటి ఈజిప్ట్ దయనీయ స్థితికి కారణం అయ్యాడు. పరభాషలో చదువుకోవటం, పాలించనివ్వటం జాతి నిర్వీర్యానికి పునాది అని సామాజిక మనోవిశ్లేషకుల అభిప్రాయం. ఏ సమాజమైనా రెండు సందర్భాలలో తన వారసత్వ భాషను, సంస్కృతిని పక్కన పెట్టి పరభాషా వ్యామోహంలో పడుతుంది. 1. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను కోల్పోయి పరసమాజపు ఆధిపత్యం ఎక్కించుకుంటున్నప్పుడు, 2. ఆ సమాజం సంఖ్యాపరంగా చిన్నది ఐనప్పుడు. ఇప్పుడు బుర్రపెట్టి తెలుగువాళ్ళు ఆలోచించాలి, మనం ఎందుకు పరభాషావ్యామోహంలో పడుతున్నామో? ఎలాంటి బానిసత్వంలో బతుకుతున్నామో! ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి ప్రతి తెలుగు వాడూ ఆలోచించాలి.

ఐక్యరాజ్యసమితి గుర్తించిన 190 కి పైగా ఉన్న దేశాల్లో 62 దేశాల్లో ఇంగ్లీషు అధికారిక భాష కాకపోయినా అధికారభాషగా చలామణి అవుతోంది. ఈ 62 దేశాల్లో కోటికి పైగా జనాభా ఉన్నవి 21 దేశాలుమాత్రమే. 75 లక్షల నుంచీ 10 లక్షల జనాభాఉన్నవి 14 దేశాలు. ఒక వెయ్యి నుండీ 8 లక్షల జనాభాఉన్నవి 27 దేశాలు. వీటిల్లో చాలా దేశాలు బ్రిటీషు వలస పాలన ప్రభావంతో ఇంగ్లీషు మాయలో పడిన దేశాలు. ఇవన్నీ అభివృద్ధి చెందుతున్న, వెనుకపడిన దేశాలుగానే ఉన్నాయికానీ అభివృద్ధి చెందిన దేశాలుగా మారలేదు. బతుకు తెరువుకోసం వలసలు చాలా మట్టుకు ఈ దేశాల్లోనే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అంటే మనం వ్యామోహంతో ఎక్కించుకుంటున్న ఇంగ్లీషు మన దేశ, జాతి అభివృద్ధిలో ఎలాంటి పాత్రనూ పోషించటంలేదన్నమాట.ప్రధాన భాషగా ఆంగ్లభాషని అంటుకోని దేశాల పరిస్థితిని ఒకసారి పరిశీలిద్దాం.

ఐరోపా ఖండంలో ఉన్న 45 దేశాల్లో బ్రిటీష్ దేశాలు తప్ప అన్నీ చాలామట్టుకు విద్య, పాలనవాళ్ళ మాతృభాషలోనే ఉంటాయి. ఇంకా చెప్పాలంటే నిత్యావసర దుకాణాల బిల్లులు కూడా స్థానిక భాషల్లోనే ఉంటాయి. జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో 55-20 శాతం మాత్రమే ఇంగ్లీషు మాట్లాడగలరు. ఈదేశాల్లో బిటెక్, బాచిలర్స్ డిగ్రీ వరకి కేవలం వారి మాతృభాషలోనే చదువుకోవాలి. వైద్యవిద్యలో పిహెచ్ డి కూడా మాతృభాషలోనే చేయొచ్చు. మరి ఈదేశాలు అభివృద్ధి చెందిన దేశాలుగా లేవా? ఈ దేశాలు వారి మాతృభాషతో కూడా వ్యాపారం చేస్తుంటాయి. జాతీయ ఆదాయాన్ని వారి మాతృభాషతో పెంచుకుంటాయి. ఉదాహరణకి జర్మనీని తీసుకుందాం. 2020-21 సంవత్సరంలో 4,16,437 మంది విద్యార్థులు చదువుకోటానికి జర్మనీ వచ్చారు. ప్రతి విద్యార్థీ ఉద్యోగం రావాలంటే స్థానిక జర్మన్ భాషని నేర్చుకోవాలి దానికోసం ఒక్కో విద్యార్థీ షుమారురెండు లక్షల రూపాయలు కేవలం ప్రాథమిక జర్మన్ భాషని నేర్చుకోటానికి ఖర్చుచేయవలసి ఉంటుంది. 20-21వ సంవత్సరంలో 83,287,400,000 (ఎనభై మూడు బిలియన్ల రెండువందల ఎనభైఏడు మిలియన్లన నాలుగు లక్షల) రూపాయలు జర్మనీకి కేవలం జర్మన్ భాష నేర్చుకోవటం కోసం చెల్లించాం.ఇంకా సెమిస్టర్ ఫీజు, నిత్యావసర ఖర్చులు. వీటిల్లో ఎన్ని లక్షల కోట్లు మనం విదేశాలకి

ఇస్తున్నాం? వేరే దేశం భాషని నేర్చుకుని మరీ ఆ డిగ్రీలకోసం వెంపర్లాడుతున్నాం. ఆ డబ్బుతో మనం మౌలిక వసతుల్ని అభివృద్ధి చేసుకుని మనదగ్గర మన అమ్మ భాషలో హాయిగా చదువుకోలేమా? ఆంగ్లంలోనే అంతా ఉంది అని అనుకుంటే మనదేశానికి ఎన్ని నోబెల్ బహుమతులు వస్తున్నాయి? మన ఆంగ్ల విద్య మనకి బానిసగా పనిచేసే విధానాన్నే కానీ బుద్ధిని వాడే సృజనాత్మకతని ఇవ్వటంలేదు. ఇంతవరకూ నోబెల్ బహుమతులు పొందిన వ్యక్తుల్నీ, దేశాలనీ పరిశీలించండి. వాళ్ళు వాళ్ళ మాతృభాషలో ప్రాథమిక విద్యని చదువుకున్నవారే, ఆయా దేశాలు ఆయా మాతృభాషామాధ్యమానికి పెద్ద పీట వేసిన దేశాలే. అంతదాకా దేనికి, అభివృద్ధిచెందిన దేశాల్లో వాళ్ళ మాతృభాష కాకుండా వేరే దేశ భాషను విద్య, పాలనలో వాడిన దేశాలు ఉన్నాయా? ఏమిటీ బానిస భాషా వలసవాదం?

ఆంగ్లమే అంతా, పాశ్చాత్య సంస్కృతే పరమౌషధం అనుకుకుంటే చివరికి మిగిలేది సృజనలేని గాడిదచాకిరీచేసే మనుషులే. పంపంచీకరణకి తగ్గట్లు నీ మాతృభాషని నువ్వు సిద్ధం చేసుకోవాలి. ప్రపంచంలో ఏమూల శాస్త్ర సాంకేతిక రంగాలకి చెందిన కొత్త విషయాలు ఆవిష్కృతం ఐనా అవి తొందరగా స్థానిక భాషల్లోకి రావాలి. దీనికోసం అనువాదసంస్థలు విస్తృతంగావించాలి. జర్మన్లు చేసేది ఇదే. ఆనాటి సంస్కృతం నుండీ నేటి సాంకేతికత వరకూ ప్రతిదాన్నీ జర్మన్ భాషలో అందుబాటులో ఉంచాలని చూస్తారు. ఒక్క బెర్లిన్ నగరంలోనే షుమారు 1700 అనువాద సంస్థలు నమోదు అయి ఉన్నాయి. మందు బిళ్ళ వాడకం నుండీ మెషినరీ వాడకంవరకూ అన్నీ జర్మన్ భాషలోకి తేవటం వీరి పని. దీనివల్ల లక్షల మంది మాతృభాష ఆధారంగా ఉపాధి పొందుతున్నారు. మనం ప్రతిదానికీ ఆంగ్లంమీద ఆధారపపడి స్వీయ ఉపాధి, స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాం. మాతృభాష అంటే కేవలం నాలుగు కథలు, కవిత్వాలు కాదు. అది నీ జీవనాడి. నీ పూర్వీకులనుండీ నీ తాత తండ్రులనుండీ నీ రక్తమాంసాలలో భాగమై నీ జన్యువులో జన్యువై వస్తున్న వారసత్వ సంపద. ఆంగ్ల సర్పపరిష్వంగాలనుండీ అమ్మభాషను కాపాడుకుందాం. దానికి అమ్మ భాషకు ఆధునిక హంగులను అందించటమే మార్గం. అందరికీ అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ శుభాకాంక్షలతో... .

రచయిత భాషా సాంకేతిక-కృత్రిమ బౌద్ధికత ఆచార్యులు,
హైడెల్‌బర్గ్ విశ్వవిద్యాలయం, జర్మనీ

అమ్మనుడి (మాసపత్రిక)

రచయితలకు సూచనలు

ఈ కింద సూచించిన లక్షణాలు కలిగిన వ్యాసాలు మాత్రమే అమ్మనుడిలో ప్రచురణ పొందుతాయి:

1. **అమ్మనుడి** ప్రాథమికంగా భాషోద్యమ పత్రిక. భాషావిషయాలకు ప్రాముఖ్యతను కల్పిస్తాం. ప్రత్యేకంగా ప్రజలభాషల హక్కులను కాపాడేటటువంటి వ్యాసాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తాం. 2.ఆధునిక వైజ్ఞానిక, సాంకేతిక, సామాజిక, ఆర్థిక రంగాలలోని ఆవిష్కరణల గురించి తెలుగులో స్వతంత్ర రచనలకు ఆహ్వానం. 3.వీటితోపాటు తెలుగుజాతి చరిత్ర, సంస్కృతి, అంతరించిపోతున్న తెలుగు కళలూ, జానపద సాహిత్యం మొదలైనవాటికి ప్రాధాన్యం. 4.తెలుగు ప్రజల సామాజిక జీవన విధానంలో, కుటుంబ జీవనంలో భాష, తెలుగూ తదితర అమ్మనుడులకు సంబంధించిన విషయాల ఆధారంగా రాసిన రచనలను పంపవచ్చు. 5.వ్యాసాలు ప్రాథమికంగా పరిశోధనాత్మకంగా, ఆధునిక భాష అవసరాలను తీర్చేవిగాఉండాలి. 6.వ్యాసంలో పేర్కొన్న విషయంలో కొత్తదనం ఉండాలి. 7.ఆ చెప్పే విషయం ఎక్కువమందికి అవసరమైనదిగా, ప్రయోజనకరంగా ఉండాలి. 8.వ్యక్తి ప్రాధాన్యత కంటే విషయ ప్రాధాన్యత గలిగిన వ్యాసాలకే ప్రాధాన్యం.

పరిశోధనా వ్యాసాలు ఈ కింద పేర్కొన్న సూచనలను విధిగా పాటించాలి.

1. ప్రచురణ కోసం పంపే పరిశోధనా వ్యాసాలు ఐదుపుటలకు గానీ 3000 పదాలకుగానీ మించకుండా యూనీకోడులో ఉండాలి.
2. వ్యాసాలు ఆధునిక తెలుగులో ఉండాలి. మాండలికతపై ఎలాంటి నిర్బంధమూ లేదు.
3. బాగా వాడుకలో ఉన్న సమాసాలు తప్ప మిగిలిన చోట్ల పదాలను సంధి చేయకుండా వీలైనంతమేరకు విడిగా రాయండి.
4. వ్యాసంలో మొదటిసారిగా ప్రస్తావించిన ప్రత్యేక విషయాలకు రచయిత లేక గ్రంథకర్త పేర్లను సంక్షిప్తరూపంలో కుండలీకరణాలలో సూచించండి.
5. వ్యాస రచనలో తోడ్పడిన రచనల సూచిని చేర్చండి.
6. అచ్చు తప్పులతో ఉన్న వ్యాసాలను తిప్పి పంపవలసి వస్తుంది.
7. మీ వ్యాసం మీ సొంత సృజన అనీ ఇంతకుమునుపు వేరెక్కడా అచ్చుకాలేదనీ హామీ పత్రాన్ని జతపరచండి.
8. మీ రచనలతోపాటు, పేరు, ఉపాధి, చిరునామా, ఈమెయిలుఐడి, చరవాణి అంకెలు తెలియజేయండి.
9. వీటిని గురించిన ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ తెలుగులో జరపండి.
10. వ్యాసాలు పైన పేర్కొన్నవాటికి అనుగుణంగా లేనప్పుడు ప్రచురణకు వీలుపడదు.
11. మీ వ్యాసాలనూ వాటికి సంబంధించిన ఫొటోలనూ, బొమ్మలనూ, ఇతరాలను editorammanudi@gmail.com_పంపాలి. వాట్సాప్‌లో పంపినవి తీసుకొనజాలము.

రహ్మానుద్దీన్ షేక్
9493035658

తెలుగు భాషకు భాషాపరమైన డేటాబేస్‌లు, టీకీకరణల అవసరం

తెలుగు భాష వినసొంపైన భాష. రాగయుక్తంగా పాడటమే కాక రాగయుక్తంగా మాట్లాడటానికి కూడా అనువుగా పదాలు కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 18 కోట్ల మంది మాట్లాడుతున్న భాష. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆత్మసాక్షి ఈ తెలుగు భాష. దక్షిణ భారత సంస్కృతీ సంప్రదాయాల వారసత్వాన్ని ఇముడ్చుకున్న భాష తెలుగు భాష. కానీ ఆధునిక శాస్త్ర సాంకేతిక యుగంలో ఆన్లైన్ అస్తిత్వం కోసం భాషలు పోటీ పడుతుంటే తెలుగు వెనుకంజలోనే ఉండిపోతోంది. ముఖ్యంగా తెలుగులో భాషాపరమైన సమాచార నిధుల(డేటాబేస్ల) కొరత స్పష్టంగా ఉంది. తెలుగులో భాషాపరమైన పద టీకాకారుల(ఏనొటేటర్ల) కొరత స్పష్టంగా తెలుస్తోంది. తెలుగు భాషలో యాంత్రిక ఏనొటేటర్ల కొరతా ఉంది. పదవిశ్లేషణ చేసిన పాఠ్యం వాడకంలోనూ తెలుగు భాషలో జరగాల్సిన అభివృద్ధి కొండంత అయితే జరిగింది గోరంత.

ఒక కవితనో, పద్యాన్నో మనం కంప్యూటరుకి ఇచ్చామనుకోండి, ఆ పద్య భావాన్ని, కవితలోని ఆవేశాన్ని అర్థం చేసుకోవాలంటే, ముందుగా మనం ఆ కంప్యూటరుకు సమగ్రమైన నిఘంటువును అందజేయాలి. సందర్భానుసారం ఒకే పదం పలు అర్థాలు ఇవ్వగలదు. అందుకని కంప్యూటరుకు కేవలం పదాల ముడి అర్థం పొడి పొడిగా తెలిస్తే సరిపోదు. ఆ పదానికి ఉన్న స్థానాన్ని బట్టి, ఆ పద్యంలోని భావాన్ని బట్టి, అర్థం మారుతుంది, దాన్ని అర్థం చేసుకోగల శక్తి భాషా వ్యవహర్తలకు ఉంటుంది. అంతటి నేర్పు భాషావేత్తలకు ఉంటుంది, భాషా పండితులకు, కవులకు కొద్దిపాటిగా ఉండొచ్చు. కానీ కంప్యూటరుకు మాత్రం నిఘంటువుతో పాటుగా ఒక పదాన్ని ప్రయోగించిన దాదాపు అన్ని సందర్భాలను తెలియపరిస్తేనే ఇది కుదురుతుంది. కవిత స్థానంలో బొమ్మనో, పాఠ్యాన్నో, వీడియోలో ఒక చిన్న ముక్కనో ఇచ్చినా కంప్యూటరు అర్థం చేసుకుని కావాల్సిన పనులు చక్కపెట్టుకోగలదు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఒక బొమ్మనో, పాఠ్యాన్నో, సందర్భాన్నో మొదట ఆంగ్లానికి అనువాదం చేసుకుని, ఆ ఆంగ్ల పాఠ్యానికి ఉన్న భావనను, అర్థాన్ని గ్రహించి, అదే తెలుగులోకి తర్జుమా చేసుకుని ఇస్తున్నాయి కంప్యూటర్లు. ఇందులో చాలా ఇబ్బందులున్నాయి. మొదటగా ఇక్కడ రెండు సార్లు అనువాదం జరుగుతోంది. అనువాదం జరిగిన ప్రతిసారి అనువదిస్తున్న భాషలోని పదాలన్నీ అనువదించబడిన భాషలో ఉండకపోవడం వలన అనువాద కోతలు (ట్రాన్స్లేషన్ లాస్) ఉంటాయి. భాషలో, భావంలో, అర్థంలో చాలా వివరాలు ఈ కోత వలన కోల్పోతాము. అలా కాకుండా ఆయా పనిముట్లను మనం తెలుగులోనే రూపొందించుకుంటే ఈ సమస్య ఉండదు.

అందువలన భాషాపరమైన డేటాబేస్లు(కంప్యూటర్ అర్థం చేసుకునే విధంగా నిక్షిప్తం చేసిన పదాల, పదబంధాల, వాక్యాల నిధి – ఇందులో ప్రత్యేక పదానికి/వాక్యానికి/పదబంధానికి వాటి అర్థం, భావం, సందర్భం, కోపం–నవ్వు–సంతోషం–దుఃఖం లాంటి భావావేశం జతపరచి ఉంటాయి), భాషా పదవిశ్లేషకులు, పదవిశ్లేషణ చేసే యంత్రాలు (ఇచ్చిన వాక్యంలోని పదాలను వాటి అర్థం, వ్యాకరణ భాషాభాగం, సందర్భానుసార అర్థం మొ. వాటితో జతపరచడం) తెలుగు భాషకు చాలా అవసరం. ఎందుకు అవసరమో మరింత లోతుగా చర్చిద్దాం:

1. తెలుగు భాష పరిరక్షణ, పరిపుష్టం చేయడం: భాష మనుగడ భాష వాడుకతో ముడిపడి ఉంది. ఎంత వాడితే భాష అంత వాడి అవుతుంది, వాడకపోతే భాష వాడిపోతుంది. భాషకు ఆనవాలువు(డాక్యుమెంటేషన్) చేసుకుంటే భాష మనుగడకు ప్రమాదం జరగకుండా కాపాడుకోవచ్చు. సమగ్రమైన, పటిష్టమైన భాషా డేటాబేస్ భాషకు ఒక సాంఖ్యిక (డిజిటల్) వనరుగా పని చేస్తుంది. తెలుగు పదజాలాన్ని, వ్యాకరణాన్ని, వాడుక శైలిని నిక్షిప్తం చేసే సాంఖ్యిక (డిజిటల్) వనరును తయారుచేసుకోకపోతే భాషకు ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది. ఈ సమాచారనిధిని (డేటాబేస్ ను) ఒక గ్రంథాలయంలా ఊహించుకోండి. ఈ గ్రంథాలయంలో పుస్తకాలను ఒక క్రమంలో వెతుక్కోవటానికి సులువుగా ఉండేలా అమర్చినట్టు, అన్ని అభిరుచులకూ తగిన పుస్తకాలు ఉన్నట్టుగా పదాలను ఒక క్రమంలో వెతికి పట్టుకోవటానికి సులువుగా పేర్చడం, అలాగే ప్రాచీన కావ్యాల పదజాలం నుంచి నేడు యువత వాడే ఊతపదాల వరకూ సమస్త పదాలు ఈ భాషా పదనిధిలో (లెక్సికల్ డేటాబేస్ లో) ఉండాలి. భాషా పరిశోధనలకే పరిమితం అయిపోకుండా ఈ డేటాబేస్లు జనసాధారణానికి కూడా అందుబాటులో ఉంటే, జనం ఇచ్చే సూచనలతో మెరుగుపరుచుకోవచ్చు. ఈ డేటాబేస్ కనుక తెలుగుకు తయారు చేసుకుంటే ఇది తెలుగు భాషను పదిలపరచటమే కాకుండా డిజిటల్ యుగంలో తెలుగు భాషాభివృద్ధికి బాటలు వేస్తుంది.

2. సహజ భాషా ప్రక్రియల (సభాప్ర ఎన్ఎల్పి) సామర్థ్యాలను తెలుగు భాషకు అందించడం: టీకీకృత (ఏనొటేట్ చేసిన) పదాల వలన తెలుగు భాషలోని లోతుల్లోకి కంప్యూటర్ చొచ్చుకు పోగలదు. యాంత్రిక టీకీకరణ ప్రక్రియ (ఏనొటేటర్ ప్రోగ్రామ్) పాఠ్యంలోని భాషాభాగాలకు తగిన టీకను(లేబుల్) చేరుస్తుంది, ఈ ప్రక్రియలో పదాల భాషాభాగాలను గుర్తిస్తుంది, మాటల భావాలను గుర్తిస్తుంది, పాఠ్యంలో ఉన్న నామ పదాలను, పేర్లను గుర్తిస్తుంది. తెలుగులో ఏనొటేట్ చేసిన పాఠ్యాన్ని (ఎన్ఎల్పీ) అల్గారిథంలకు అందిస్తే, ఎన్నో కొత్త కొత్త పనులు తెలుగు భాషకు సాంకేతికంగా సమకూరుతాయి. తెలుగు కవితలను సునాయాసంగా ఇతర భాషలకు భావం పోకుండా అనువాదం చేయవచ్చు. వార్తా పత్రికల సమాచారాన్ని సంక్షిప్తం చేసి చదువరులకు ఇవ్వవచ్చు. ఛాట్‌జిపీటీ లాంటి బాట్లను తెలుగులోనూ అభివృద్ధి చేయవచ్చు.

3. వివిధ అనువర్తనాల సశక్తీకరణ: సభాప్ర (ఎన్ఎల్పీ) లో ఎన్నో ఉపకరణాలు ఉన్నాయి. ఇవి కేవలం విశ్వవిద్యాలయ పరిశోధనా విద్యార్థులకే కాక జనసాధారణానికి కూడా చాలా ఉపయోగపడతాయి. సహాయక సాంకేతికతలు అభివృద్ధి చెందిన నేటి ఆధునిక కాలంలో దివ్యాంగులు సైతం మామూలు జనానికి సమానంగా భాషాపరమైన లావాదేవీలు(మాట్లాడడం, వినడం, రాయడం, చదవడం) చేయగలుగుతున్నారు. భాష లావాదేవీల్లో అవసరమైన సహాయ సహకారాలన్నీ కంప్యూటరే అందించగలుగుతోంది. అంతేనా? రైతులకు వ్యవసాయ మెళకువలు, పంట వేయాల్సిన కాలం, ఎరువుల మోతాదు, అవి వేయాల్సిన కాలం, కోతకాలం అన్నిటిపై తెలివైన సూచనలు సలహాలు ఈ కంప్యూటర్ అనువర్తనం ఇవ్వగలదు. ఆరోగ్యపరమైన ఉపకరణాలు కృత్రిమబుద్ధి (ఏఐ) తో శక్తిమంతమై ఇంతకు మునుపు డాక్టర్లు వెళ్ళలేని మారుమూల ప్రాంతాలకు సైతం చేరుకుని సరైన సమయంలో సరైన చికిత్స అందిస్తున్నాయి. ప్రాంతీయ భాషల్లో ఈ ఉపకరణాలు ఉండటం భారతదేశానికి అత్యావశ్యకం. ఇలా చెప్పుకుంటూ పోతే కృత్రిమబుద్ధి (ఏఐ) వలన సమకూరే ప్రయోజనాలు ఎన్నో, అవి మన భాషలో ఉండాలంటే ఈ భాషా వనరులైన భాషా డేటాబేస్లు, టీకాకారులు (ఏనొటేటర్లు) అత్యావశ్యకం.

4. ప్రపంచ విజ్ఞానానికి వారధి: నేడు ఆధునిక కాలంలో ఏ భాషైనా రెండు విధాల సంసిద్ధంగా ఉండాలి – వేరే ఏ ప్రపంచ భాషలో ఉన్న అంశమైనా ఆ భాషలోకి అనువదితమై రావాలి, ఈ భాషలో ఉన్న అంశాలన్నీ ప్రపంచ భాషలకు అందుబాటులో ఉండేలా వ్యవస్థ ఉండాలి. అలా జరగని పక్షంలో ఆ భాషా సముదాయం మిగిలిన ప్రపంచం నుంచి విడివడి ఒంటరిగా మిగిలిపోతుంది, విషయ సమాచారం ఆ భాషా సముదాయానికి అందదు. ఈ అడ్డంకులను అధిగమించాలంటే తెలుగులో సభాప్ర (ఎన్ఎల్పీ) ఉపకరణాల అభివృద్ధి జరగాలి. ప్రపంచ విజ్ఞానం తెలుగులో అందుబాటులోకి రావాలి, తెలుగులోని సమాచారం ప్రపంచంలోని భాషలకు చేరాలి. ఇది రెండు వైపులా జరగాలి. ప్రపంచంలో జరిగే వైజ్ఞానిక, శాస్త్రీయ పురోగతి, విద్యాపరమైన వనరుల సమాచారం తెలుగువారికి అందుతుంది, తెలుగు సాహిత్యంలో, సంస్కృతిలో ఉన్న సంపదంతా ప్రపంచానికి అందుతుంది. ఆ విధంగా సంస్కృతుల మధ్య పరస్పర సాంస్కృతిక అవగాహన పెరగటమే కాక ప్రపంచ విజ్ఞాన సంపద మరింత పరిపుష్టం అవుతుంది.

5. తెలుగు భాషా విశిష్టతను చాటి చెప్పాలి: ప్రతి భాషలోనూ ఒక విశిష్టత ఉంటుంది. సాంస్కృతికంగా ఆ భాషలోని అంశాలు ఆ భాషకే ప్రత్యేకం. ఆ భాషలోని పదాల్లో, పదజాలంలో ఇది తెల్లమవుతుంది. ఏనొటేటర్లు ఈ విశిష్టతను స్పష్టంగా తెలియచేస్తాయి. భాషలోని భావానుగుణ పదాలను, మర్యాదపూర్వకమైన, స్నేహపూర్వకమైన పదాలను, హాస్యాన్ని, వ్యంగ్యాన్ని తెలిపే పదాలను, విడమరిచి చెప్పడం ద్వారా ఈ పదాల్లో పొదిగి ఉన్న సాంస్కృతిక సందర్భాన్ని ఏనొటేటర్ తెలియపరుస్తుంది. ఏనొటేటర్లు ఆ విధంగా తెలుగు భాష విశిష్టతను చాటి చెబుతాయి.

అయితే, సమగ్రమైన భాషా డేటాబేస్ను తయారు చేయడం, చక్కగా సభాప్ర (ఎన్ఎల్పీ) పనులన్నీ సవరించగలిగే తెలుగు టీకాకారులను (ఏనొటేటర్లు) తయారుచేయడం అంత సులభం కాదు. భాషా శాస్త్రజ్ఞులు, భాషావేత్తలు, రచయితలు, కవులు, సంగణక శాస్త్రజ్ఞులు (కంప్యూటర్ సైంటిస్టులు), సాంకేతిక నిపుణులు, భాషపై పట్టు ఉన్న సాధారణ జనం అందరూ కలిసి వస్తేనే ఇది సాధ్యం. కానీ ఆ వనరులు తెలుగుకు తయారైతే దీర్ఘకాలం భాషకు మంచి జరుగుతుంది. తెలుగు భాష వరకే కాదు, ప్రపంచ విజ్ఞాన సంపదకు, సాంస్కృతిక అవగాహనకు చాలా మేలు చేకూరుతుంది.

తెలుగు భాష కేవలం మన ఇళ్ళల్లో, వీధుల్లోనే కాదు సాంకేతిక డిజిటల్ వాడల్లో సైతం ప్రతిధ్వనించాలి. కృత్రిమబుద్ధి (ఏఐ) ఆధారిత ఉపకరణాలు తెలుగు భాషలోని అంశాలన్నిటినీ అర్థం చేసుకుని భాషలోని సులువైన–క్లిష్టమైన విషయాలన్నిటినీ ఆకళింపు చేసుకుని భాషలోని సొబగులను అనువాదం చేయగలగాలి. తద్వారా తెలుగు మాతృభాషగా ఉన్న ప్రజలు ప్రపంచంతో ఆంగ్లభాష అవసరం లేకుండా మమేకమవ్వాలి. ఇటుక ఇటుక కలిపి ఇల్లు కట్టుకున్నట్టు. తెలుగు డిజిటల్ సౌధానికి ఒక ఇటుక భాషా డేటాబేస్ అయితే, భాషా ఏనొటేటర్ మరొక ఇటుక. మనం భవిష్యత్తు కోసం వెంటనే కట్టుకోవాల్సిన తెలుగు భాషా డిజిటల్ భవనం అది. తరతరాలకు తెలుగు పదిలపరచడానికి మనమంతా ఈ శ్రమను కలిసి పంచుకొని చేయాలి.

మనకు ఈ భాషా డేటాబేస్, టీకీకరణ (ఏనొటేషన్) వనరులు సమకూరాక తెలుగులో భాషాపరమైన పరిశోధనలు పెరుగుతాయి. ఇతర భాషలకు తెలుగు సాంకేతికాభివృద్ధి విజయగాథలు ఆదర్శమవుతాయి. తక్కువ వనరులు అందుబాటులో ఉన్న భాషలకు ఎలా సాంకేతిక ఉపకరణాలు రూపొందించవచ్చును అనే సవాలుకు ఒక జవాబు దొరికే అవకాశం ఉంది. సభాప్ర (ఎన్ఎల్పీ) అభివృద్ధిలో ఉన్న నైతిక పరిధులను అధిగమించేందుకు మార్గం సుగమమవుతుంది.

తెలుగు భాషలోని పదాల లాలిత్యం, వాక్యాల్లోని మాధుర్యం, వచనాల్లోని శ్రావ్యత, భాషాపరమైన పరిశోధనలకు, తెలుగులో కృత్రిమబుద్ధి(ఏఐ) ఆధారిత ఉపకరణాల అభివృద్ధికి ప్రేరణ అయ్యే అవకాశం ఉంది.

మరి భాషా ప్రేమికుడిగా ఈ వనరుల తయారీకి, అభివృద్ధికి నేనేమి చేయగలను? మనలో చాలా మందికి తెలుగు భాషంటే ప్రేమ, తెలుగు గురించిన లోతైన అవగాహన మనలో చాలా మందికి ఉంది. మనం మనకు ఉన్న అవగాహనతో కింది తెలిపిన విధానాలు తెలుగు భాషలో ఈ వనరుల అభివృద్ధికి పని చేయగలము:

1. తెలుగులో విషయ సమాచార తయారీ, తనిఖీ:

▶ పాఠ్యాన్ని అందించడం: తెలుగు రచయితలు, కవులు, పాత్రికేయులు, ఆచార్యులు తెలుగులో అన్ని రకాల పాఠ్యాన్ని అందించి తోడ్పడగలరు. కాల్పనిక రచనల నుండి సమాచార పత్రికల్లోని వార్తావిశేషాల దాకా అన్నీ ఇందులో ఉండాలి. సభల్లో వక్తలు మాట్లాడే ప్రసంగాల పాఠ్యాల నుండి మామూలు ప్రజలు ఇళ్ళల్లో, బయట మాట్లాడే మాటలు ఇందులో ఉండాలి. తెలుగు భాషా డేటాబేస్ ఆ విధంగా అన్ని రకాల తెలుగు మాటలనూ కలిగి ఉండాలి.

▶ **నాణ్యతా నియంత్రణ:** తెలుగు భాష మాట్లాడే జనసామాన్యం ఈ పైన సేకరించిన పాఠ్యాన్ని నాణ్యతాపరంగా తనిఖీ చేసే వాలంటీర్లుగా

పని చేయాలి, సేకరించిన పాఠ్యాన్ని టీకీకరణ (ఏనొటేట్) చేసే క్రమంలో నిర్దష్టతపై ఎక్కువ ప్రాధాన్యత ఉండాలి. పదాల టీకీకరణలు(ఏనొటేషన్లు) నిలకడగా ఉండాలి అంటే ఒకచోట ఒక ప్రయోగంలో ఒక పదం నామవాచకంగా గుర్తించబడితే మిగతా యాసల్లో సైతం ఆ పదం గుర్తింపు అలానే జరగాలి. ఈ ఔత్సాహికులు అనునిత్యం తెలుగులో మాట్లాడతారు కనుక డేటాబేస్ లో ఉన్న దోషాలను గుర్తించి సరిచేయగలరు. ఆ విధంగా అమూల్యమైన వనరును మనం తెలుగుకు చేకూర్చగలం.

▶ **విషయ పరిజ్ఞానం:** వివిధ అంశాల్లో విషయ పరిజ్ఞానం ఉన్న నిపుణులతో పైన చెప్పిన టీకీకృత (ఏనొటేటెడ్) పాఠ్యాన్ని రెండవ అంచెగా తనిఖీ చేయిస్తే, న్యాయ-వైద్య-సాంకేతికాది రంగాలలో నిపుణులైన వ్యక్తులు తమ అనుభవం ప్రకారం మెరుగు పరచగలరు. ఇది టీకాకారులను (ఏనొటేటర్లను), డేటాబేస్ను మరింత నిర్దుష్టం చేస్తూ డేటాబేస్ పరిధిని పెంచుతుంది.

2. టీకాకారుల శిక్షణ మరియు అభివృద్ధి:

▶ **శిక్షణా సామగ్రి తయారీ:** అనుభవమున్న భాషా ప్రేమికులు కొత్త టీకాకారులకు (ఏనొటేటర్లకు) కావాల్సిన శిక్షణా సామగ్రిని రూపొందించడంలో తోడ్పడగలరు. ఇందులో టీకాకారుల (ఏనొటేటర్ల) తయారీకి కావాల్సిన నియమ నిబంధనలు, నిఘంటువులు, విశిష్ట రంగానికి సంబంధించిన పదపట్టికలు, అలాగే నమూనా టీకీకృత (ఏనొటేటెడ్) పాఠ్యాలు ఉండాలి.

▶ **మార్గదర్శకత్వం మరియు శిక్షణ:** భాషపై పట్టున్న భాషా ప్రేమికులు టీకాకారులను(ఏనొటేటర్లను) తయారుచేసే వ్యక్తులకు మార్గదర్శనం చేస్తూ శిక్షణనివ్వగలరు. తెలుగు వ్యాకరణం గురించి, సాంస్కృతిక విషయాల గురించి, నిర్దుష్ట టీకీకరణ (ఏనొటేషన్) గురించి సరైన అవగాహన కలిగి ఉన్న భాషా ప్రేమికులు భాషకు ఈ విధంగా సేవ చేయగలరు.

▶ **సముదాయ రూపకల్పన:** భాషా ప్రేమికులు మాత్రమే నేడు పరస్పరం కలవని సాంకేతిక సముదాయాలను, బోధనా సముదాయాలను, పరిశోధనా సముదాయాలను ఒక చోట చేర్చగలరు. ఆయా సముదాయాల మధ్య సమన్వయం కలిగేలా చేయగలరు. తెలుగు భాషా వాడుకరులకు ఏం కావాలో నిర్దేశిస్తూ సముదాయాలను ఆ దిశగా నడిపించగలరు.

3. తెలుగు సాంకేతిక ఉపకరణాల పక్షం వహించడం, ప్రచారం చేయడం: తెలుగు సాంకేతికత అంటే అది ఒక బ్రహ్మ పదార్థమని తమకు సంబంధం లేని విషయమని చాలా మంది అనుకుంటారు. అందుకు భిన్నంగా భాషా ప్రేమికులు తెలుగు సాంకేతిక ఉపకరణాల అభివృద్ధిలో తెలుగువారందరూ కలిసి రావాలని కోరుతూ తెలుగు సాంకేతికత గురించి మామూలు జనంలో ఉన్న అపోహలను తీరుస్తూ, సాంకేతికాభివృద్ధి పక్షంలో ప్రచారం చేయాలి.

▶ **అవగాహన పెంచాలి:** తెలుగు భాషా ప్రేమికులు భాషాపరమైన డేటాబేస్లు, ఏనొటేటర్ల ప్రాధాన్యత, ప్రాముఖ్యత గురించి సాధారణ తెలుగు ప్రజల్లో అవగాహన పెంచుతూ కార్యశాలలు, సెమినార్లు, ఆన్లైన్ లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సాధారణ ప్రజానీకానికి ఈ ఉపకరణాల వల్ల భాషకు చేకూరే లాభాలు తెలిస్తే వారు ఈ పనుల పట్ల చొరవ చూపి, పాలుపంచుకునే అవకాశాలున్నాయి.

▶ **శాసననిర్మాతలతో చర్చలు:** భాషా ప్రేమికులు శాసన నిర్మాతలతో(శాసన సభ్యులు, ప్రభుత్వాధికారులు, శాసన నిర్మాణ నిపుణులు, న్యాయవాదులు వగైరా...) కలిసి, వారిలో సభాప్ర (ఎన్ఎల్పీ) ఉపకరణాల పట్ల అవగాహన కల్పించి, భాషా డేటాబేస్ల, ఏనొటేటర్ల రూపకల్పనకు దోహదపడే విధంగా శాసనపరమైన నిర్ణయాలు తీసుకునేలా చేయవచ్చు. డేటాబేస్ల తయారీ, యంత్ర ఏనొటేటర్లూ, వ్యక్తులూ చేసే టీకీకరణల (ఏనొటేషన్ల) ప్రాజెక్టులకు నిధులు సమకూర్చుకోవచ్చు. డేటాబేస్లు, ఏనొటేటర్లు రూపొందాక వాటిని ప్రభుత్వ సంస్థల్లో, పాఠశాలల్లో వాడుకునేలా శాసనాలు చేసేలా ప్రేరేపించవచ్చు. పై స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల మధ్య ఏనొటేటర్ల, డేటాబేస్ల తయారీకి ప్రయత్నాలు చేసేలా ఒప్పించవచ్చు.

▶ **భాగస్వామ్యాల పెంపు:** సాంకేతిక కంపెనీలు, ప్రభుత్వేతర లాభాపేక్షలేని సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు ఇవన్నీ భాష కోసం పని చేస్తున్నాయి. కానీ విడి విడిగా ఒకరితో ఒకరికి పరస్పర సమన్వయం లేకుండా. భాషా ప్రేమికులు ఇలాంటి సంస్థలను ఒక చోట చేర్చి వారి మధ్య భాగస్వామ్యాలుండేలా పని చేయవచ్చు.

మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే తెలుగు భాషా సాంకేతిక ఉపకరణాల తయారీ అనేది తెలుగు భాషను ప్రేమించే, తెలుగు భాష కోసం పని చేసే అన్ని సంస్థలు, అందరు వ్యక్తులు కలిసొస్తేనే జరుగుతుంది. అందరూ కలిసి ఉమ్మడిగా పని చేస్తేనే ఏదైనా సాధ్యం. తెలుగు భాషా ప్రేమికులు ఈ పనికి నడుం బిగించి తెలుగుతో పని చేస్తున్న అన్ని సంస్థలను కలిసి, వారందరితో ఉమ్మడిగా పనులు చేయించుకోవాలి. అ

కథా సంపుటాలకు ఆహ్వానం!!

తపన సాహిత్యవేదిక మొదలుపెట్టి 34 యేళ్లు కావస్తున్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఉత్తమ కథల సంపుటాలకు రు.10,000/- సడ్లపల్లె కథాపురస్కారం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

కాబట్టి తెలుగులో అచ్చు వేసిన ఏ ప్రాంతం వారైనా జనవరి 2022 నుండి డిశంబర్ 2023 మధ్యలో ప్రచురించిన కథా సంపుటాలు 4 ప్రతులను మార్చి 31,2024 లోపు కింది చిరునామాకు పంపగలరు.

సడ్లపల్లె చిదంబరరెడ్డి, 21.6.139,
టీచర్స్ కాలనీ
హిందూపురం- 515 211.
సెల్:94400 73636

ప్రసంగ వ్యాసం

గారపాటి
ఉమామహేశ్వరరావు
9866128846

మాతృభాషా మాధ్యమం-ఆర్థిక స్థితిగతులు

నాణ్యమైన చదువులకు మాతృభాషా మాధ్యమంలో విద్యాబోధన కీలకమైన అంశం అని ప్రపంచవ్యాప్తంగా జరిగిన, జరుగుతున్న పరిశోధనలలో తేలిన విషయం. ఇది విద్యార్థుల అభ్యాస ఫలితాలనూ పనితీరునూ మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలలో, జ్ఞానాధారిత అంతరాలను తగ్గిస్తుంది. పిల్లల్లో నేర్చుకొనే సామర్థ్యాన్నీ దాని వేగాన్నీ పెంచడానికి తోడ్పడుతుంది. ముఖ్యంగా, మాతృభాషపై ఆధారపడి విద్య నేర్చుకునేవారందరికీ సమాజంలో పూర్తిగా పాలుపంచుకునేలా మానసిక సామర్థ్యాన్ని ఇస్తుంది. ఇది, కుటుంబం పట్ల, సమాజం పట్ల పరస్పర అవగాహననూ ఆదరణనూ పెంపొందిస్తుంది.

ముందుగా మనలో మాట: ప్రస్తుత రాజకీయాలకూ తెలుగు బాగుపడడానికీ ఎలాంటి సంబంధం లేదని ఎప్పుడో తేలిపోయింది. తెలుగు బాగుపడడం, అనేది ప్రజా సమస్య. ప్రజలముందు ఉన్న సమస్య. ప్రజలే తేల్చుకోవాలి. తెలుగు కావాలా వద్దా అన్నది. రాజకీయనాయకులలో ఏ ఒకరిద్దరో తప్ప అందరూ కాదనుకున్నవారే. ప్రతి ప్రభుత్వమూ, ఆంధ్రా తెలంగాణా అనే తేడా లేకుండారెండూ తెలుగు ప్రాభవాన్ని దిగదోయడానికే పరిశ్రమించాయి. తెలుగు మాధ్యమాన్ని పక్కనబెట్టి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకువచ్చినవే. ఇలా ఒక పాలసీ ఉండాలని ఏ భాషాశాస్త్రవేత్తలతోనూ చర్చించలేదు, ఏ భాషావేత్తల సంఘమూ చెప్పలేదు. మరి ఎట్లా చేశారయ్యా అంటే. రాజకీయం. ఓట్లకోసం ఏ పనైనా చేయగల సత్తా ఉందని నిరూపించుకోగల తెలివితేటలు ఉన్నవే ఈ రాజకీయ పార్టీలు. అవి ప్రజల కోసం, సమ సమాజం కోసం పని చేసే ప్రజాప్రభుత్వాల స్థాపనకోసం పనిచేయటం ఏనాడో మానేశాయి.

ప్రపంచంలో మాతృభాషలలో చదువుకున్న దేశాలే ఆర్థిక, సాంకేతిక ప్రగతిని సాధించాయి అనేది మన రాజకీయ పార్టీలకు తెలియదా? తెలుగు మాధ్యమం ఉంటే తెలుగు సమాజం అభివృద్ధి చెందుతుందని తెలియక పోవటం అమాయకత్వం. ముద్రణా పరిశ్రమ, సినిమా పరిశ్రమ, వందలాది టీవీ ఛానెళ్లు, వేలాది గ్రంథకర్తలూ, రచయితలూ, తెలుగులో బోధించగల సామర్థ్యం ఉన్న లక్షలాది మంది ఉపాధ్యాయులూ, కోట్లాదిమందికి తెలుగులో సేవలు అందించగల అధికారగణం, తెలుగులో తెలుగువారికి ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పగల హైందవ, క్రైస్తవ, ఇస్లాం, బౌద్ధ, జైన ధర్మ ప్రచారకులూ, లక్షలాదిమంది రైతులూ, రైతుకూలీలూ. బడిలో, గుడిలో, మడిలో పనిచేసేవారేగాక వాణిజ్య వ్యాపారరంగాలలో, నిర్మాణ పరిశ్రమ, గనుల తవ్వకం, ఇంకా చిన్నా చితకా వేలాది పరిశ్రమలలో పనిచేస్తున్నవారందరూ తెలుగు నుడిలోనే కదా పనిచేస్తున్నది. మరి ఆ నుడి, చదువులు నేర్పడంలో ఎందుకు పనికిరాదో ఈ రాజకీయ నేతలకు ఎందుకు అర్థం కాదో మనకు అర్థంకాదు.

భాషల ఆర్థికస్థితిగతులు: 2011 వ సంవత్సరపు ఆర్థిక గణాంకాల ఆధారంగా తెలుగు రాష్ట్రాల స్థూల జాతీయ ఉత్పత్తిలో 85 శాతం పైగా తెలుగును వాడుతూ పనిచేయడం ద్వారా వస్తోందని తెలుస్తోంది.

[illegible]

[illegible] 1	[illegible] 2	[illegible] 3	[illegible] 4	[illegible] 5	[illegible] 6	[illegible] 7	[illegible] 8	[illegible]	[illegible]
1	[illegible]	1,46,926 26.07%	6,12,750	3,81,060 60.35%	1,90,560	42,060	28,270 4.47%	95.53	4.47
2	[illegible]	11,764 2.08%	2,86,030	1,72,380 60.26%	64,680	33,440	15,530 4.30%	95.70	4.30
3	[illegible]	1,48,246 26.44%	16,38,410	8,05,490 49.15%	5,03,850	1,79,070	70,480 5.43%	94.57	5.43
4	[illegible]		1,01,420	9,290 9.16%	25,940	46,430	19,760 20.48%	80.52	19.48
5	[illegible]	2,44,633 45.41%	10,95,360	5,14,360 46.99%	3,78,030	1,41,920	60,670 15.77%	85.33	15.77
6	[illegible]		24,04,700	5,74,440 23.89%	8,28,740	7,31,950	2,69,570 11.21%	88.79	11.21
7	[illegible]		2,32,440	76,130 32.74%	94,580	44,400	17,280 07.46%	92.54	07.46
8	[illegible]		11,08,350	2,35,030 21.09%	4,02,910	3,55,840	1,23,770 11.07%	88.93	11.07
9	[illegible]		5,06,250	29,880 5.89%	63,750	1,65,420	2,47,280 48.85%	51.15	48.85
10	[illegible]		27,61,820	7,00,080 25.46%	5,30,540	7,32,920	8,15,280 29.52%	70.48	29.52
	[illegible]	5,63,509	1,07,77,99 0	35,03,040	31,11,560	24,71,450	16,67,880 15.48%	84.52	15.48
	[illegible]	100%	100%	32.50%	28.87%	22.93%	15.48%	84.52	15.48
				84.52% + 05.06(1/3) =				89.67%	10.33%

పైన ఇచ్చిన పట్టికలో క్ర.సం. 9. వ వరుసలో చూపిన ఆర్థిక, వాణిజ్య వ్యాపార రంగాలలో తెలుగు ద్వారా స్థూల రాష్ట్ర ఉత్పత్తికి తోడ్పాటునందిస్తున్నది51.15 శాతంకాగా, 10. వ వరుసలో చూపిన పాలన, న్యాయ, రక్షణ, విద్య, వైద్యరంగాలలో 70.48 శాతం మిగిలిన అన్ని రంగాలలోనూ తెలుగుతోడ్పాటు 80% పైనే. పైన చేసిన చర్చలో మూడవ వర్గంలో చూపిన తెలుగు-తక్కువ రంగాలు ఇవే. వీటిలోనే ఉన్నత చదువులు చదివినవారు ఉండటం గమనించదగినది. ఈ స్థితి

మారాలి. అంటే ఈ రంగాలలో తెలుగు వాడకం పెరిగినప్పుడే తెలుగు విస్తరిస్తుంది.

తెలుగు రాష్ట్రాల స్థూల జాతీయ ఉత్పత్తిలో 85% తెలుగు ద్వారానే వస్తున్నప్పుడు తెలుగులో గాక మరో భాషలో చదువుకోవలసిన అగత్యం ఏమిటి. ఇంగ్లీషు మాధ్యమంలో చదువులు కొందరికే ఉద్యోగావకాశాలు కల్పిస్తై. మనకి కావలసిన ఉద్యోగాలు కోట్లల్లో. ఇన్ని కోట్ల మందికి ఏ దేశం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. కొంచెం తార్కికంగా ఆలోచించండి. ఇంగ్లీషు చదువుకోవద్దు అని అనడంలేదు. కానీ బడి చదువుల భాష అమ్మనుడిలో ఉండాలంటున్నాం.

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో 350- అధికరణం ప్రకారం రాష్ట్రాలు ప్రాథమిక విద్యను మాతృభాషలలో నిర్వహించాలని నిర్దేశిస్తోంది. దీనిని పట్టించుకోక పోవటం ఆయనకు అవమానం జరిగినట్లు కాదా?

కార్పోరేట్, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలన్నింటా మాతృభాషా మాధ్యమంద్వారానే బోధన జరగాలి. ఇంగ్లీషును ఒక భాషా విషయంగా మాత్రమే బోధించాలి. అలా జరిగినప్పుడే అందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. దీనిని సాధించడం కోసం రాజకీయ పార్టీలకూ, కులాలకూ, మతాలకూ, ప్రాంతాలకూ అతీతంగా ప్రజలు అందరూ చైతన్యవంతులై ముందుకు సాగాలి. ప్రభుత్వాలకు తమకు తోచిన విధంగా ప్రజాస్వామ్యయుతంగా నిరసనను తెల్పాలి. అప్పుడే తెలుగు పరిస్థితి బాగుపడుతుంది.

భారతదేశంలో మరి ఏ రాష్ట్రం లోనూ లేనటువంటి అనాలోచిత పోకడ మన రెండు తెలుగు రాష్ట్రాలలోనే కనబడుతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగు మాధ్యమాన్ని తొలగించారు. బోధనా భాషగా తెలుగు లేకపోతే రేపటి తరానికి తెలుగు మిగలదు. తెలుగు లేనపుడు తెలుగువారు ఉండరు. సొంత భాషనే నిలుపుకోలేక, సొంత అస్తిత్వాన్ని పోగొట్టుకొంటున్న తెలుగు జాతి పేరుకే తెలుగుగా మిగిలిపోతుంది. పదికోట్ల మందికి పైగా ఉన్న తెలుగు జాతి తన సొంత భాషలో చదువుకొని బతకలేదనుకోవటం మన రాజకీయ నాయకుల భావ దారిద్ర్యానికి మరో మచ్చుతునక.

ఆధునిక ప్రపంచంలో మేధోశక్తి సంపదకు కొలమానం పేటెంట్ల సంపాదన. పేటెంట్ల సాధనే అభివృద్ధి చెందిన దేశాలకు గుర్తింపు. పేటెంట్ల సాధనకు మాతృభాషలే మూలమని చెప్పాలి. అందుకు ఆధారం ఆధునిక ప్రపంచంలో మేధోసంపత్తికి చిహ్నమైన పేటెంట్లు ఎక్కువగా సంపాదిస్తున్న దేశాలలో దక్షిణ కొరియా, జపాను, అ.సం.రా., చైనా, ఇస్రాయేల్, కెనడా, జెర్మనీ, ఫ్రాన్సు, రష్యా, యూకే ... అంటే మాతృభాషలో పరిశోధనలు చేసే దేశాలే మేధో శక్తి సంపన్నదేశాలు అని తెలుస్తోంది.

తెలుగు వాడుక-విస్తరణ: చాలా భాషలు అనేక సామాజిక, రాజకీయ కారణాలచేత వాటిని వాడవలసిన అన్ని రంగాలలోనూ లేక క్షేత్రాలలోనూ వాడుతుండకపోవచ్చు. ఏదైనా ఒక భాష అన్ని రంగాలలోనూ వాడినప్పుడే విస్తృతంగానూ ఆరోగ్యంతో పరిపుష్టిగానూ ఉన్నట్లు లెక్క. నేటి తెలుగు పరిస్థితి అలా లేదు. తెలుగు బాగా వాడుకలో ఉన్న రంగాలలో ముఖ్యమైనవి ఇవి:

1. కుటుంబ వ్యవస్థలో, దైనందిన కార్యకలాపాలలో, ప్రాథమిక ఆర్థిక రంగాలలో అంటే వ్యవసాయంలో, పశువుల పెంపకంలో, పాడి పరిశ్రమలో, చేపల పెంపకంలో, గనుల తవ్వకం మొదలైనవాటిలోనూ, సాంప్రదాయిక వృత్తులలో అంటే చేనేత, వడ్రంగం, కంసాలి, చర్మకార పరిశ్రమ, వినోదం, గీతపని, రాజకీయాలూ, ఆధ్యాత్మికం మొదలైనవాటిలో విరివిగానే వాడుతున్నాం.

క్ర. సం.	దేశం	పేటెంట్ల సంఖ్య	ప్రతి 1000కి
1	ద.కొరియ	1,35,180	264
2	జపాను	2,01,420	159
3	అ.సం.రా.	3,23,410	097
4	చైనా	7,98,347	055
5	ఇజ్రాయేల్	05,358	055
6	కెనడా	18,125	046
7	జెర్మనీ	25,592	031
8	ఫ్రాన్సు	12,421	019
9	రష్యా	23,315	016
10	యూకే	10,578	015
11	ఇండియా	30,490	002

అత్యధిక పేటెంట్లు సంపాదిస్తున్న దేశాలు (ప్రతి 1000 మందికి పేటెంట్లు) 2022

2. ఆధునిక రంగాలైన వార్తా పత్రికా రంగంలో, ప్రకటనా రంగంలో, ముద్రణా పరిశ్రమలో, చలనచిత్ర రంగంలో, బుల్లితెర ఛానెళ్లలో కొంతవరకూ తెలుగు వాడకం కనిపిస్తోంది. అయితే, తెలుగు-తక్కువ రంగాలలో ముఖ్యమైనవి కొన్ని ఇలా ఉన్నాయి:

3. విద్య, వైద్య, వాణిజ్య, పాలన, అధికారిక, న్యాయ, ఆర్థిక, సాంకేతిక, మొదలైన రంగాలలో వాడుక కొంతవరకో, అసలే లేకుండానో ఉంది.

పైన చెప్పిన మూడవ వర్గంలో ఉన్న రంగాలలో తెలుగు వాడకం చాలా తక్కువ. భాషల ఉనికికేకాక భాషల పుష్టికీ వాటి విస్తరణకూ ఈ రంగాలలో వాడుకే అసలు సిసలైన లక్షణం. తెలుగుని విస్తరించటానికి అన్నింటికంటే ఎక్కువ అవసరమైనది, విద్యారంగంలో మాధ్యమంగా వాడటం. విద్యా మాధ్యమంగా వాడని భాష వాడిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. బడిభాషగా ఎదిగిన భాషకు చావులేదు. తెలుగును బడిభాషగా చదువుకొన్నవారు తెలుగును అన్ని రంగాలలోనూ వాడటానికి ప్రయత్నిస్తారు. దీనివలన తెలుగు విస్తృతమవుతుంది.

కొద్ది మందికి మాత్రమే విదేశీ ఉద్యోగాలను కల్పించే ఇంగ్లీషులో చదువులు కావాలా, అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే తెలుగులో చదువులు కావాలా? మనకంటే తక్కువ జనాభా ఉన్న కొరియా, కొరియన్ భాషలోనే చదువుకొని ప్రపంచంలోనే అత్యున్నత

ఆర్థిక వ్యవస్థను నిర్మించుకొంది. సాంకేతిక ప్రగతి పథంలో ముందుంది. అలాగే జపానూ, డజన్ల కొద్దీ భాషలు ఉన్న చైనా, అలాగే ఎన్నో చిన్నా పెద్ద దేశాలు వారి మాతృభాషలోనే చదువుకొని అభివృద్ధిని సాధించాయి.

ప్రపంచంలో రెండు వందల యాభైకి పైగా దేశాలు ఉన్నా యాభైనాలుగు దేశాల్లోనే ఇంగ్లీషు అధికార భాషగా చదువుల భాషగా ఉంది. కారణం, ఇవన్నీ బ్రిటిష్‌వాడి వలస దేశాలే. పిల్ల చచ్చినా పురిటికంపు పోలేదన్నట్లు స్వాతంత్ర్యం వచ్చి డెబ్భై ఐదు ఏండ్లు గడిచినా భాషా స్వాతంత్ర్యం రాలేదు.

రేపు జరగబోయే ఎన్నికల్లోనైనా భాషా స్వాతంత్ర్యం సాధించాలని కలలు కందాం. కలల్ని నిజం చేద్దాం. దీనికి మొదటి అడుగే ఎన్నికల్లో పాల్గొనే పార్టీల ప్రణాళికలలో తెలుగు భాషకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొనాలి అని ఒత్తిడి తేవాలి. బడిలో తెలుగు, సాగుబడిలో తెలుగు, ఏలుబడిలో తెలుగు ఉండాలి. దీన్ని కోరుకోవడం మన హక్కు. అడిగి సాధించుకోవడం మన బాధ్యత.

తెలుగు భాష గురించి ఎవరు ఏం చేయాలి? ఈ ప్రశ్నకు రాగ ద్వేషాలకు అతీతంగా తార్కిక, వైజ్ఞానిక సైద్ధాంతిక ప్రాతిపదికన సమాధానం చెప్పాలి. తెలుగు అంటే ప్రేమ, అభిమానం, ఇష్టం అనే మాటలు గుడ్డిగా, మౌఢ్యంతో, అమాయకంగా చెప్పేవే. మనని కన్న తల్లి దండ్రుల పట్ల మనకు ప్రేమ ఉండాలంటాం. ప్రేమ అంటే ఇక్కడ అవ్యాజమైన అనురాగం, అభిమానం లేక ఇష్టం అంటారు. అయితే అవి ఉన్నై అనుకుందాం. ఉంటే ఏమౌతుంది. ప్రేమ ఉన్నవారికి దానివలన ఏం తెలుస్తుంది. ప్రేమ ఉందిగానీ తల్లిదండ్రుల పట్ల తన బాధ్యతను మర్చిపోయి ప్రవర్తిస్తే! తల్లిదండ్రులకు ఏం ఒరుగుతుంది. తల్లిదండ్రుల పట్ల ఉండవలసినది బాధ్యత. బాధ్యతను ఎరిగినవారు గానీ ఆ బాధ్యతను గుర్తించిన ప్రభుత్వం గానీ బాధ్యతా రహితంగా ప్రవర్తించినవారిని శిక్షించే వీలుంటుంది. అలానే భాషా సందర్భంలో గూడా ఆలోచించాలి.

పది కోట్లమందిలో ఎవరిని అడిగినా తెలుగంటే ఎంతో ప్రేమ, అభిమానం ఉందని చెప్పనివారు ఎవరు? తెలుగు ఉపాధ్యాయులూ, ఆచార్యులూ, తెలుగు విలేఖరులూ, తెలుగు పత్రికలవారూ, తెలుగు సామాజిక మాధ్యమాలవారూ, తెలుగు రచయితలూ, గ్రంథకర్తలూ, కవులూ కళాకారులూ తెలుగు సినిమావారూ వీరందరికీ తెలుగు పట్ల ప్రేమా అభిమానం అనేవి లేవని చెప్పగలమా? కానీ మనందరికీ తెలుగు పట్ల ఉండవలసిన బాధ్యతే లేదనిపిస్తోంది. తెలుగువారికి తెలుగు మీద ప్రేమ కాదు ఉండవలసినది 'తెలుగుపట్ల బాధ్యత' ఉండాలి. బాధ్యతతో ప్రవర్తించటం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరం. ప్రజాస్వామ్యంలో వ్యక్తులకు ఉన్న హక్కులను గుర్తించి గౌరవిస్తాం. మాతృభాషలో వ్యవహారం ఆ వ్యక్తుల జన్మహక్కు. హక్కుల సాధనే ప్రజాస్వామ్యానికి మూలం.

కానీ, రాజకీయనాయకులకు అధికార సాధనే ముఖ్యం. దానిముందు ప్రజాస్వామ్య విలువలకు చోటులేదు అనేది మనం చూస్తూనే ఉన్నాం. బాధ్యతను గుర్తించి ప్రవర్తించే ప్రజలు తమ భాష పట్ల నిరాదరణ చూపించరు. ప్రేమంటే బాధ్యత అని తెలుసుకోవాలి. ప్రేమించటమంటే బాధ్యతతో చూడటం అని తెలుసుకోవాలి. ఆ రోజున ఏ భాషకూ నష్టం జరుగదు. అప్పుడే అమ్మనుడులు మనుగడలో ఉంటై.

భాష పట్ల బాధ్యతను నిర్వర్తించడంలో భాగంగా తెలుగు మాట్లాడటం, తెలుగు చదవడం, రాయడం మన బాధ్యత. తెలుగులో చదువుకోవడం మన రాజ్యాంగం ప్రసాదించిన హక్కు, దాన్ని నిలుపుకోవడం మన సామాజిక బాధ్యత. తెలుగులో పనిచేయడం అంటే మన వృత్తిని గౌరవించడం. పదికోట్ల మంది గలిగిన సమాజంలో ప్రజలభాష గౌరవ భాజనమైన జీవనాన్ని అందించదంటే, తిండి పెట్టదంటే దానికి బాధ్యులు ఎవరు? ప్రభుత్వాలను నడిపే రాజకీయ నేతలూ అధికారగణం కాదా? ప్రజలభాషలను కాదన్న ప్రభుత్వాలను గద్దె దింప వలసిన బాధ్యత ఆ సమాజానిదే.

తెలుగులో చదువుకుంటే విదేశీ ఉద్యోగాలు రావు, ఇంగ్లీషులో చదువుకుంటే విదేశీ ఉద్యోగాలు వస్తాయి అనేది నిజం కాదు. అదే నిజమైతే బ్రిటన్, కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లో నిరుద్యోగులు ఎందుకు ఉన్నారు. ఇంకా చెప్పాలంటే, మన భారతీయులు చేసే విదేశీ ఉద్యోగాలలో సగం కంటే ఎక్కువగా ఆంగ్లం ఆ దేశభాష కాని దేశాలలోనే ఉన్నై. మనం మనకు బాగా వచ్చిన భాషలో కొత్త విషయాలను నేర్చుకుంటాం. కొత్త విషయాలను నేర్చుకోవడానికి మళ్ళీ మరో భాషను నేర్చుకోవడంలో సమయమూ, డబ్బు రెండూ వృథా అవుతై. విషయం బాగా ఒంటపట్టాలంటే భాష బాగా తెలిసివుండాలి. తెలియని భాషలో నేర్చుకొనే విధానంతో విషయగ్రహణం తగ్గుతుంది. భాషలో వ్యక్తపరచడం రాక పరీక్షలకోసం బట్టీపట్టి రాయడం అలవాటు అవుతుంది. ఈ అలవాటుతో విషయసేకరణా, సృజనాత్మకతా దెబ్బతింటుంది. మన దేశంలో, ప్రతి ఏటా 3.50 కోట్లమందికి పైగా గ్రాడ్యుయేట్లు తయారవుతున్నా విషయ పరిజ్ఞానం ఉన్నవారి శాతం చాలా తక్కువ. అందువలననే భారతదేశం పేటెంట్ల సంపాదనలో అతిచిన్న దేశాలైన దక్షిణ కొరియా, జపాన్, బ్రిటన్, కంటే ఎంతో వెనుకబడి ఉన్నాం. కారణం, మన ఆంగ్ల మాధ్యమంలో చదువులే.

ఏకభాషావాదం భాషా ఫాసిజమే: తెలుగు మాధ్యమాన్ని పక్కన బెట్టి, ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయటం అనేది ఏకభాషావాదమే. ఏకభాషావాదం, అనాదిగా పలు మాతృభాషలు ఉన్న మనదేశానికి ముమ్మాటికీ చెరుపు చేసేదే. పలుభాషలు ఉన్న దేశాల్లో ఒకే భాష ఉండాలని వాదించే ఏకభాషావాదం చెడ్డ విషయమే. ఉదాహరణకు, భారతదేశం చరిత్ర ఎరుగని కాలంనుంచీ పలుభాషలను మాట్లాడే పలు జనజాతులు ఉన్న దేశం. ఇక్కడ మాట్లాడే భాషలు చిన్నాచితకా ఏమీ కాదు. చాలా భాషలు కోట్లాది జనం మాట్లాడే భాషలు. ఈ జనజాతులకు ప్రత్యేకమైన భాషలూ, వాటి పునాదులపై ఆధారపడిన వేల ఏండ్ల సాహిత్యం, సంస్కృతి, తమ సొంతమైన రాజకీయ, భౌగోళిక, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక స్థితిగతులూ ఉన్నై. ఇలాంటి ఎన్నో జనజాతులు తామందరం భారతీయులమనే భావనకింద వేల ఏండ్లుగా జీవనం సాగిస్తున్నారు. అంతమాత్రాన వీరందరూ తమ తమ జాతుల అస్తిత్వాన్నీ తమ భాషా సంస్కృతుల ఉనికినీ వదులుకోవడానికి సిద్ధంగా లేరు. ఏక భాష-ఏక దేశం అనే వాదన మన దేశంపై దండెత్తి వచ్చి మన దేశ సంపత్తినీ మన స్వరాజ్యాన్నీ దోచుకొని మన స్వాతంత్ర్యాన్ని హరించిన విదేశీయుల దౌర్జన్యం కంటే తక్కువేమీ కాదు. ఏక భాష-ఏక దేశం అనే వాదన భయంకరమైనది.

ఆ ఆలోచనే అప్రజాస్వామికమైనది. పైపెచ్చు అది గతకాలపు రాచరిక, ఫ్యూడల్, భూస్వామ్య సంస్కృతి నుంచీ పుట్టిన ఆలోచనా విధానం. చివరిగా, భారత రాజ్యాంగం భారతీయ జన జాతుల భాషా సంస్కృతుల భద్రతకు అనేక విధాలుగా రక్షణ సౌకర్యాలను ప్రత్యేకంగా పేర్కొంటోంది. ఏక భాషావాదం భారత రాజ్యాంగం కల్పించిన భాషా హక్కులకు వ్యతిరేకం, అది భాషా హక్కులను హరించి వేసే వాదం.

విజ్ఞాన శాస్త్రాలూఇంజినీరింగ్, వైద్య విద్యలు తెలుగు మాధ్యమంలో బోధన: ఇంజనీరింగ్, వైజ్ఞానిక,వైద్య విద్యలు తెలుగు మాధ్యమంలో బోధించటం వల్ల వచ్చే నష్టాలు ఏమీ ఉండవు. కానీ బోధించక పోవటం వల్ల ఎన్నో నష్టాలు ఉన్నై. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ఆంగ్లేతర ఐరోపీయేతర భాషలలో సాంకేతిక, వైజ్ఞానిక,వైద్య విద్యలు బోధిస్తున్నారు. ఉదాహరణకు, కొరెయను, జాపనీసు, చైనీస్, త్యెర్క్యు లేక టర్కిష్, మొ. ప్రధానంగా మన చదువులు మన ప్రయోజనం కోసమేగానీ ఇతర దేశాలవారికోసమో లేక ఇతర దేశాల్లో కొందరికి ఉద్యోగాలు వస్తాయనో కాదుగదా!? మన చదువులు మన భాషలలో ఉంటే చదువులు సహజంగా ఉంటై, సులువుగా నేర్పటం, తేలికగా అర్థంకావడం జరుగుతుంది. అయితే, తెలుగులో మాత్రమే ఉండాలని కాదు. తెలుగులోనూ ఉండవలసిన అవసరం ఉంది.

ఇంగ్లీషు మాధ్యమం పుణ్యమా అని విద్య అనేది ఉద్యోగం కోసమేనని ఈరోజు రూఢిపడింది గానీ విద్య విషయ పరిజ్ఞానం కోసమే. దానిని అవసరానికి వాడుకోవాలి. భాషతో దాన్ని కొందరికే పరిమితం చేయకూడదు.ఇంజినీరింగ్, వైద్య విద్యలు తెలుగులో ఉంటే ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నై.ఇంజినీరింగ్, వైద్య విద్యలో పుస్తకాలు సొంతంగా తెలుగులో రాసిగానీ అనువదించి గానీ మన ఆచార్యులు తయారు చేయవలసి వస్తుంది. వివిధ విషయాల్లో వందలాది గ్రంథాలను ప్రచురించవలసివస్తుంది. దీనివలన ఉపాధి ఉద్యోగావకాశాలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతాయి. ఇప్పటిదాకా లక్షల కోట్ల రూపాయల విదేశీ మారకం చెల్లించి దిగుమతి చేసుకొంటున్న ఇంగ్లీషు పుస్తకాల అవసరం తగ్గుతుంది. విదేశీ మారకం ఆదాఅవుతుంది.

ఇంజినీరింగ్ విద్యలో. తెలుగూ తదితర భారతీయ భాషలలో పుస్తకాలను అందించటానికి ఇప్పటికే విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం, కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖలు కొన్ని కార్యక్రమాలను చేపట్టాయి. ఎంపిక చేసిన అనువాదకులతో అనువదించడమూ, వీటిని ఆధారంగా చేసుకొని యంత్రానువాద వ్యవస్థలను తయారు చేసి వాటిద్వారా అనువదించడమూ. ఇప్పటికే ఈ విషయంలో కొంత పని జరిగింది. నాలుగైదేండ్లలో సాంకేతిక విద్యావనరులన్నీ యంత్రానువాద వ్యవస్థలతో ఎవరికి వారు కోరుకున్నట్లుగా అనువదించుకోటానికి వీలవుతుంది.

అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నియంత్రణ: అంతర్జాతీయ ఆర్థిక సంఘాలు, ప్రవర్తనలో మునుపటి ముతక, మొరటు, మోటు అనాగరిక విధానాలను ఏ మాత్రం కనపడనీయకుండా ఆధునిక నియంత్రణా పద్ధతులను అమలు చేస్తున్నారు. వాటి రూపమే అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monetary Fund) ప్రపంచ బ్యాంకు (World Bank) మొదలైన ప్రపంచ ఆర్థిక సంస్థల నియంత్రణలో వివిధ దేశాల శ్రామిక జనం, తదితర ఉద్యోగులు తమకు తెలియకుండానే ఊడిగం చేస్తున్నారు. ఇది ఒక రకంగా పాశ్చాత్య దేశాలు ప్రత్యేకంగా ఆంగ్ల భాషాధారిత అంతర్జాతీయ సామ్రాజ్యవాదానికి పురుడు పోస్తున్నాయి.

గత వలసవాదానికి ప్రత్యామ్నాయంగానే నేడు ఇంగ్లీషు భాషను ప్రపంచవ్యాప్తంగా అమలుచేసే ధోరణిలో పైన చెప్పిన సంస్థలూ దేశాలూ ప్రతి ఏటా 2 లక్షల కోట్ల వ్యాపారం చేస్తూ 2030కి దీన్ని ఆరు లక్షల కోట్ల ఆంగ్లభాషా వ్యాపారాభివృద్ధికి తీసుకెళ్ళాలనుకొంటున్నాయంటే, దీనివలన లాభపడేది ఇంగ్లీషు వచ్చిన దేశాలే. ఇతర దేశాల భాషా సంస్కృతులను అణచివేతా తద్వారా వారిపై ఆర్థిక నియంత్రణను అమలు పరచడం నేటి ప్రభుత్వాల వ్యాపార ధోరణికి నిదర్శనం.

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన భాష: ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన భాషమాతృభాష అంటాను. ఐతే భాషకు శక్తి వాడుక ద్వారా వస్తుంది. భాషను వాడవలసిన ప్రతిరంగంలోనూ వాడినప్పుడే సంపూర్ణ శక్తివంతం అవుతుంది. వాడుక రంగాలలో అత్యంత ప్రభావశీలమైనది విద్యారంగం. విద్యారంగంలో అన్ని స్థాయిలలో భాషను వాడినప్పుడు అది తప్పకుండా శక్తివంతమూ సర్వజనామోదమూ పొందటం జరుగుతుంది. అంటే ఏ భాషలో ఐతే మనం చదువుకున్నామో ఆ భాషతోనే అన్ని రంగాలలోనూ పని చేయడానికి ప్రయత్నిస్తాం. అందుకే తెలుగు మాధ్యమంలో బోధనను తొలగిస్తే తెలుగును తొలగించినట్లే. అందుకే పాఠశాల చదువులలో మాతృభాషా మాధ్యమం తప్పనిసరి చేయాలి. దీనిని ఎవరూ ఉపేక్షించకూడదు.అమ్మనుడులతో ఆర్థిక సామాజిక సమానత్వం కోసం ఈ కింది పుస్తకాలను చదవండి:

తెలుగు రాష్ట్రాలలో భాషా సంక్షోభం. 2017. గారపాటి ఉమామహేశ్వరరావు. తెలుగు జాతి ట్రస్టు. విజయవాడ, ఆంధ్రప్రదేశ్. ఫో. 9848016136, 9866128846

అమ్మనుడిని అటకెక్కిస్తారా! సరసి కార్టూన్లు. 2022. తెలుగు జాతి ట్రస్టు. విజయవాడ, ఆంధ్రప్రదేశ్. ఫో. 9848016136, 9866128846

అమ్మనుడి సంపాదకీయాల సమాహారం. 2023. సామల రమేష్ బాబు. తెలుగు జాతి ట్రస్టు. విజయవాడ, ఆంధ్రప్రదేశ్. ఫో. 9848016136, 9866128846

అమ్మనుడి, మాసపత్రికకు చందదారులు కండి. ISSN 2582-8738. యూజీసి గుర్తింపు పొందిన పత్రిక.

అమ్మనుడిఃహోమ్ చూడండి, https://ammanudi.org/

ఫిబ్రవరి 10,11 తేదీలలో విశాఖపట్టణంలో జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రజతోత్సవ సభలో తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు ప్రసంగం,

పరిశోధనా పత్రం

బత్తుల అశోక్ కుమార్
9490194780

మాతృభాషలో విద్యాబోధన అవసరం - మన తక్షణ కర్తవ్యం

అమ్మానాన్నల సాటి అనురాగమందించి, మమకారమందించేది మాతృభాష. ప్రతి వ్యక్తికి మూలం తల్లిదండ్రులే. అలాగే భావ వ్యక్తీకరణకు మూలం కూడా మాతృభాషే. కానీ నేటి మన వ్యవస్థలో, ఆధునిక పోకడల నేపథ్యంలో వ్యష్టి జీవితాలు ప్రబలంగా ప్రబలుతున్నాయి. సమిష్టి వ్యవస్థ మూలాలు చెదిరిపోతున్నాయి. అదే పరిస్థితుల్లో మన మాతృభాషా మూలాలు కూడా చెదురుతున్నాయన్నది అక్షరసత్యం.

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్న ఆర్యోక్తులతో పాటు నేడు మాతృభాషోభవ అని భాషపై మమకారాన్ని వల్లెవేయించక తప్పనిసరి పరిస్థితి నెలకొంది. క్రమక్రమంగా విద్యార్థుల్లో ర్యాంకుల స్థాయి పెరుగుతోందే తప్ప సమతుల వికాసం జరగలేదన్నది విద్యావేత్తల భావన. “మాతృభాషా తృణీకారం, మాతృదేవీ తిరస్కారం” అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాతృభాష అమ్మపాలవంటిది, పరభాష పోతపాలవంటిదని ఏనాడో సెలవిచ్చారు.

భారతదేశంలో 1652 మాతృభాషలున్నాయి. వీటిలో షెడ్యూల్ భాషలూ, షెడ్యూల్‌కాని భాషలు, ప్రాంతీయ భాషలు, ప్రధాన భాషలు, అల్ప సంఖ్యాకభాషలు, ఆదిమతెగల భాషలు ఇలా అనేక వర్గీకరణలున్నాయి. స్వాతంత్ర్యానంతరం చాలా భాషలు ప్రత్యేక గుర్తింపును కోరుతూ ఉద్యమాలు చేశాయి. అందులో భాగంగానే ఆంధ్రరాష్ట్రం ప్రత్యేక భాషా ప్రాతిపదికన ఏర్పడిన మొదటి రాష్ట్రం. 1970 సం.కి పూర్వం మన దేశంలో పాఠశాల స్థాయిల్లో 47 ప్రాంతీయ భాషామాధ్యమాల్లో విద్యాబోధన జరిగేదని, అది 1995 ప్రాంతానికి 18 భాషలకు పడిపోయిందని జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ నిర్వహించిన “అఖిల భారత విద్యా సర్వే”లో తేలిన విషయం.

1999 నవంబర్ 11న నిర్వహించినఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ప్రపంచ భాషల మధ్య ఐక్యత సాధించాలని, ఒకరి సంప్రదాయాలను మరొకరు, ఒక దేశ భాషా విశేషాలను ఇతర దేశస్థులు గుర్తించాలని తీర్మానించింది. ఇందుకు ఫిబ్రవరి 21వ తేదిని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకోవాలని సూచించింది. 2000 సం? నుంచి ప్రతిఏటా ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం జరుపుకుంటున్నాం. మనదేశ పరిస్థితి వచ్చేసరికి భాషా, సాంస్కృతిక విషయాల్లో భిన్నత్వాలున్నాయి. కానీ మనదేశంలో వున్న భాషలు ఒకదానిపై ఒకటి కొద్దిమేర ప్రభావం చూపుతున్నప్పటికీ, 200 సం.ల ఆంగ్లేయుల పాలనలో వున్న మనం, వారి భాషను మాత్రం నేటికి ఆదరిస్తూనే వున్నాము. ఇందుకు కారణం అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో ఆంగ్లవిద్యను అభ్యసిస్తేనే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆనాటి పాలకులు బాహాటంగా ప్రకటించారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇప్పటికి 75 సంవత్సరాలు గడిచినా, మనదేశ పాలకులు కూడా ఆంగ్లేయుల మూసధోరణులనే అవలంబిస్తుండటం విచారకరం. తద్వారా స్వదేశీ భాషలు నేటికీ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

మాతృభాషలో విద్యాబోధన నేటి తరానికి చాలా అవసరం. ప్రతి వ్యక్తి తన మాతృభాషలో సాధించినంత నైపుణ్యం మరే ఇతర భాషల్లోనూ సాధించలేరని ప్రముఖులు ఎందరో పేర్కొన్నారు. భారతీయ విద్యావ్యవస్థలో బ్రిటీష్ ప్రభుత్వం ఆంగ్లేయ విద్యావిధానాన్ని అవలంబించనంతవరకు మనం భారతీయులపై ఆధిపత్యం చెలాయించలేమని భారతదేశ విద్యావ్యవస్థలో ఆంగ్లాన్ని ప్రవేశపెట్టిన లార్డ్ మెకాలే బ్రిటీష్ పార్లమెంట్‌లో చేసినట్లుగా చెప్పబడుతున్న ఈ మాటలు “I have traveled across the length and breadth of India and I have not seen one person who is a beggar, who is a thief. Such wealth I have seen in this country, such high moral values, people of such calibre, that I do not think we would ever conquer this country, unless we break the very backbone of this nation, which is her spiritual and cultural heritage, and, therefore, I propose that we replace her old and ancient education system, her culture, for if the Indians think that all that is foreign and English is good and greater than their own, they will lose their self-esteem, their native self-culture and they will become what we want them, a truly dominated nation” మనం నేడు ఆంగ్లభాషా వ్యామోహంపై అంతులేని ఆప్యాయతను చూస్తే నిజమేనని చెప్పక తప్పదు.

భారతీయ ప్రఖ్యాత తత్త్వవేత్త, మనదేశ మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు మాతృభాష ప్రాధాన్యాన్ని నొక్కి చెప్పారు. రాధకృష్ణ పండితులు ఇంగ్లీష్ మాధ్యమాన్ని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా ఆపేసి, స్థానిక భాషలను మాధ్యమంగా చేసే చదువు చెప్పాలని అన్నారు. మనం ఆ మహాపండితుని మాటను పెడచెవిన పెట్టాం. భారతీయ భాషలలో సాంకేతిక విద్య సాధ్యం కాదనే ఆలోచన ఏదో మన పెద్దలను ప్రక్కదారి పట్టించింది. చైనా, జపాన్ దేశాలు వారి మాతృభాషలోనే సాంకేతికంగా అనితర సాధ్యంగా ఎదిగిన వైనాన్ని గుర్తించలేకపోయాం. పైగా అమ్మభాష వస్తే ఆంగ్లం రాకుండా పోతుందనే అపోహను పెంచుకున్నాం. ఈ లోపాలను మనం సరిదిద్దుకొనే దిశలో సమగ్రమైన చర్చ జరగాలి.

మాతృభాషలో విద్యార్థుల్లో విషయజ్ఞానం పెంపొందుతుందనేది ప్రయోగాత్మకంగా నిరూపితమైనది. ఆంధ్రప్రదేశ్‌లో అధికశాతం మంది ప్రజల మాతృభాష తెలుగు. తెలుగు సంస్కృతికి మూడు వేల సంవత్సరాల చరిత్ర, తెలుగు సాహిత్యానికి వెయ్యేళ్ళ ఘన చరిత్ర వుంది. తెలుగుభాషా వికాసం ఆది నుంచి

మసకబారుతూనే వచ్చింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో తెలుగు అధికార భాషగా, రెండవ అధికార భాషగా ఉర్దూ భాషలు ఉన్నాయి. ప్రాథమిక విద్యాస్థాయి నుంచి పదవ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరి చేశాయి. అయితే తెలుగు మాధ్యమంలో మాత్రం పాఠశాలలు తక్కువగా వుండటం గమనార్హం. రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను బేరీజు వేస్తే ఆంగ్లమాధ్యమం పాఠశాలలే ఎక్కువగా వున్నాయి. తెలుగుభాష ప్రధాన అధికార భాషగా వున్న రెండు తెలుగు రాష్ట్రాల్లోనే ఈ పరిస్థితులు వుంటే, ఇక ఇతర తెలుగేతర రాష్ట్రాల్లో తెలుగు భాషలో బోధన ఏ విధంగా జరుగుతుందో చెప్పనక్కర్లేదు.

తెలుగు భాషా బోధన గురించి, దాని ప్రాధాన్యాన్ని గురించి ఎంతో విరివిగా ప్రచారం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏదో ఉబుసుపోక భాషా బోధన చేయడం కాకుండా దానికి ప్రత్యేక మైన ప్రణాళికలను రచించి, వాటిని పటిష్టంగా అమలు పరచాలి. భాషా బోధన గురించి డా. బి. సరోజన గారి అభిప్రాయాన్ని వారి మాటల్లోనే పరిశీలిద్దాం. "మనం భాషా బోధనాంశాల్లో పరిశీలించినట్లయితే విజ్ఞానం, సాహిత్యం, సంస్కృతి అన్నవి మాతృభాష. అయిన తెలుగు ద్వారా విద్యార్థులకు అందించవలసి ఉంది. బోధన–శిక్షణ–వ్యాప్తి అనే త్రివిధ పద్ధతులు వీటి కనుకూలములు. అవి విద్యార్థుల జ్ఞాన, ఇచ్ఛ, క్రియ, కృత్యాత్మకమైన మనస్సును, జ్ఞానాత్మక, భావావేశ, మానసిక చలనాత్మక రంగాలకు విస్తరించి, విజ్ఞాన సాహిత్య, సంస్కృతులనందిస్తాయని, విద్యార్థుల వ్యక్తిత్వ సమగ్ర వికాసానికి తోడ్పడి సర్వాంగ సంపూర్ణమైన మూర్తిమత్వం కలవారిగా వారిని తీర్చిదిద్దుతాయని విద్యావేత్తల ప్రగాఢ విశ్వాసం. కాబట్టి భాషోపాధ్యాయుడు విద్యార్థులను సాధారణ భాష (ordinary Expression) నుడికారపు భాష (Idiomatic Expression) , సాహిత్యభాష(Liteary Expression అనే త్రివిధ భాషాస్వరూప స్వభావాలను గురించి సమగ్రంగా బోధించాలి. (తెలుగు వాచకాల రూపకల్పన – మార్గదర్శక సూత్రాలు (వ్యాసం), *ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక – 2012, పుట 273)*

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాషలో విద్యాబోధన చాలా వెనుకబడింది. తెలుగుభాషలో విద్యాబోధన జరుగుతున్నా సరైన స్థాయిలో భాషా బోధన జరగడం లేదనేది నిర్వివాదాంశం. ఆంగ్ల మాధ్యమం ప్రభావంతో తెలుగు మాధ్యమంలో పిల్లల విద్య కుంటుపడింది. అధికశాతం మంది తమ పిల్లలను ఆంగ్లమాధ్యమంలో చేర్పిస్తున్నారు. అయితే మాతృభాషలో వారికి లభించాల్సిన విద్యను బలవంతంగా ఆంగ్లమాధ్యమంలో అందిస్తున్నారు. తద్వారా పిల్లల్లో గ్రహణశక్తి పూర్తిగా నశిస్తోంది. పేరుకే తరగతుల పెంపు జరుగుతున్నా, వారికి సమగ్రమైన జ్ఞానం మాత్రం అందడం లేదు. ఆంగ్ల మాధ్యమం ప్రభావం వల్ల చాలా మంది పిల్లలకు తెలుగు వాచకాలను చదవడం ఎంతమాత్రం రావడం లేదు. దీనిపై తల్లిదండ్రులు కూడా పెద్దగా ఆసక్తి చూపకపోవడం మరీ దారుణం. ఆంగ్లమాధ్యమంలో చదువుతున్న తమ పిల్లలు తెలుగువాచకం చదవడం రాకపోయినా పెద్దగా స్పందించడం లేదు. ఆ తెలుగే కదా? ఏముంది? ఏదోఒకటి రాస్తారులే అనే నిర్లక్ష్యధోరణి తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది.

ఈ నిర్లక్ష్య ధోరణిని అలాగే వదిలివేయకుండా మనం మాట్లాడే మాతృభాషను పరిరక్షించుకోవడంలో మనవంతుగా చేయాల్సిన ప్రయత్నం ఎంతో ఉంది. అందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఈ రకమైన ప్రాధాన్యాన్ని గురించి "మాతృభాషలో జ్ఞాన సముపార్జన, పాలనా నిర్వహణ అనేవి ప్రజాస్వామ్యంలో మన జన్మహక్కు. తెలుగులో మాట్లాడాలనే తపన ఉండాలి. తెలుగులో విద్యా విజ్ఞానాలతోబాటు విలువలనూ ఆపాదించి, వినయాన్ని పెంపొందించడమే భాష. తెలుగు భాషలో సాంకేతిక విజ్ఞానానికీ, భాషాశాస్త్రానికి సంబంధించిన పుస్తకాలు గానీ, వ్యవసాయ, వైద్య, విజ్ఞాన శాస్త్రాలకి సంబంధించిన పుస్తకాలు గానీ చాలా తక్కువ. నేటి సమాజంలో, ప్రసార మాధ్యమాల్లో, బోధనలో, పాలనలో, శాస్త్ర రచనల్లో తెలుగు వినియోగం పెరిగినా, అందులో అధికభాగం ఇంగ్లీషు ప్రభావమే ఎక్కువ. మాట్లాడే తెలుగులో, వ్రాస్తున్న తెలుగులో తెలుగు తగ్గిపోవడానికి టెక్నాలజీ కారణం కాదు. సమాచార సాంకేతిక విజ్ఞానం అటు అభివృద్ధి పాత్రను, ఇటు సాంఘిక పాత్రను పోషిస్తోంది" అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు డా. వి.వి. వెంకటరమణగారు. (తెలుగులో శాస్త్ర సాంకేతిక అంశాల అనువాదాలు (వ్యాసం), *ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక – 2012, పుట 255)*

అటు మాతృభాషలో విద్యాబోధన అందక, ఆంగ్లమాధ్యమం పూర్తిగా అర్థంకాక విద్యార్థుల భవిష్యత్ త్రిశంకు స్వర్గంలోకి నెట్టినట్లయింది. నేడు నగరాల్లో ఆంగ్లమాధ్యమం అభ్యసిస్తున్న చాలా మంది పిల్లలు ఆంగ్లమాధ్యమంలోని తమ పాఠ్యపుస్తకాలలో వున్న పాఠ్యాంశాలని కనీసం చదవలేకపోతున్నారని ఒక సర్వేలో తేలిన అంశం. మాతృభాషలో తనకు నచ్చిన భావవ్యక్తీకరణను, తన ఆవేదనను, భావావేశాన్ని విద్యార్థి వ్యక్తం చేయవచ్చని శ్రీకాకుళం జిల్లాకు చెందిన శ్రీఛాయరాజ్ అనే కవి ''బెంగళూరు తెలుగుతేజం మాసపత్రిక''లో రాసిన 'మాతృభాష మాధుర్యం' అనే కవితను చూస్తే అది నిజమనిపించక మానదు. దైనందిన జీవితంలో మనకు అలవాటైన ఇంగ్లీష్ పదాలకు బదులు తెలుగు పదాలనే వాడాలని, భిన్న భావాల్ని తెలుగులోనే అభివ్యక్తీకరించాలని చెప్పిన కవితను గమనించండి.

"పాలు కావాలి మిల్కు వద్దు
అన్నం కావాలి రైసు వద్దు
పాలన్నమిచ్చే ప్రేమకావాలి
నీ తిట్లు నీ దీవెనలు నాకు అర్థం కావాలమ్మా
స్టడీస్‌కెళ్ళను చదవుకుంటాను
ఆడతాను పాడతాను
గంపెడు తెలుగక్షరాల సంపదలను నీ ఒడిలో
పోస్తాను
తెలుగులోనే నాట్లు వేస్తాను కోత కోస్తాను
మాతృభాషలోనే గ్రహాలతో మాట్లాడతాను
నా ఆగ్రహం నా ఆవేశం శత్రువుకు అర్థం కావాలి
నా ప్రేమ నా అభిమానం మిత్రులకు అర్థం కావాలి
నా శ్రమ నాశక్తి నా భాషలోనే వ్యక్తం కావాలి
పుట్టుక దగ్గర, చావు దగ్గర పరభాషలో నవ్వలేను ఏడ్వలేను"

....

"అమ్మ నీ భాష కావాలి నిప్పులు చెరగటానికి
చెమటను జల్లెడపట్టి సంపదలను తీయటానికి
తెలుగు పౌరుషాగ్నిని రాజెయ్యడానికి
మాతృభాష కావాలి"

(తెలుగుతేజం మాసపత్రిక, డిశెంబరు 2009, శ్రీఛాయరాజ్ (కవిత), పుట 22)

మాతృభాషలో బోధన ఉద్దేశ్యాలు – ప్రయోజనాలు :


మాతృభాషలో బోధన విద్యార్థుల సర్వోన్నత వికాసానికి దోహదం చేస్తుంది. మాతృభాషను అభ్యసించిన విద్యార్థులు తమ భావగ్రహణ, భావవ్యక్తీకరణ సామర్థ్యాలను చక్కదిద్దుకోగలుగుతారు.

- భావవ్యక్తీకరణ, భావగ్రహణశక్తులు అభివృద్ధి చెందుతాయి.
- ఆలోచనాశక్తులు పెంపొందుతాయి
- భాష ద్వారా సమాజం సంస్కృతి, సంప్రదాయాలు పరిచయమవుతాయి.
- లోకజ్ఞత ఇనుమడిస్తుంది.
- సృజనాత్మక శక్తులు ఎదుగుతాయి.
- ఆనందానుభూతి, రసానుభూతి పెంపొందుతాయి.
- భాషాభిరుచి, కళాభిరుచులు పెంపొందుతాయి.
- సముచిత మనోవైఖరులు రూపొందుతాయి.
- సహృదయత్వం ప్రాప్తిస్తుంది.
- ప్రపంచశాంతికి బీజావాపనం జరుగుతుంది.
- జాతీయతా దృక్పథం పెంపొందుతుంది.
- సంపూర్ణ మూర్తిమత్వ వికాసం జరుగుతుంది.

పాఠశాలలో ఉపాధ్యాయుడు పిల్లలకు మాతృభాషలో బోధన చేయడానికి ప్రభుత్వం కొన్ని లక్ష్యాలను నిర్దేశించి, వాటి ప్రయోజనాలను సైతం వెల్లడి చేసింది. అయితే దాన్ని ఆచరణలో మాత్రం సాధించినట్లు కనబడదు. నేడు పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెబుతున్న ఎంతమంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ పిల్లల్ని మాతృభాషలో, మాధ్యమంలో చదివిస్తున్నారన్నది ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ఉపాధ్యాయ శిక్షణలో పిల్లలకి మాతృభాషపై మమకారం కలగడానికి, దాని ప్రయోజనాలు పిల్లలకు అందడానికి నిర్దేశించినవి నిత్యజీవితంలో అన్వయం చేస్తే తప్పకుండా మాతృభాష మనుగడ సాగిస్తుంది.

ఆధార గ్రంథాలు :

1. నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక
2. డా॥ సాంబమూర్తి, డి (1995) తెలుగు బోధనా పద్ధతులు – ఎన్.కె. పబ్లికేషన్స్, హైదరాబాదు
3. డా॥ బాలిరెడ్డి, వడ్డి (1997), తెలుగు భాషా బోధనా ప్రకాశిక – స్వీయ ప్రచురణ, గిద్దలూరు
4. వాఙ్మయి (సంచిక 11, సంపుటి 3)– శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
5. డా॥ అశోక్ కుమార్, బత్తల (2015), బెంగళూరు తెలుగుతేజం మాసపత్రిక, సమగ్ర సాహిత్య పరిశీలన (అముద్రిత పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథం) శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురము.
6. http://thefridaytimes.com/13-jul-2018/the-infamous-macaulay-skpeech-that-never-was



కె. ధనశ్రీ

చారిత్రక కథలు–కథాపాత్రల విశ్లేషణ

చరిత్ర అంటే గత అనుభవాల వ్యక్తుల సంఘటనల పరంపరయే చరిత్ర. గత చరిత్రలో జరిగిన ముఖ్య సన్నివేశాలను, వీరుల సాహసాలను ఆధారంగా చేసుకొని కొంతమంది కథలు అల్లారు. వాస్తవిక విషయాలకు కొన్ని కల్పనలను జోడించి మలచబడిన కథలు ఇవి. వాటిలో కల్పన ఉన్నా ప్రధానంగా చరిత్రలో జరిగిన ప్రసిద్ధమైన సంఘటనల ద్వారా అల్లబడిన కథలు కనుక వాటిని 'చారిత్రక కథలు' అని పిలుస్తారు. మొత్తం మీద ఈ కథలు సమాజానికి నీతిని బోధిస్తాయి. ఉదాహరణకు కొన్ని కథలను ఈ వ్యాసంలో గమనించవచ్చు.

"మూర్ఖపు పండితుడు" అనే కథలో శ్రీ కృష్ణదేవరాయలు దగ్గరకు విద్యాసాగరుడు అనే పండితుడు వస్తాడు. దేవుడు లేడనీ, ఉంటే కనిపించాలనీ రాజుతో వాదిస్తాడు. ఒకరోజు విద్యాసాగరుడు భార్య కడుపునొప్పితో బాధపడుతుంది. అపుడు రాజు వైద్యునితో నొప్పి ఉంటే కంటికి కనిపించాలి కదా అని విద్యాసాగరుని అడుగుతాడు. అపుడు తన తప్పు తెలుసుకొని రాజును క్షమించమని అడుగుతాడు. (1) నొప్పి, బాధ, దేవుడు అనేవి కంటికి కనిపించవు. వీటిని ప్రతి వ్యక్తి స్వయంగా అనుభవం ద్వారా తెలుసుకోవాలి. ఈ విషయం గ్రహించని కొంతమంది ఈ కథలోని పండితుడులాగా మూర్ఖంగా వాదులాడతూ ఉంటారు. నొప్పి అంటే మన దేహాన్ని ఎవరు అయినా గిల్లినపుడు మనకు నొప్పి వస్తుంది. బాధ అంటే మనకు దగ్గర అయిన వ్యక్తులుగానీ, మన అమ్మ, నాన్న బాగా తిట్టినపుడు మనసుకు బాధ కలిగినప్పుడు మన కళ్ళలో నుంచి నీళ్ళు వస్తాయి. దీనినే బాధ అంటారు. దేవుడుకు ఒక రూపం స్థిరంగా ఉండదు. ఎవరు ఏ రూపంలో కోరితే ఆ రూపంలో కనిపిస్తాడు. ఏ పేరుతో పిలిస్తే ఆపేరుతో పలుకుతాడు. ఆనాథలకు అండగా ఉంటాడు. దేవుడిని నమ్ముకొని గొప్ప కార్యాలు సాధించినవారు చరిత్రలో చాలా మంది ఉన్నారు. ప్రహ్లాదుడు భక్తకన్నప్ప మొదలైనవారు. వీరి చరిత్ర ఒకసారి చదివితే దేవుడు లేడు అనే వారికి దేవుడు ఉన్నాడని అర్థమవుతుంది. చారిత్రక అంశాలను చదవకపోవడం వలన పండితుడు దేవుడు లేడని వాదించాడు. ఇలాంటి వ్యక్తులు నేటి సమాజంలో చాలా మంది ఉన్నారు. వీరు అంతా ప్రశాంతంగా ఒక దగ్గర కూర్చొని ఆలోచిస్తే వారికే అర్థమవుతుంది. రచయిత ఈ కథ ద్వారా చాలా చక్కగా నేటి యువతకు కంటికి కనిపించని విషయాలు గురించీ, చక్కటి ఉదాహరణలతో జ్ఞానోదయం కలిగించాడు.

(1. కోలార్ కృష్ణ అయ్యర్ – మంచి ముత్యాల్లాంటి కథలు, పు – 37, 2006.)

"ముంతలో అమృతం" అనే కథలో విజయుడు అనే రాజు గుర్రం మీద వేటకు పోతాడు. తిరిగి వచ్చేటప్పుడు దారిలో పంచముడు కనిపిస్తాడు. ఇద్దరు నడుచుకుంటూ పోతుంటే, రాజుకు దాహం వేస్తుంది. రాజు త్రాగడు. రాజు ఒక ఉపాయం ఆలోచిస్తాడు. తన బాణంతో ఒక పక్షిని కొడతాడు. దాన్ని తెమ్మని పంచముడిని పంపిస్తాడు. ఇంతలో రాజు పంచముడి బుర్రలో ఉన్న నీళ్ళు త్రాగేస్తాడు. మిగిలిన వాటిని క్రింద పోసేస్తాడు. అది చూసి పంచముడు బాధపడతాడు. కాని ఆ నీటితో రాజు తన ప్రాణాలను కాపాడుకున్నాడు.(1) ఈ కథలో పంచముడి పాత్ర ఉంది. ఈ పంచముడు పేరు రావడానికి మునుపు మనకు నాలుగు వర్గాలు ఉన్నాయి. అవి బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు. ఈ వర్గాలకు చెందని వాళ్ళు పంచములు. అంటే ఐదో వర్గానికి చెందినవారు. తక్కువ జాతికి చెందినవాళ్ళే ఒకప్పుడు ఈ పంచముడు చాలా కష్టాలకు గురి అయ్యారు. అంటే త్రాగే నీళ్ళు కూడా స్వయంగా బావిలో ముంచుకొని త్రాగే హక్కులేదు. వారిని ఎవ్వరు తాకకూడదు. పశువుల కన్నా హీనంగా చూసేవారు. వీళ్ళు కూలీ నాలీ చేసుకొని జీవనం గడుపుతుంటారు. ఈ వర్గంలో ఎందుకు పుట్టాం అని బాధపడేవాళ్ళు ఆనాడు ఎక్కువగానే ఉండేవారు. నేడు పంచముడికి ఇలాంటి కష్టాలు లేవు. ప్రభుత్వం రిజర్వేషన్లు వారికి కల్పించడం ద్వారా వారి జీవన విధానం మిగితా వర్గాల కంటే బాగానే ఉన్నాయి. పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పెద్ద పెద్ద చదువులు చదువుతున్నారు. అందరితో సమానంగా కూర్చొంటున్నారు. ఈ కథలో రాజులాగా నేటి విద్యార్థులు పంచముడితో ప్రవర్తించడంలేదు. అందరం ఒక్కటే అనే భావన మిగతా వర్గాల విద్యార్థులకు ఉంది. ఈ కథలో రాజులాగా పంచముడి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం అక్కడక్కడా నేడు కూడా ఉంది. ఇలాంటి అసమానత్వం పూర్తిగా పోవాలంటే యవత చేతిలోనే ఉంది. ఇంకా కొన్ని రోజులు గడిస్తే ఇవన్నీ మాసిపోతాయి. ఇప్పటికే "ఓడలు బండ్లు అయ్యాయి, బండ్లు ఓడలు అయ్యాయి". అలాంటి సంఘటనలు మన చుట్టూ ఉన్నా వ్యక్తుల్లో చూస్తూనే ఉన్నాం. ఒక విషయం సమాజం గుర్తించుకోవాలి. ఎవరికి అయితే మంచి మనస్సు ఉండదో వారే పంచములు అవుతారు. అది ఏ వర్గం అయినా కావచ్చు. ఆ పేరు అలాంటి వారికి అయితే బాగా వర్తిస్తుంది. ఇది అక్షరాల నిజం. "నిజమైన సహాయం" అనే కథలో ధవళగిరి రాజ్యాన్ని పాలించే రాజు ధర్మసేనుడు ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడానికి మారువేషంలో పోతాడు. దారిలో రాజు నీరసంతో పడిపోగా ఒక ముసలివాడు అతన్ని కాపాడుతాడు. రాజు కృతజ్ఞతతో ముసలివానికి డబ్బు సాయం చేస్తాడు. రాజు ఎంత చేసినా అతను వృద్ధిలోకి రాలేదు. రాజు ఒక విషయం గ్రహించాడు. ప్రజలు అభివృద్ధిలోకి రావాలంటే వృత్తి పనిముట్లను ఇవ్వాలని నిర్ణయించి అందరికీ పంచుతాడు. (2) "చేపలు పులుసు పెట్టడం గొప్ప కాదు, చేపలు పట్టే విధానం నేర్పించాలని" అనే సామెత ఈ కథలోని రాజు మాటల ద్వారా గుర్తుకు వస్తూ ఉంది. వ్యక్తులు

తాము కష్టపడకుండా, ఇతరులు ఇచ్చిన ధనసహాయంతో తమ పనులు చేసుకొంటూఉంటారు. ఈ విధంగా వేరే వాళ్ళు కష్టం చేసిన డబ్బును కష్టం చేయని వ్యక్తులు

(1. కలువకొలను సదానంద – వరాలకొటి, పు– 19, 2006

2. ప్రొ. జె. మునిరత్నం – గుణపాఠం – పు – 23, 2008)

తీసుకొంటూ ఉంటారు. అయితే ఆ డబ్బు ఎంత కష్టపడితే వచ్చింది అనే విషయం వారికి తెలియదు. అందువలన దుబారాగా ఖర్చు చేస్తూ ఉంటారు. అదే వాళ్ళు కష్టపడి సంపాదిస్తే అపుడు పొదుపుగా ఖర్చు చేస్తారు. ఈ రహస్యం ఈ కథలోని ముసలివానికి ఇచ్చిన డబ్బు వెనుక దాగి ఉంది. అసలు డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు అంటే ఉద్యోగం, వ్యాపారం, కూలీ పనులు ఏదైనా కావచ్చు. నేటి యువత ఎవరైనా ఆర్థిక సాయం అడిగితే వారికి సందర్భాన్ని బట్టి సాయం అందివ్వాలి. కొంత మంది వ్యక్తులు కష్టపడకుండా డబ్బులు ఇతరుల దగ్గర అడుక్కుంటూ ఉంటారు. ఉదా: బిక్షగాళ్ళు. వారిలో కొంతమంది శారీరకంగా బాగానే ఉంటారు. కాని అడుక్కుంటూ ఉంటారు. దీనిని వృత్తిగా భావిస్తారు. అలాంటి వారికి అసలు డబ్బు ఇవ్వకూడదు. అలా ఇస్తే మనమే వారిని సోమరిపోతులుగా తయారు చేసినవాళ్ళం అవుతాం. ఇలాంటి వారికి ప్రభుత్వం ఏదో ఒక ఆదాయమార్గం వచ్చే పనిని చూపించాలి. అపుడు ఈ కథలో రాజు అనుకొన్న లక్ష్యం మనం నెరవేర్చినట్లు అవుతుంది. వ్యక్తులు ఇతరులకు డబ్బు సాయం చేయడం కంటే కూడా, వాళ్ళకు జీవితాంతం ఉపయోగపడే ఉద్యోగంగాని, పనిముట్లను ఇస్తే అది నిజమైన సాయం అవుతుందని రచయిత ఈ కథ ద్వారా సమాజానికి సందేశం ఇచ్చాడు.

"ముందుచూపు" అనే కథలో వాణీనాథుడు అనే పండితుడు బోగపురి రాజ్యంలోని పిల్లలకు విద్య నేర్పడానికి వస్తాడు. కాని ఆ రాజ్యంలోని పిల్లలకు ఆటంకంగా నాట్యం, బొమ్మల ఆటలు ఉన్నాయి. వాటిని నిషేదించండి అని రాజుకు చెపుతాడు. కాని రాజు పట్టించుకోడు. పండితుడు అక్కడ నుండి ఆ రాజ్యంకు సరిహద్దులో ఆటవిక రాజ్యం ఉంటుంది. అక్కడకు పోయి చదువు చెప్పడం వలన ఆ రాజ్యంలోని పిల్లలు మంచి పౌరులుగా తయారు అవుతారు. ఆ విషయం తెలిసి రాజు తన తప్పు తెలుసుకొని పండితుని తమ రాజ్యంకు రమ్మని చెపుతాడు. (1) ఒక కుటుంబంగానీ, ఒక దేశంగానీ బాగుపడాలంటే విద్య ఎంతో అవసరం. పిల్లలు విద్యను అభ్యసించాలంటే వారికి కొన్ని ప్రత్యేకమైన సదుపాయాలు, మంచి వాతావరణం కల్పించాలి. తద్వారా వాళ్ళు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తయారు అవుతారు. ఈ కథలో రాజు విద్య గొప్పతనాన్ని గుర్తించలేదు. అందువలననే ఆ రాజ్యంలోని పిల్లలు సోమరిపోతులుగా తయారు అయ్యారు. అలా కాకుండా నేటి సమాజం అభివృద్ధిలో ఉండాలంటే మన ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కల్పించాలి. ప్రస్తుతం ప్రభుత్వం పాఠశాలల్లో ఉచితంగా బట్టలు, అన్నం కల్పించింది. ఇలాంటి సౌకర్యాలు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం అయి ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతాలల్లో ఇలాంటి సౌకర్యాలు లేవు. ఆ పిల్లలు చదువుకోవడం లేదు. వారు మూర్ఖులుగా తయారు అవుతున్నారు. దొంగలుగా, విలువలు తెలియనివారుగా తయారు ఆయి సమాజాన్ని పట్టి పీడిస్తున్నారు. ఇలా తయారు కావడానికి కారణం సాంఘిక, రాజకీయ పరిస్థితులు అని చెప్పచ్చు. వాళ్ళు శ్రద్ధ పెడితే పిల్లలను అందరు బడిలో ఉంటారు. తల్లిదండ్రులు కొంతమంది పిల్లలను కనీ, వారిని

1. కలువకొలను సదానంద– గరిసెలో బంగారం, పు – 22, 2006

పోషించలేక రోడ్లు మీద అనాధలుగా వదిలివేస్తూ ఉంటారు. ఈ అనాధ పిల్లలను ప్రతి ఒక్కరు ఆదరించాలి. ఇలాంటివాళ్ళు జీవించడానికి ఇపుడు ఉండే ఆశ్రమాలు చాలవు. ఊరు ఊరుకు ఒక్క ఆశ్రమం ఏర్పాటు చేయాలి. ఇలాంటి సంస్థలు ఏర్పాటు చేయడానికి అందరు సహకరించాలి. అపుడే మనదేశం గొప్ప దేశంగా మారుతుంది. ఇలాంటి కార్యక్రమాలు నేటి యువత భవిష్యత్తులో చేయాలని రచయిత ఈ కథ ద్వారా మనకు సందేశం ఇచ్చాడు.

"ఆర్థిక మంత్రి" కథనే కథలో శ్రీకృష్ణదేవరాయలు ఆర్థిక మంత్రిని ఎంచుకోవడానికీ, విజయశీలుడుకు, ధనగుప్తుడుకు, ఐదు వరహాలు ఇస్తాడు. ధనగుప్తుడు మాత్రం ముందు చూపుతో భూమి కొంటాడు. విజయశీలుడు భార్య మాటలు విని బంగారహారం కొంటాడు. అపుడు రాజు భవిష్యత్తులో సుఖంగా ఉండడానికి ధనగుప్తుడు లాంటి దీర్ఘ ఆలోచన పరుడు అవసరం అని అతన్ని మంత్రిగా నియమించుకొంటాడు. (1) నేటి సమాజానికి భవిష్యత్తుపైన ఈ కథలో ధనగుప్తుడిలాగా దీర్ఘ ఆలోచన ఉండాలి. రాబోయే తరాలవారికి ఆధారం కల్పించాలి. ఇలా చేయడం వలన కుటుంబాలు, గ్రామాలు, దేశాలు బాగా అభివృద్ధిలోకి వస్తాయి. పిల్లలు ఒకరి దగ్గర పొట్టకూటికోసం బిక్షాటన చేయవలసిన పనిలేదు. పిల్లలు కూడా ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. పెద్దవాళ్ళు సంపాదించిన ధనం, భూమి ఉందని తింటూ బ్రతికేద్దాం అని అనుకోకూడదు. ఆ విధంగా తింటే దాన్ని సోమరితనం అంటారు. ఎవరికి వాళ్ళు కష్టపడి కొని తినాలి. పెద్దవాళ్ళ ఆస్తి అలాగే ఉంచాలి. అది గుణవంతులు చేసే పని. కొంతమంది వ్యక్తులు ఈ కథలో విజయశీలుడులాగా తెలివి తక్కువగా ఆలోచించి వ్యర్థమైన పనులు చేస్తూవుంటారు. ఆ పనులు ద్వారా ఒక్కరికే ప్రయోజనం ఉంటుంది. పది మందికి ఉపయోగపడే పని అయి ఉండదు. ఇలాంటి వారికి సమాజంలో గౌరవం ఉండదు. ఇలాంటి వారి ద్వారా తమ పిల్లలు సమస్యల్లో పడాల్సి వస్తుంది. ఇలాంటి వ్యక్తులు ఈ కథలోని ధనగుప్తుడిని చూసి బుద్ధి తెచ్చుకోవాలి. ఈ విషయాలు నేటి యువతి, సమాజం గ్రహించాలి. అపుడే సమాజం అభివృద్ధి మార్గంలో ఉంటుంది.

ఇలాంటి కథను మనం చదవటం వలన మనలో కార్యదీక్ష, పట్టుదల, స్ఫూర్తి అలవడుతాయి. అంతే కాకుండా ఉన్నత ఆశయాల వైపుకు ఆకర్షించేటట్లు చేస్తాయి. యువతలో దేశభక్తి, పరాక్రమం, త్యాగశీలత మొదలైన గుణాలను కలిగించడానికి ఈ కథలు ఉపయోగపడతాయి.

రచయిత నంద్యాల.శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్,

పరిశోధనా పత్రం

శివుని రాజేశ్వరి
9652248978

తెలుగు భాష మేధావి స్థాయిలో ఉందా? సాధారణ స్థాయిలో ఉందా?

భాష ఉనికికీ, జీవనానికీ మధ్య వ్యత్యాసం ఉంది. భాష ఉనికిని సంరక్షించ గలిగితే. దాని జీవనానికి ప్రమాదం లేదు. భాష ఉనికి దాని సాంస్కృతిక వారసత్వం మీద ఆధారపడి ఉంటుంది. భాష ప్రాచీనత, దాని సాహిత్యం, ప్రపంచ భాషల్లో ఆ భాషాసాహిత్యానికి ఉన్న స్థానం, భాషావ్యవహర్తల సంఖ్య, భౌగోళికంగా ఆ భాష వ్యవహరింపబడుతున్న ప్రాంతం మొదలైన అంశాలన్నీ ఒక భాషను ఇతర భాషల నుంచి ప్రత్యేకంగా నిలబెడతాయి. INSEAD ఇన్నోవేషన్ పాలసీ ఇనిషియేటివ్‌లో విశిష్ట పరిశోధకుడుగా ఉన్నా కై.ఎల్. చాన్, ప్రపంచంలో ఏది శక్తివంతమైన భాష అని పరిశోధన చేశాడు. అందుకు అతడు ఐదుపరామితులనుఎంచుకున్నాడు.

1. భౌగోళికం : ప్రపంచమంతటా ప్రయోగించే సామర్థ్యం
2. ఆర్థికం : ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునందించే సామర్థ్యం
3. వర్తమానం : సమాచార వినిమయ సామర్థ్యం.
4. జ్ఞానమాధ్యమం : పాత్రికేయాన్ని ఆకట్టుకునే సామర్థ్యం.
5. మధ్యవర్తిత్వం : అంతర్జాతీయ సంబంధాలను నిర్వహించే సామర్థ్యం.

వీటిలో మొదటి రెండు అంశాలు ప్రధానమైనవి.

1.భౌగోళికం: ప్రపంచమంతటా ప్రయోగించే సామర్థ్యం గలిగి ఉండటాన్ని ఆ భాష అంతర్జాతీయ భాషనుంచి ప్రపంచభాషగా ఎదగగలుగుతోందని అర్థం. ఒక భాష మాట్లాడే ప్రజలు వివిధ దేశాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్నపుడు అది అంతర్జాతీయ భాష అవుతుంది. వివిధ దేశాల్లో ఉండే వివిధ భాషావ్యవహర్తలు ఒక భాషను ద్వితీయ భాషగా వ్యవహరించినపుడు అది ప్రపంచ భాషగా మారుతుంది. ఒక భాష ప్రపంచ భాషగా ఎదగడానికి ఆ భాషను వ్యవహరించే మూల వ్యవహర్తల సంఖ్యతోగానీ, ఆ దేశ పరిమాణంతో గానీ, ఆ భాష తాలూకు వ్యాకరణ నిర్మాణంతోగానీ సంబంధం లేదు. ఆ భాషలోని చలన శీలత ముఖ్యం. అది వివిధ ప్రపంచ పరిణామాలను ఎంత వేగంగా పట్టుకోగలదు. వ్యక్తం చేయగలదు అన్నది ముఖ్యం.

2.ఆర్థికం: ఆర్థిక వ్యవస్థతో భాగం అయ్యే సామర్థ్యం. ఆ భాష జీవనోపాధి భాషగా ఎదగాలి. ఆ భాష ప్రపంచ వాణిజ్యంలోనూ, వస్తు సేవల ఉత్పత్తిలోనూ ప్రధాన పాత్ర పోషించాలి. ప్రపంచంలోని వివిధ దేశాలవారికి ఆ మూల భాషా వ్యవహర్తలతో మాట్లాడే అవసరం ప్రతిరోజూ కలగాలి. భాష ఆర్థికంగా ముందంజ వేస్తే చాలదు. ఆ భాషలో అత్యంత మౌలికమైన వైజ్ఞానిక, సాంకేతిక, తాత్త్విక, వ్యాఙ్మయం కూడా రావలసి ఉంటుంది. అపుడే వర్తమానం, పాత్రికేయ దౌత్యనీతి సామర్థ్యాలను ఆ భాష పొందగలుగుతుంది. ఈ సూచికల (పరామితుల) ద్వారా 'కై ఎల్. చాన్' ప్రపంచంలో ఇంగ్లీషు, (మాండరిన్) చైనీస్, స్పానిష్, ఫ్రెంచి, జాపనీస్, అరబిక్ భాషలు శక్తివంతమైన భాషలుగా గుర్తించాడు.

'ప్రపంచ వ్యాప్తంగా సుమారు 7 వేల భాషలు 7 బిలియన్ ప్రజల వ్యవహారంలో ఉంటే వాటిలో మూడు బిలియన్ ప్రజలు కేవలం 10 భాషలు మాట్లాడుతున్నారు. తక్కిన 4 బిలియన్ ప్రజలు 5990 భాషలు వ్యవహరిస్తున్నారు అని www.languages.nobar/Ethnologue.com చెబుతున్నాయి. ప్రపంచంలో అత్యధిక జనాభా వ్యవహారంలో ఉన్న 10 భాషలు ఏవి? అంటే – 1) ఇంగ్లీషు, 2) మాండరిన్ (చైనీస్), 3) హిందీ, 4) స్పానిష్, 5) ఫ్రెంచ్, 6) అరబిక్, 7) బెంగాలీ, 8) రష్యన్, 9) పోర్చుగీసు, 10. ఇండోనేషియన్. ప్రపంచ భాషల పటంలో హిందీ 3వ స్థానంలోనూ, బెంగాలీ 7వ స్థానంలోనూ ఉన్నప్పటికీ అవి శక్తివంతమైన భాషలుగా గుర్తింపు పొందలేక పోయాయి. ఈ వరుస క్రమంలో 15వ స్థానంలో మరాఠీ, 16వ స్థానంలో తెలుగు, 17వ స్థానంలో పంజాబీ, 19వ స్థానంలో తమిళం, 30వ స్థానంలో కన్నడం, 41వ స్థానంలో మలయాళం చేరతాయి. 2017 నాటికి ప్రపంచ భాషల పటంలో హిందీ రెండవ స్థానంలోను, బెంగాలీ 7వ స్థానంలోనూ ఉన్నాయి. ఆ ప్రకారం భారత దేశానికి వస్తే హిందీ మొదటి స్థానంలోను, బెంగాలీ రెండవ స్థానంలోను, మరాఠీ మూడవ స్థానంలోను తెలుగు నాలుగవ స్థానంలోను, పంజాబీ ఐదవ స్థానంలోను, తమిళం ఆరవ స్థానంలోను ఉన్నాయని స్పష్టమౌతుంది. ఆయా భాషలకు ఈ స్థానాన్ని కేటాయించడానికి ఆ భాషా మూల వ్యవహర్తల సంఖ్య, ఆ భాషను ద్వితీయ భాషగా వ్యవహరించే వారి సంఖ్యను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

ప్రపంచ వ్యాప్తంగా ఒక భాషను నేర్చుకోవడానికి వ్యవహర్తలు ముందుకు రావడం వలన ఆ స్థానం మరింత వేగంగా ముందుకుపోతుంది. ప్రపంచ వ్యాప్తంగా మూల భాషా వ్యవహర్తలు (మాతృభాషా వ్యవహర్తలు) Native Speakers ఎక్కువగా ఉన్న భాషలు మాండరిన్, హిందీ. ద్వితీయ భాషా వ్యవహర్తలు Total Speakers ఎక్కువగా ఉన్న భాషలు ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్ భాషలు. ఆ భాష ఉనికిని వ్యాప్తిని ఈ సాంఖ్యక విశ్లేషణ తెల్పిచెపుతుంది. భారతదేశంలోని భాషల విషయానికి వస్తే –హిందీకి మూల భాషా వ్యవహర్తల తోపాటు ద్వితీయ భాషా వ్యవహర్తలు కూడా చాలాఎక్కువ (97.00 కోట్లమందిమొత్తం హిందీ మాట్లాడేవారిలో 57.00 కోట్లమంది స్థానిక వ్యవహర్తలు),బెంగాలీ, మరాఠీ, తెలుగు భాషల్లో ఆ సంఖ్య దాదాపుగా సమానం అంటే మూల భాషా వ్యవహర్తలతోపాటు ఈ భాషలను ద్వితీయ భాషగా మాట్లాడేవారి సంఖ్యకూడా గమనించదగినదే. తమిళ తదితర భాషల విషయానికి వచ్చేసరికి మూల భాషా వ్యవహర్తల సంఖ్య కంటే ద్వితీయ భాషా వ్యవహర్తల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది.

తెలుగు, తమిళ భాషల్ని నేర్చుకునే వారు దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా తక్కువగా ఉన్నారు. మాతృభాషగా వ్యవహరించే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం వలన ఈ భాషలకు ప్రపంచ భాషల వరుస క్రమంలో 16, 19 స్థానాలు, భారతదేశంలో 4,6 స్థానాలు లభించాయి. ఈ భాషలు సాధారణీకరణ స్థాయి నుంచి మేధావీకరణ స్థాయి పెంచుకోగలిగితే, ప్రపంచ వ్యాప్తంగా భాషల్ని నేర్చుకోవడానికి ఎందరో ముందుకు వస్తారు. వ్యవహర్తల సంఖ్య పెరిగి శక్తి వంతమైన భాషలుగా రూపొందుతాయి.

ethnologue.com ప్రకారం సుమారు 9 కోట్లమంది మొదటి భాషగాను, 8 కోట్లమంది ద్వితీయ భాషగాను, తెలుగు భాషను వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు భాష స్థితి ఏమిటి? తెలుగు భాష మేధావి స్థాయిలో చేరాలంటే ఏయే అంశాలు ప్రాధాన్యం వహిస్తాయి? అని పరిశీలించాల్సిన అవసరంఉంది. కోట్లమంది వ్యవహారంలో ఉన్న ప్రాచీన భాష తెలుగు. తెలుగు భాషకు ఏ ప్రమాదం లేదని చాలామంది వాదన. ఈ సందర్భంగా ఐరాస సంస్థ మాతృభాషల పరిరక్షణకై ప్రపంచ దేశాలకు చేసిన హెచ్చరికను గుర్తుచేసుకోవాలి. ఏ భాషకు చెందిన వారైనా 30 శాతం పాఠశాల విద్యార్థులు తమ మాతృభాషకు దూరమైతే, ఆ భాష ప్రమాదంలో పడినట్లే భావించాలని ఒక కాలమానం జారీచేసింది. ఆ శాతం 40కి చేరితే తీవ్రప్రమాదమని, 60 శాతం దాటితే ఆ భాష మరణశయ్యకు చేరుతున్నట్లని నిపుణులు సూచించారు.

తెలుగు భాష చదవడం, రాయడం పూర్తిగా రాకుండానే పాఠశాల విద్యార్థుల విద్యను పూర్తి చేసుకుంటున్నారు. వీరికి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి గురించి ఏ మాత్రం తెలీకుండా తమ రాష్ట్రంలోనే పరాయీకరణకు గురవుతున్నారు. ఈ సంఖ్య ఇదేవిధంగా పెరిగితే రానున్న కొద్ది సంవత్సరాల్లో మన భాష ఐరాస సూచిక ప్రమాదపుటంచుల్లోకి అంటేఆపన్నభాషల్లోకి (endangeredf Languages) చేరిపోతుంది. తెలుగులో తరుగుతున్న భాషాపదాలు తగ్గుతున్న భాషాభిమానమే ఇందుకు ఉదాహరణ.

తెలుగు భాష వాడుక నాలుగు రంగాల్లో ప్రధానంగా ఉండాలి. విద్యారంగం, పాలనారంగం, ప్రసారసాధనారంగం, సాధారణ జనజీవన రంగం పై మూడు రంగాలు. మేధావీకరణ స్థితిలోను ఆఖరిది సాధారణీకరణ స్థితిలోను భాషను నిలబెడతాయి. ఇవి నాలుగు భాషాభివృద్ధిలో పరస్పర సహకారం కలవి. నాలుగింటిలో ఏ ఒక్కటి కుంటుపడినా తక్కిన మూడూ దెబ్బతినక మానవు. ఉదాహరణకు విద్యారంగంలో తెలుగు చదివేవారి సంఖ్య తగ్గే కొద్దీ పాలనారంగంలో, ప్రసారా సాధనాల్లో తెలుగు వాడకం తగ్గుతుంది. సాధారణ జన జీవన రంగంలో నిత్యవ్యవహారంలో వాడే తెలుగు పదాలు, ప్రాథమిక పదజాలం నశిస్తుంది. తెలుగు భాష మేధావీ స్థాయినుంచి సాధారణ స్థాయికి పడిపోతుంది. ప్రజలు కేవలం భావవినిమయ సాధనంగా భాషను ఉపయోగిస్తారు.

నిజానికి భాష విలువ లేమిటి? ఒక భాష అత్యధిక జనాభా వ్యవహారంలో ఉండటమే దానికి విలువను ఆపాదిస్తుందా? అన్న ప్రశ్నకు భాషావేత్తలు సమాధాన మిచ్చారు. ఒక భాషా సాధారణీకరణ నుంచి మేధావీకరణకు చేరినపుడే దానికి సామాజిక విలువ చేకూరుతుంది. భాషావేత్తలు, పండితులు, పరిశోధకులు – భాషను బోధనా భాష, పరిశోధనా భాష, పాలనా భాష, ఉపాధి కల్పనా భాష, అంతర్జాల భాషగా రూపొందించినపుడు భాషా–మేధావీకరణ్ణలో చేరుతుంది. ప్రజలు కేవలం భావవినిమయ సాధనంగా ఉపయోగించినపుడు అది సాధారణీకరనణ స్థాయిలోనే ఉంటుంది. క్రమంగా ఆ భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో తెలుగు భాష మేధావీస్థాయికి చేరాలంటే ఏయే అంశాలు ప్రాధాన్యం వహిస్తాయి అనే ప్రశ్నకు సమాధానంగా వాడ్రేవు చిన వీరభద్రుడు కొన్ని ఆలోచనలను మన ముందుంచారు.

1) గత ఇరవయ్యేళ్ళలో తెలుగు భాష నేర్చుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంతమంది ముందుకు వచ్చారు.

2) గత పదేళ్ళలో ఎన్ని వైజ్ఞానిక, తాత్త్విక గ్రంథాలు మౌలికంగా తెలుగు భాషలో వెలువడ్డాయి.

3) ఎన్ని ప్రాచీన కావ్యాలు ప్రపంచ భాషల్లోకి అనువదించబడ్డాయి, ప్రపంచ వ్యాప్తంగా గొప్ప రచనలు ఎన్ని తెలుగులోకి అనువదించబడ్డాయి.

4) గత పదేళ్ళలో ప్రపంచ భాషల్లోంచి ఎన్ని కొత్త పదాలు తెలుగులోకి వచ్చాయి? ఎన్ని తెలుగు పదాలు ప్రపంచ భాషల్లోకి ప్రవేశించాయి?

5) ఎన్ని నిఘంటువులు, పారిభాషిక పదకోశాలు తెలుగులో రూపొందాయి?

ఇవి భాషావ్యాప్తికి, పరిపుష్టికి ఉపయోగపడే అంశాలు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు భాష ఔన్నత్యం గుర్తించినవారు నేర్చుకోవడానికి ముందుకు వస్తారు. మూల రచన చదవడానికి మూల భాషను నేర్చుకోవడం ప్రపంచ వ్యాప్తంగా ఉన్నదే. విద్యార్థులు ద్వితీయ భాషగానో, విదేశీ భాషను నేర్చుకోవడానికో తెలుగును ఎన్నుకోవాలంటే తెలుగు సారస్వతం ప్రపంచానికి పరిచయం కావాలి. తెలుగు నుంచి ఇంగ్లీషులోకి అనువదించబడిన పుస్తకాలు కాక వాటిని మూల భాషలోనే చదవాలన్న ఇష్టం ఏర్పడాలి. ఇందుకు సంభాషణ (స్పోకెన్) తెలుగు కోర్సులు కొత్తగా రూపొందాలి. తెలుగు కష్టమైన భాషగా కాక ఇష్టంగా సులువుగా నేర్చుకునే విధంగా రూపొందించాలి.

భాష మేధావీకరణ స్థాయిలో ఉండాలంటే సాంకేతికత, ఆధునికత పెరగాలి. భాషాభివృద్ధి, భాషావ్యాప్తి తరువాత భాష డిజిటలైజ్ జరగాలి. అంతర్జాల భాషగా ఎదగాలి.

1) తెలుగు భాషలో ఎన్ని వెబ్‌సైట్లు నడుస్తున్నాయి? ఎన్ని బ్లాగులు నడుస్తున్నాయి? వాటిని ప్రపంచ వ్యాప్తంగా ఎందరు వీక్షిస్తున్నారు?

2) ఎన్ని డిజిటల్ పుస్తకాలు, ఎన్ని ఆడియోపుస్తకాలు తెలుగులో ప్రచురించ బడ్డాయి? ఎన్ని ఆన్‌లైన్‌లో దొరుకుతున్నాయి?

3) ఎన్ని స్పోకెన్ తెలుగు కోర్సులు కొత్తగా రూపొందించారు?

4) మార్కెట్‌లోకి వస్తున్న కొత్త మొబైల్ ఫోన్లలో ఎన్నింటిలో తెలుగు ఒక భాషగా ప్రత్యామ్నాయం (by default) గా అమర్చి ఉంటున్నది? (8.5 కోట్లమంది తెలుగు వాళ్లు 7.5 కోట్లమొబైల్ ఫోన్లు వాడుతున్నట్లు ఒక అంచనా)

5) తెలుగు భాషలో వెబ్ కంటెంట్ ఎంత? వెబ్ వీక్షకులు ఎందరు? దేశవ్యాప్తంగా ఏ స్థానంలో మన తెలుగు భాష ఉంది? అని పరిశీలించాలి.

ప్రపంచంలోని జనాభా ఎక్కువగా చూసే వెబ్‌సైట్స్ ఏవి? ఏ భాషలో ఉన్న వెబ్‌సైట్స్‌ను చూస్తున్నారు? అని టాప్ పది మిలియన్ www వెబ్‌సైట్స్‌ను తీసుకుని పరిశీలించారుం statista.com


ఇంగ్లీషు వెబ్‌సైట్స్ ఎక్కువగా (60.5%) ఉన్నాయి. వీక్షకులు కూడా ఎక్కువే. తరువాత రెండవస్థానంలో రష్యన్ భాషలో ఉన్నాయి. అవి 8.5% మాత్రమే. స్పానిష్‌లో (3.9%) ఫ్రెంచ్‌లో (2.7%) జర్మన్ (2.3%), జపనీస్ (2.1%) భాషల్లో ఉన్నాయి. చైనీస్ భాషలో 1.4%, హిందీలో 0.1% ఉన్నాయి. ప్రపంచంలో 2,3 స్థానాల్లో నిలిచిన చైనీస్, హిందీ భాషల్లో వెబ్ కంటెంట్ తక్కువ. ఇక ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాల వాడుకరులు ఎవరు? ఏ భాషా ప్రజలు అత్యధికంగా అంతర్జాలాన్ని వాడుతున్నారు? అంటే ఇంగ్లీషు భాష వ్యవహర్తలు (25.9%) ప్రథమ స్థానంలో ఉన్నారు. చైనీస్ ప్రజలు రెండవ స్థానంలోను, స్పానిష్ ప్రజలు 3, జపనీస్ 4, రష్యన్లు 5వ స్థానాల్లోను ఉన్నారు. చైనీస్ భాషలో వెబ్ కంటెంట్ తక్కువ (1.4%) వెబ్ యూజర్స్ ఎక్కువ (19.4%) రష్యన్ భాషలో వెబ్ కంటెంట్ ఎక్కువ (8.5%) వెబ్ యూజర్స్ తక్కువ (2.5%)

statista.com 'భారతదేశంలో అత్యున్నత స్థాయిలో ఉన్న అంతర్జాల భాషలను అని ప్రకటించింది. దీని ప్రకారం తమిళం మొదటి స్థానంలో ఉంది (42%). హిందీ (39%) రెండవ స్థానంలోను, కన్నడం (37%) మూడవ స్థానంలోను, బెంగాలీ (34%) 4వ స్థానంలో నిలిచింది. తెలుగు (31%) 5వ స్థానంలో నిలిచింది. గుజరాతీ (28%), మలయాళం (27%), 6,7 స్థానాల్లో ఉన్నాయి (ఇంటర్నెట్ అడాప్షన్ లెవల్స్ ప్రకారం ఇచ్చారు.)

అంతర్జాల వాడుకరులు ఎవరు? ఏ భాషా ప్రజలు ఎక్కువగా అంతర్జాలాన్ని చూస్తున్నారు? అంటే తమిళులు, కన్నడిగులు మొదటిస్థానంలో ఉన్నారు. 74% ప్రజలు చూస్తారు. తెలుగువారు 60% ఉన్నారు. అంటే తెలుగు భాష మాట్లాడేవారిలో మేధావులు ఉన్నారు. కానీ మేధావులు ఉన్నంత మాత్రాన భాష మేధావీకరణ చెందదు.-వెబ్ యూజర్స్ ఎక్కువగా ఉండి వెబ్ కంటెంట్ తక్కువగా ఉన్న భాషగా తెలుగును గుర్తించారు. statista.com వారు.తెలుగు చదవడం, రాయడం రాక కేవలం మాట్లాడడమే తెలిసిన తెలుగువారు ఉన్నపుడు వారు సంఖ్యాపరంగా కోట్లలో ఉన్నా తెలుగు భాష ఆధునీకరణ చెందదు. మేధావీస్థాయికి రాదు.

రచయిత పూర్వ ఆచార్యులు, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి

" అన్ని విద్యాదశల్లోనూ మాతృభాషే బోధనాభాషగా ఉండాలి" --కోఠారి కమీషన్



పరిశోధనా పత్రం

సద్మేక లలిత
9652134812

సాహిత్యవారధి 'పత్రిక'

ఉపోద్ఘాతం:

ప్రపంచంలోని నలుమూలల సమాచారాన్ని ప్రజలకు సులభంగా సరళంగా, ఎప్పటికప్పుడు చేరవేసే ప్రసారమాధ్యమమే పత్రిక. ఉన్నతమైన ఆలోచనలను, ఆశయాలను, లక్ష్యాలను ప్రజలందరికీ తెలియచేసేలా, అక్షరీకరించి ప్రామాణికతతో చేరవేసే మాధ్యమమే పత్రిక. ప్రజల్లో సామాజికస్థితిగతుల పట్ల స్పందనను కలుగచేసి, మారుతున్నసమాజానికి అనుగుణంగా, సామాజిక చైతన్యాన్ని తీసుకురాగల అత్యంత ప్రభావవంతమైన ఫ్లేస్ అనేది టైప్చేసుకుంటున్నా అంతే మాధ్యమంగా పత్రికలు తమక్రియాశీలక పాత్రను పోషిస్తున్నాయి. మొదటగా పత్రికలు వాణిజ్యప్రకటనల కోసం ప్రారంభించారు తర్వాత సామాజిక పరిణామాలకు అనుగుణంగా పత్రికలు రూపాంతరం చెందాయి విషయం ఏదైనా అది ప్రజలకు చేర్చడమే పత్రిక అంతిమలక్ష్యం. నిజాంపరిపాలన కాలంలో ప్రజలు తమ అస్తిత్వానికి పోరాటంచేయవలసిన ఆవశ్యకతను ఉద్యమస్ఫూర్తిని కలగచేయడంలో పత్రికలపాత్ర ఎంతోకీలకం. తర్వాత కాలంలో దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు, పక్షపత్రికలు, ద్వైమాసికపత్రికలు, త్రైమాసిక పత్రికలు వెలువడుతూవచ్చాయి. అయితే ఈపత్రికలు ఏవోకొన్ని ప్రత్యేకమైన అంశాలకే పరిమితమై, వాటికి సంబంధించిన అంశాల్నేప్రచురించేవి. తర్వాత కాలంలో ఆయాభాషల్లో సాహిత్యపత్రికలు కూడా ఆవిర్భవించబడి, భాష, సాహిత్యం, సంస్కృతులపట్ల ప్రజల్లో అభిరుచిని కలిగించి, సాహిత్య పిపాసని కలిగించడంలో పత్రికలు విశేషంగా కృషిచేశాయి.

పత్రికలు:

అముద్రితగ్రంథచింతామణి:

భాషనైపుణ్యాలను మెరుగుపర్చుకోవటంలో, పాఠకులలో సాహిత్యఅభిరుచిని పెంపొందించుటకు ప్రాచీన గ్రంథాలపట్ల అవగాహనాన్నికలిగించుటకు తెలుగుభాషలో వెలిసిన మొదటి సాహిత్యపత్రిక అముద్రితగ్రంథచింతామణి. అముద్రిత గ్రంథచింతామణి తర్వాతకాలంలో వచ్చిన సాహిత్య పత్రికలకు ఒరవడి అనిచెప్పవచ్చు. 1885లో నెల్లూరులో పూండ్ల రామకృష్ణయ్యగారు అముద్రితగ్రంథ చింతామణి పత్రికను స్థాపించారు. ముద్రణకు కూడానోచుకోలేని ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిష్కరించి, ముద్రించటం అనే బృహత్తరమైన కార్యక్రమానికి అముద్రితగ్రంథ చింతామణి పత్రికశ్రీకారం చుట్టింది. తెలుగు సాహిత్యసంపదను పరిరక్షించి, భవిష్యత్తరాలకు కూడా ఆసాహిత్యసంపదను అందివ్వటంలో అముద్రితగ్రంథ చింతామణి కృషి అనితరసాధ్యం. ఎంతో మంది సాహితీప్రముఖుల వ్యాసాలను ప్రచురించి, భావిపరిశోధకులకు దిశానిర్దేశకమైంది. ఎన్నోవిలువైన తాళపత్ర గ్రంథాలను సేకరించి, పరిష్కరించి, అపారమైన తెలుగుసాహితీసంపదను కాపాడటంలో అముద్రితగ్రంథ చింతామణి చేసిన సేవ ఎనలేనిది. పూండ్ల రామకృష్ణయ్యగారికి అముద్రితగ్రంథ చింతామణి పత్రికను నిర్వహించటంలో హిందూవెర్నాక్యులర్స్కూల్లో ఆంధ్రపండితులుగా పనిచేస్తున్న ఒడయారు వీరనాగయ్యదేవర సహసంపాదకుడిగా వ్యవహరిస్తూ సహకరించారు. ఎంతో మంది సహృదయులు దాతృత్వంతో అముద్రితగ్రంథ చింతామణి చేస్తున్నసాహితీ సేవలు గుర్తించి, స్మరిస్తూ, కొనియాడుతూ ఆర్థికసాయం చేశారు. ఎన్నోపత్రికలు వచ్చినప్పటికీ అవికొన్ని అంశాలకు లోబడి మాత్రమే ప్రచురింపబడేవి. కానీ అముద్రితగ్రంథ చింతామణి మాత్రం అముద్రితగ్రంథాలను ప్రచురించడమే లక్ష్యంగా పనిచేసింది. అందుకే ఈ పత్రిక ఇతర పత్రికలకంటే భిన్నంగా పాఠకులహృదయాల్లో ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకుంది. వేదంవెంకటరాయశాస్త్రి , మండపాక పార్వతీశ్వరశాస్త్రి వంటిపండితుల సహాయసహకారాలు పూండ్లరామకృష్ణయ్యగారికి ఉండేవి. ఈ పత్రిక మొదటి నాలుగు పేజీలలో మయూఖములు అనే శీర్షిక కింద సాహిత్య చర్చలు జరిగేవి. హరిచంద్ర నలోపాఖ్యానము, చంద్రాంగదచరిత్ర వంటి గ్రంథాలను అముద్రితగ్రంథ చింతామణి మొదటిసారి పత్రిక ద్వారా పాఠకుల దృష్టికి తెచ్చింది.

విజ్ఞానేశ్వరియం (కేతన), భోజరాజీయం (అనంతా మాత్యుడు), మొల్ల రామాయణం, ప్రభావతి ప్రద్యుమ్నం, చిత్రభారతం (చరిగొండ ధర్మన), రాజశేఖర చరిత్ర (మాదయ్యగారి మల్లన), వైజయంతీ విలాసం, పంచతంత్రం (దూబగుంట నారాయణకవి) వంటి ప్రాచీన అముద్రితగ్రంథాలు ఎన్నింటినో అముద్రితగ్రంథ చింతామణి పరిష్కరించి, ప్రచురించింది.

ఈ పత్రికలో పుస్తక సమీక్షలు, పీఠికలు సాహిత్యంలోని చర్చనీయఅంశాలు వంటి పలుఆసక్తికర అంశాలను ప్రచురిస్తూ, సాహిత్యమేధోమదనంలో పాఠకుల్ని సన్నద్ధుల్ని చేసేది. సాహితీ ప్రముఖులతో ముఖాముఖి నిర్వహించి, సాహితీవేత్తలకు సంబంధించిన పూర్తిసమగ్ర సమాచారాన్నిఅందిస్తూ, సాహిత్యదృక్పథాన్ని అలవర్చటంలో పత్రిక ముందంజలో ఉండేది. పూండ్ల రామకృష్ణయ్యగారు ఈ పత్రికను నడపడంలో వ్యక్తిగత అభిప్రాయాలకు తావివ్వకుండా వాస్తవాలను నిగ్గుతేలుస్తూ, ఉత్తమమైన సాహిత్యవ్యాసాలకు ప్రాధాన్యతను ఇచ్చేవారు. సహృదయులుగా, సమాజంలో సాహిత్యవాతావరణాన్ని కలిగించడంలో, ప్రచురణలోను ఎంతోబాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, పత్రిక ద్వారా తెలుగు భాషాసాహిత్యాలపరిరక్షణకై కృషి చేశారు.

చింతామణి:

ప్రాచీనసాహిత్యాన్ని, ఆధునికసాహిత్యాన్ని సమపాళ్ళల్లో ప్రచురించడం చింతామణి పత్రిక ప్రత్యేకత. అంతకు ముందు ఎప్పుడు

జరగని విధంగా తెలుగు సాహిత్యానికి కొత్త ఒరవడిని తీసుకువచ్చింది ఈ పత్రిక. నవలల పోటీని నిర్వహిస్తూ ఉత్తమ నవలలకు బహుమతులను ప్రకటించడం అనే ఒక కొత్త నూతన కార్యానికి ఈ పత్రిక శ్రీకారం చుట్టింది. ఈ చింతామణి పత్రిక ప్రారంభంలో, వివేకవర్ధిని పత్రికకు అనుబంధంగా ఉండేది. అప్పుడు పత్రికను వావిలాల వాసుదేవశాస్త్రిగారు నడిపించారు. కానీ కొంతకాలానికి అనివార్యకారణాల వల్ల చింతామణి పత్రిక ఆగిపోయింది. 1891–92 మధ్యలో న్యాపతి సుబ్బారావు గారు చింతామణి పత్రికను పునరుద్ధరించారు. న్యాపతిసుబ్బారావు గొప్పసంస్కరణవాది, స్త్రీల సంక్షేమమేధ్యేయంగా పనిచేశారు. ఈ పత్రికలో దేశఅభివృద్ధి, భాషఅభివృద్ధి, చరిత్ర, ప్రబంధాలు ప్రకృతికాంశాలు, శాస్త్రసంబంధిత అంశాలు ప్రచురించేవారు. ఇతర భాషల్లోని నాటకాలను తెలుగులోకి అనువదించేవారు. అందుకు కొన్ని నిబంధనలు అమలు పరిచారు. సులభమైన శైలిలో రాయాలి. పేపర్కి ఒకవైపు మాత్రమే రాయాలి. గ్రంథాల్లో గుణదోషాలు ఉంటే ప్రచురణ చేయలేము అని నిబంధనలు పెట్టారు.

ఆముద్రితగ్రంథాలను ప్రచురించడంలో ఈ పత్రిక ముందంజలో ఉండేది. నవలల పోటీ నిర్వహించడంలో ఈ పత్రిక సంపాదకులు ఎంతో పారదర్శకంగా ఉండడం కోసం రచనలను రచయితల పేరు వివరాలు తెలుపకుండా పత్రికకు పంపించరాదనే షరతువిధించారు. దాంతో రచయితలను బట్టి కాకుండా కేవలం రచనల్లోని వస్తువుకి ప్రాధాన్యత ఇచ్చి ఉత్తమ నవలలను ఈ పత్రిక ప్రకటించేది.

కృష్ణాపత్రిక:

కృష్ణాపత్రిక వారపత్రికగా రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య అంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ మొదట్లో మద్రాస్కేంద్రంగా వెలువడేది. 1892లో కృష్ణాజిల్లా సంఘాన్ని స్థాపించారు. తర్వాత ఆసంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండావెంకటప్పయ్య, దాసునారాయణగారి సంయుక్త ఆధ్వర్యంలో బందరు కేంద్రంగా 1902లో కృష్ణాపత్రిక వెలువడింది. ఆనాటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా ఈ పత్రికలో ఎక్కువగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం, విశాలాంధ్ర ఏర్పాటుకు సంబంధించిన వ్యాసాలు ప్రచురించేవారు. 1907 లో ప్రముఖ పాత్రికేయులైన ముట్నూరు కృష్ణారావుగారు కృష్ణాపత్రిక సంపాదకత్వ బాధ్యతలు స్వీకరించారు. కృష్ణారావుగారి సంపాదకత్వంలో ఈ పత్రిక ప్రత్యేకతను సంతరించుకొని, అశేష పాఠకాదరణను పొందింది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యంగా బెంగాల్విభజన సమయంలో ఈ పత్రిక పాత్ర ఎంతో కీలకం. ఈ పత్రిక కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణప్రాంతాల్లోకి ఉచితంగా పంపిణీ చేయబడి విద్యార్థుల్లో, ప్రజల్లో సామాజికచైతన్యాన్ని కలిగించింది. ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని కలిగించడంలో ఈ పత్రిక ఎంతగానో కృషిచేసింది. ఈ పత్రికల్లో ముఖ్యంగా ఆనాటి పరిపాలన వ్యవస్థల్లోని లోపాలు, ప్రజల సమస్యలు, పరిష్కార మార్గాలు, వ్యవసాయ, చేనేత, గ్రామీణ సంబంధిత అంశాలపై అవగాహన కలిగించే వ్యాసాలను ప్రచురిస్తూ ఆనతి కాలంలోనే ప్రజాపక్షం వహించే పత్రికగా ప్రశంసలను అందుకుంది. కృష్ణాపత్రిక ప్రజల్లో కదలికను తీసుకువస్తుందని గమనించిన బ్రిటిష్ప్రభుత్వం అది తమ ఉనికికే ప్రమాదం అనిభావించి, పత్రికను నిషేధించడానికి ఎన్నో ప్రణాళికలు వేసింది. 1930 శాసన ఉల్లంఘన ఉద్యమ సమయంలో బ్రిటిష్వారికి ప్రెస్నిర్వాహణ శిస్తుకట్టని కారణంగా ప్రభుత్వఆగ్రహానికి గురై కృష్ణాపత్రిక మూతబడిపోయింది. కొంతకాలం తర్వాత మరల గుడ్లూరికృష్ణారావుగారిసంపాదకత్వంలో 1945 వరకు ఈపత్రిక కొనసాగింది. ఈపత్రికకు సంపాదకులుగా ప్రముఖులైన కొండావెంకటప్పయ్య, ముట్నూరు కృష్ణారావు, కాటూరి వెంకటేశ్వరరావు, కమలాకర వెంకటేశ్వర్లు, రావూరు సత్యనారాయణరావు వ్యవహరించారు. కృష్ణాపత్రికలో ఏఅంశమైనా ప్రచురితమైందంటే ప్రజలు ఆవిషయాన్నిఅంతగావిశ్వసించేవారు. అటువంటి ఉన్నత ప్రమాణాలతో కృష్ణాపత్రికను నడిపేవారు. కృష్ణాపత్రికలో శ్రీతోటవెంకటేశ్వరరావుగారు చిత్రకారులుగా పనిచేసేవారు. ఆయన గీసిన చిత్రాలు పత్రిక అందాన్నిమరింత ద్విగుణీకృతం చేసేవి. ఆనాటికాలంలో కృష్ణాపత్రికలో తమ వ్యాసాలు అచ్చువేయబడ్డాయి అంటే ఎంతోగొప్పగా భావించేవారు. అంటే ఏస్థాయిలో సాహిత్య విలువలు ఉంటే కృష్ణాపత్రిక ఆమోదించి, ప్రచురిస్తుందో మనకు అవగతం అవుతుంది. ప్రముఖ పాత్రికేయుడు పిరాట్ల వెంకటేశ్వర్లుగారు ఈ పత్రికను తర్వాత దినపత్రికగా మార్చడం జరిగింది. ఈ పత్రిక భాషాపరిరక్షణలో, భాషపట్ల మమకారాన్ని, సాహిత్యం పట్ల అభిరుచి కలిగించడంలో తోడ్పడిన ఉత్తమమైన సాహిత్య పత్రికగా చెప్పుకోవచ్చు.

తెనుగు:

నిజాం నిరంకుశ పాలనలో ఎటువంటి సౌకర్యాలులేని ఒకపల్లెటూరు నుంచి ఒద్దిరాజు సోదరులైన సీతారామచంద్రరావు ,రాఘవ రంగారావులు 1922లో మహబూబ్బాద్తాలూకాలోని ఇనుగుర్తి గ్రామం నుంచి తెనుగు పత్రికను ప్రారంభించారు. పత్రిక నడపడంలో ఎటువంటి అనుభవం లేకుండానే పత్రిక నడపటానికి ముందడుగు వేశారు. పత్రికా రచన ప్రారంభం చేశాక ఊళ్లో కొంత మంది యువకులకు పత్రిక రంగం పట్ల అవగాహనా శిక్షణను ఇచ్చి వారిని తెలుగు పత్రికలోకి తీసుకున్నారు. ఈ పత్రికలో వార్తలు, కథలు, పద్యాలు, వ్యాసాలు ప్రచురించేవారు. ఈ పత్రిక నిర్వహణ కోసం ఒద్దిరాజు సోదరులు, ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు అయిన కాశీనాథునినాగేశ్వరరావు గారిని కలిసి వారి నుంచి కొన్ని మెలకువలు నేర్చుకున్నారు. తర్వాత ముట్నూరికృష్ణారావు పంతులుగారి సూచనలు, సలహాలతో పత్రికను ప్రామాణికంగా తయారుచేసి ప్రచురించేవారు. ఈ పత్రిక ప్రతి ఆదివారం వెలువడేది. 12 పేజీలతో పత్రిక రూపొందించ బడింది. ఒక పేజీలో ప్రకటనను, మరోపేజీలో వారివిజ్ఞాన ప్రచారిణి గ్రంథమాలలో అచ్చయిన పుస్తకాల వివరాలు పొందుపరిచేవారు. మరోపేజీలో సంపాదకీయ వ్యాసాలు ప్రచురించేవారు. సూర్యుని బొమ్మపై నిజాంరాజు టోపిఉన్న ముద్రికను చేర్చేవారు. తెనుగు పత్రిక అనే పేరుతో పాటుపైన Registered

Nizams No. 4 Registered No. M 1921 అని రాసేవారు. మహాభారతంలోని నివార్తయందుజగమువర్ధిల్లుచున్నదిూ అనే పద్యాన్ని శీర్షికగా పెట్టేవారు

ఈ పత్రిక పంపిణీ చేయడానికి ఆ కాలంలో రవాణా సౌకర్యాలు, తపాలసౌకర్యం అంతగా ఉండేది కాదు. అటువంటి దుర్భరమైన పరిస్థితుల్లో కూడా ప్రతిరోజు ఒద్దిరాజు సోదరులు తమ సైకిళ్ళపైన పత్రికలు వేసుకుని ఊరురాతిరుగుతూ ఉచితంగా పంపిణీ చేసేవారు. ఈ విధంగా ఒద్దిరాజు సోదరులు ఎంతో శ్రమించి ఈ పత్రికను తీసుకువచ్చి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చారు. తెనుగు పత్రిక ఆ రోజుల్లో ఎంతో విజయవంతంగా నడుస్తూ ప్రజల్ని వారి ఆలోచన దృక్పథాన్ని సమూలంగా మార్చివేసి ఒక మంచి మార్పుకు శ్రీకారం చుట్టింది.

భారతి:

ఆంధ్రపత్రిక సంపాదకులు, దేశోద్ధారక బిరుదాంకింతులు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారిచే స్థాపించబడిన సాహిత్య పత్రిక భారతి. భారతి పత్రిక తొలిసంచిక 1924వ సంవత్సరంలో వెలువడింది. సాహిత్య అంశాలు, పరిశోధన పత్రాలు, భాషా సంబంధిత అంశాలు, కథలు వంటి వాటిని ఈ పత్రిక ప్రచురించేది. మల్లంపల్లి సోమశేఖరశర్మ, గన్నవరం సుబ్బరామయ్య, గిడుగుసీతాపతి, ప.ఙ. ప్రసాదరావు, పిలకాగణపతిశాస్త్రి, తిరుమల రామచంద్రయ్య వంటి ప్రముఖులెందరో ఈ పత్రికకు సహాయ సంపాదకులుగా వ్యవహరించారు. తెలుగు సాహిత్యంతోపాటు సంస్కృతం, చరిత్ర, పురాతత్వ, శాసనాలు అనే అంశాలపై విమర్శనాత్మక, పరిశోధనాత్మక వ్యాసాలను భారతి పత్రిక ప్రచురించేది. ఈ పత్రిక ధాటికి ఇతర సాహిత్య పత్రికలు తట్టుకోలేక పోయాయని, అంటే అంతగా భారతి పత్రిక సుదీర్ఘకాలంపాటు ఉన్నమైన ప్రమాణాలతో నడిపించటమే ప్రధాన కారణమని, ఆప్రమాణాలే పత్రికకు అశేష పాఠకాదరణను కలిగించాయి. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వాలను ఈ పత్రిక ప్రచురించేది. గేయ, వచన, స్మృతి కవిత్వంలాంటి ఆధునిక సాహిత్య ధోరణులను కూడా పత్రిక ప్రోత్సహించేది. భారతి పత్రికలో రచనలు ప్రచురితమయ్యాయి అంటే అవి ఎంతో ప్రామాణికతను సంతరించుకున్న రచనలు అని పాఠకులు విశ్వసించి ఆదరించేవారు. ఈ పత్రికలో ప్రముఖులు తిరుమల రామచంద్ర, విద్వాన్విశ్వం వంటివారు వివిధ బాధ్యతల్ని నిర్వర్తించారు. 1974లో రజతోత్సవం, 1984లో వజ్రోత్సవం జరుపుకున్న భారతి పత్రిక తెలుగు భాషా సాహిత్యాలకు పట్టంకట్టి , సాహిత్య పత్రికల్లో తలమానికమైంది. తెలుగు సాహిత్యంలోని ప్రతి ప్రక్రియను స్పృశిస్తూ , ఔత్సాహిక రచయితలను ప్రోత్సహిస్తూ, ఉత్తమ రచనలకై పారితోషికాన్ని ప్రకటించింది. శారద వంటి సాహిత్య పత్రికలు వెలసినప్పటికీ, సాహిత్య కృషిలో భారతి పత్రిక స్థాయిని అందుకోలేకపోయాయి. అముద్రిత గ్రంథచింతామణి పత్రిక వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ఆ పత్రిక ప్రేరణతో భారతి సాహిత్యానికి ఎనలేని సేవ చేసింది.

గోలకొండపత్రిక:

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలచిన గోల్కొండ పత్రికను సురవరం ప్రతాపరెడ్డిగారు 1926లో మే 10న స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం పరిపాలన కాలంలో తెలుగు పత్రికలు నడపటమే క్లిష్టమయే పరిస్థితుల్లో సురవరం ప్రతాపరెడ్డిగారు గోల్కొండ పత్రిక స్థాపనకు పూనుకోవడం నిజంగా ఒక సాహసమే. ఈ పత్రిక స్థాపనలో సురవరం ప్రతాపరెడ్డిగారు అనేక ఒడిదుడుకులను ఎదుర్కున్నారు. బ్రిటిష్ రెసిడెన్సీ వాళ్ళు పత్రిక స్థాపనకు నిరాకరించిన సమయంలో కొత్వాల్వెంకట్రామారెడ్డి ఆర్థిక సాయం చేసి పత్రిక స్థాపనలో ప్రముఖ పాత్ర వహించారు. ట్రూప్బజార్లోని ఒకచిన్న పెంకుటింటిలో ఈ పత్రికను ప్రారంభించి, మేనేజర్గా సంపాదకుడిగా, ఉప సంపాదకుడిగా, కంపోజర్గా, ప్రూఫ్రీడర్గా పత్రిక నిర్వాహణలో అన్నీ తానై వ్యవహరించారు. పత్రిక ఆవశ్యకతను , ఆ పత్రిక సమాజంలో ప్రభావవంతమైన మాధ్యమంగా పనిచేస్తున్న తీరును గ్రహించి, ఆ రోజుల్లో పత్రిక నిర్వాహణలో సహాయపడటానికి ఎవరూ ముందుకు రాకపోయిన గోల్కొండ పత్రికను ఎంతో సమర్థవంతంగా నడిపించారు.

గోల్కొండ పత్రిక పనిచేసే తీరు, ప్రజల్లో ఈ పత్రిక కలిగించే చైతన్యం, బ్రిటిష్ప్రభుత్వానికి మింగుడు పడలేదు. దాంతో ఈ పత్రికను అణచివేయడానికి ప్రయత్నిస్తే, మాడపాటి హనుమంతరావుగారి చొరవతో వారి సహాయసహకారాలతో పత్రిక విజయవంతంగా తన కార్యకలాపాలు సాగించింది. గోల్కొండ పత్రిక వారానికి రెండుసార్లు (బుధ, శని) వారాల్లో ప్రచురించబడేది. ఈ పత్రికలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ వార్తలు ప్రచురించేవారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, సాహిత్యానికి సంబంధించిన అంశాలకు ఈ పత్రిక పెద్దపీట వేసింది. గోలకొండ పత్రికలో ఆనాటి తెలంగాణ సామాజిక వాతావరణాన్ని చిత్రించే అంశాలపై ఎన్నో సంపాదకీయ వ్యాసాలు ప్రచురించబడేవి. తెలంగాణ సమాజానికి ప్రతీకగా గోల్కొండ పత్రికను చెప్పుకోవచ్చు.

నిజం పరిపాలన కాలంలో పాలన వ్యవహారాలన్నీ ఉర్దూభాషలోనే జరుగుతున్న తరుణంలో, తెలుగు భాష మాట్లాడటమే క్లిష్టతరం అయిన పరిస్థితుల్లో, తెలుగుభాష, సాహిత్య, సాంప్రదాయాల అస్తిత్వపరిరక్షణకు ఈ పత్రిక శ్రీకారం చుట్టింది. తెలుగుభాషా సాహిత్యాలకు సంబంధించిన ఎన్నో అంశాలు ప్రచురించి భాషాభిమానాన్ని పెంపొందించిన పత్రిక గోల్కొండ పత్రిక. నిజాంనిరంకుశ పాలనలో ప్రజా సమస్యలపై చర్చించుకోవడానికి కూడా అవకాశంలేని గడ్డుపరిస్థితుల్లో ప్రజల సమస్యల పరిష్కారమార్గాలకు, నిజాం పాలనలోని దురాగతాలను, పాలనా వ్యవస్థలోని లోపాలను ఈ పత్రిక నిర్భయంగా, నిక్కచ్చిగా ఎంతో ధైర్యంగా ప్రచురించి, ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని తీసుకురావడంలో ఈ పత్రిక పాత్ర ఎంతో కీలకం. ప్రజా పక్షం వహించిన పత్రికగా గోల్కొండ పత్రిక పాఠకుల హృదయాల్లో ప్రామాణికతకు నిలువెత్తు

(మిగతా 42 వ పుటలో)

పరిశోధనా పత్రం

నల్లబోతుల అరుణ్ కుమార్
9441737735

తెలుగు దళిత కథా సాహిత్యము - అంబేద్కర్ దృక్పథం

సమాజ హితాన్ని చేకూర్చేది సాహిత్యం. ఇందులో అనేక ప్రక్రియలు ఉన్నాయి. అలాగే అనేక సాహిత్య వాదంలో ఉన్నాయి.మొత్తం తెలుగు సాహిత్యంలో దళిత కథ సాహిత్య ప్రక్రియకు ప్రత్యేక స్థానం ఉంది. కథ సమాజంలోని పూర్వ, ప్రస్తుత పరిస్థితులను, సమస్యలను, మానవీయ సంబంధాలను ప్రతిబింబ చేస్తాయి. దళిత కథలలో దళిత జీవితాన్ని చిత్రించిన కథలు మనకు ఎక్కువగా కనిపిస్తాయి. కథా రచయిత ఏ ప్రాంతం వాడు, ఏ కులం వాడు అని చూడడం కన్నా కథ, వస్తువుకు, ప్రాధాన్యతకు ఇచ్చినాడా లేదా అనే సంగతి మనం గుర్తించాలి.ఆ కథలు నాటి గాథాసప్తశతి నుండి బృహత్కథలు, మంజీర కథలు, కాశీమజిలీ కథలు, ఇనాక్ గారు రాసిన కథలు వచ్చిన కథలు సమాజాన్ని అలరింపజేసినవి అని చెప్పవచ్చు.

తెలుగు కథా సాహిత్యంలో అనేక వాదములు ఉన్నాయి అందులోభాగమైనదే దళిత సాహిత్యము. ప్రస్తుతము తెలుగు సాహిత్యంలో దళిత కథలలో ముఖ్యంగా ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, సంపాదకత్వంలో కే. లక్ష్మీనారాయణ సంకలనంలో వచ్చిన దళిత కథల సంపుటి 'సమిధలు' (చిలుకూరి దేవపుత్ర), బంచరాయి(బోయ జంగయ్య), జీవనాదులు (శాంతి నారాయణ), మకర ముఖం (సింగమనేని నారాయణ) గార్ల కథలపై అంబేద్కర్ దృక్పథం ఎలా ఉన్నదో తెలపడమే నా వ్యాసం ముఖ్య ఉద్దేశం.

దళిత పరిచయం

దళితుడు అంటే ఖండింపబడినవాడు, విలువేయబడినవాడు, అస్పృశ్యులు అని అర్థం ఉంది. దళితుడు అంటే ఎవరైతే ఆర్థికంగా సామాజికంగా సాంఘికంగా వివక్షతకు గురవుతుంటారో వారే దళితులు.ఆచార్య కొలకలూరు ఇనాక్ గారి దృష్టిలో దళితుడు అంటే పెట్టుబడి బూర్జువాదారులు చేతిలో నలిగి మనిషికి కనీస అవసరాలకు నోచుకోకుండా ఉండే అస్పృశ్యతను అనుభవిస్తున్నటువంటి చాకిరీ కింద నలుగుతుంటున్నారు వారందరూ దళితులే అంటారు. అంటే మాదిగ మాల కాకుండా ఇతర కులాలలోని వారు కూడా ఈ కోవ కోస్తారని అర్థమవుతుంది ఇక్కడ దళితుల జీవన స్థితిగతులను గురించి తెలిపే కథలు దళిత కథలు మొట్టమొదటిసారిగా దళితులు జీవితాన్ని చిత్రించిన కవి శ్రీపాద సుబ్రమణ్య శాస్త్రి గారు. వ్యక్తికి విశిష్టమైన భౌతిక సామాజిక అనుభవాలను అనుభవింపజేసి వరుసగా కులాన్ని గుర్తించిన క్రమం లో చిలుకూరి దేవపుత్ర, నాగప్పగారి సుందర్రాజు, పులికంటి కృష్ణారెడ్డి, కేతు విశ్వనాథ్ రెడ్డి, సింగమనేని నారాయణ, ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు వంటి వారిని దళిత కథ రచయితలగా గుర్తించవచ్చు. దళితులను దళితులు రాస్తే దళితులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎన్నో రకాలుగా వివక్షతకు గురవుతారు వాటన్నిటిని క్షుణ్ణంగా తెలుపుతారు. వాటి నుండి గుణపాఠం నేర్చుకొని ఏ విధంగా వాటిని ఎదుర్కోవాలో తెలుపుతారు అని అంతకుముందు చైతన్యవంతంగా ఉంటాయి. దళిత సాహిత్యము 1985 ఆగస్టు 6న జరిగిన చుండూరు సంఘటన తరువాత ఆదిమిపట్టిన బుగ్గ మాదిరి దళిత చైతన్యము సమాజంలో ఊడ్చి కొట్టుకుంది. ఈ దళితఉద్యమ స్ఫూర్తితో అన్ని ప్రాంతాలలో కూడా దళిత కథ సంభవన సారంగను, గుణాత్మకంగానూ ఆకస్మికంగా మార్పుకు లోనైంది రాయలసీమలో అయితే పులి కంటి కృష్ణారెడ్డి రాసిన దళిత కథలు ఎవరు రాయలేదు, ఏ ప్రాంతంలోనూ రాయలేదని చెప్పవచ్చు. 1991 లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి శత జయంతి సందర్భంగా ఉత్తరాది నుండి తెలుగు రాష్ట్రానికి వచ్చిన కాన్సిరాం ఉద్యమమునకు మనకు ముందుగా కనిపిస్తుంది మహారాష్ట్ర నుండి మొదటిసారిగా దళిత చైతన్య కథలు తెలుగు ప్రాంతాల్లోకి దళిత జీవితాల్లోకి ప్రవేశించాయని చెప్పవచ్చు. ఆ తరువాత మందకృష్ణ మాదిగ గారు దండోరా ఉద్యమాన్ని పెట్టిన తర్వాత దళిత ఉద్యమం ఒక సునామీ లాగా ఊపందుకుంది. అనేక కథలు వచ్చినాయి అంతకుముందు దళిత చైతన్యము రాలేదంటే వచ్చింది అదే బోయి జంగయ్య, ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు, శిఖామణి భాగ్యరెడ్డి సంత రవిదాస్ డాక్టర్. సి.శివన్న, చల్లపల్లి స్వరూప రాణి, మొదలైన వారి రచనలు దళిత వాదానికి. దళిత కథలకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిపెట్టాయి.

ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు గొప్ప కవి రచయిత కథకుడు నాటక రచయిత గొప్ప విమర్శకుడు జానపద విమర్శకుడు. 1960 తర్వాత అభ్యుదయ దృక్పథంతో విమర్శను రాసి దళితవాదిగా గుర్తించ బడినాడు. అలాగే తండ్రికి తగ్గ కూతురుగా సమ సమాజ స్థాపకురాలుగా ఆచార్య మధుజ్యోతి గారు కూడా మంచి రచనలు రాసినారు వీరు ప్రస్తుత ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉప కులపతిగా పనిచేస్తున్నారు. దళిత కథలలో ఎక్కువగా అస్పృశ్యత, కనబడుతుంది ఇది కేవలం కుల సమస్య కాదు, అణచివేయబడడానికి చేసే ప్రయత్నమే, ఇది చాలా దారుణం, మనుషులను సంఘ హింసించడం, శారీరకంగా మానసికంగా దళిత స్త్రీని లైంగికంగా నొప్పించి లొంగక తీసుకోవడం బలత్కారం వంటి నీచ సంస్కృతిలో ఉన్న సమస్య దానిని అధిగమించడానికి దళితులు ప్రయత్నం చేస్తే అది సమాజ ధిక్కారం అవుతుంది. అలాంటి తరుణంలోనే దళితులు సమాజంపై ఎదురు తిరుగుతారు అప్పుడు ఉన్నత కులాల వారు వీరి పై నక్సలైట్లు అని నింద మోపుతారు, నిజానికి దళితులను అనుభవిస్తున్న వ్యక్తి వెట్టి చాకిరి. బానినత్వం, అస్పృశ్యత, అంటరానితనం అనే మతమూఢాచారాలనుకు ఎదురు తిరిగితేనే ఇది నిర్మాణం అవుతుంది.

అంబేద్కర్ గారి దృక్పథం

అంబేద్కర్ దృక్పథం " సమీకరించు"" బోధించు"" పోరాడు" అనే మూడు సూత్రాలు సమాజంలో జరుగుతున్న దళిత బహుజనులకు ప్రజలకు ఈ సూత్రాలను బలమైన. వాటి ఆశయ సాధన కోసం ఆయన జీవితాంతం శ్రమించాడు. ఎవరైతే పీడిత తాడిత జనులున్నారో వాళ్లందరినీ చోట సమీకరించు, వారికి విద్య అనే జ్ఞాన బోధ చేసి ఆ తరువాత వాళ్లను వదిలితే వాళ్లే తమ హక్కుల కోసం పోరాడుతారు అనేది ఈయన దృక్పథం. అందుకే భారత రాజ్యాంగంలో ప్రతి కులానికి సమతుల్యాన్ని కలిగించాడు.

కథా పరిచయం

తెలుగు కథానిక పదిన్నర దశాబ్దాలు పూర్తి చేసుకున్నది. ప్రతి దశాబ్దంలోనూ దళిత సమస్యను విమర్శించకుండా కథలు వస్తున్నాయి సమాజ పరిణామంతోపాటు సమాజానికి సమస్యపై ఆయా ప్రాంతాల అస్తిత్వంపై అందులోనూ దళితుల సామాజికంగా రుగ్మతలపై కథలు వస్తున్నాయి ఇలా వచ్చిన కథలలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి గారి సంపాదకత్వంలో వచ్చిన "దళిత కథల సంకలనం" సమిధులు, బంచరాయి, జీవనాడులు, మకర ముఖం కథలపై అంబేద్కర్ దృక్పథం ఎలా ఉందో చూసి ప్రయత్నం చేశాను

మొదటి కథ (సమిధులు)

చిలుకూరు దేవపుత్ర గారి " సమిధులు" కథలో దళిత మూలాలను పెలిగించి వేసినది గ్రామ రాజకీయాల్లో అగ్రవర్ణాల వైపు బాటలు మాదిరిగా పాల్గొనే వారి చేతనే అన్యాయంగా హతమైన దళిత తండ్రీ కొడుకుల దుస్థితి స్పష్టంగా కనిపిస్తుంది కొల్లప్ప చదువు కొని ఉంటే ఇలా జరిగేది కాదు నమ్మినవారికి ప్రాణం ఇవ్వడానికి కూడా వెనకాడని కులం మాదిగ కులం. అదే పెద్ద కులాల వాళ్లకు ఒక వరం. వెంకన్న అనే వ్యక్తి అందరూ సంఘటితంగా ఉంటే పెద్ద కులాల వాళ్లు ఏమి చేయలేరన్న నిజం. అండ బలం, కండబలం ఉన్న పెద్ద కులస్తులు మాట మీద నిలబడరు అనే దానికి నిదర్శనమే ఈ కథ ఇందులో సంఘటితంగా పోరాటమని పరోక్ష సూచిక అంబేద్కర్ దృక్పథంలోని. ఇందులో దళిత జీవిత చిత్రనా ఘర్షణ నుండి విడిదీయరానిది అందుకే చిలుకూరి కథలో ఘర్షణలో మొదలై ఘర్షణ లోనే నిలిచిపోతాయి ఇతనివీ దిక్కరం వైపు గాని, ముక్తి ముక్తియుక్తమైన హింస వైపు కొనసాగవుఇది అతని జీవితానుభవం నుంచి వచ్చిన కథ.

రెండవ కథ(జీవనాడులు)

జీవనాడు కథలోయకుడు గంగడు. ఇతడు ఎంత శాంతి పరుడో విశ్వాసపాత్రుడో అంత కోపస్తుడు నిజ నిజాలు తెలిసి ప్రవర్తించే వివేకవంతుడు. మాదిగలు సాంస్కృతికంగా కూడా ఎదవ కూడదని పెద్ద కులాల కుట్రను సైతం దిక్కరించిన వ్యక్తి, నమ్మినవారు నట్టేట ముంచుతారని ఊహించిన వ్యక్తి. చదువుకున్న అల్లుడుకు అవమానం జరిగితే సహింప చేయాలని వ్యక్తి చివరకు తన కులం వాళ్ల నుంచి సంఘటితపరిచి. తక్కువ కులం వాళ్ల ను కక్కసు దారిలో ఎలా ఎదురు తిరిగి నడివీధిలో ఊరేగింపుగా నీతి అవమానం పరచిన యజమానిని కూడా నడి వీధిలో పోతే అవమానపరిచిన యాజమానిని కూడా ధిక్కరించడం కథలో కనిపిస్తుంది. అంబేద్కర్ గారి పోరాడు అనే దృక్పథం బాగా కనిపిస్తుంది వారిని అంటరాని వాళ్లను రానీయలేని మంచినీటి బావి దగ్గర రానివ్వనందుకు అందరూ సంఘటితమై నీటిని తెచ్చుకుంటారు

మూడవ కథ(బంచరాయి)

బోయ జంగయ్య గారి బంచరాయి కథ కుల సంబంధమైన కథ, అందులో ఆర్థికపరమైన అంటే భూ వివాదమైన కథ కాస్త కూర్చో చదువుకున్న వ్యక్తి గోపాల్ ఇతనికి లోకజ్ఞానం తెలుసు. తమ జాతికి సహాయం చేయాలన్న తపనను. ఆ ఊరి పటేల్,రంగారావు,ముస్కారి మాదన్న, రామిరెడ్డి, గొల్ల వీరయ్య చెడగొడతారు మన్యం భూములు పేదోళ్లకు పంచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విరమింప చేస్తారు. మన్యం భూమి భూమిలో దేవత అది అరిష్టమని కర్మ సిద్ధాంతం అమలు పరచడానికి ప్రయత్నం చేస్తారు అందులో వారు సఫలీకృతమవుతారు. రాత్రిపూట మాదిగ గిరికి అగ్గిపెట్టిచ్చి. మీరు మన్యం భూమిని చదును చేసే అందుకే మీ కొంపలు కాలిపోయాయని అబూతక కల్పన కథను అల్లుతారు గోపాల్ మాదిరిగా బోధించి సమైక్యపరిచి సంఘటితంగా పోరాడి ఉంటే అంబేద్కర్ ఆశయం నెరవేరేది భూమి మాదిగలకు దక్కేది. వారు హాయిగా నిద్ర పోయేవారు.

నాలుగో కథ (మకర ముఖం)

సింగమనేని నారాయణ గారి మకర ముఖం కథలో ఇద్దరు మాసార్లు దళితులే కావడం విశేషం ఇద్దరు మాస్టర్లు కులవివక్షతకు గురైన వారే. ఇక్కడ దళితుల మీద సామాజిక దృష్టిని చక్కగా చిత్రించినాడు ఇద్దరు సమాజానికి ఎదురు తిరగాలనుకున్న వాళ్లే దానికోసం ఎదురు చూస్తున్నా వాళ్లు. ఒక్కరికి ఒకరు ముఖం చూస్తూ కొన్నప్పుడు లోలోపల కుంగిపోయిన వాళ్లు చివరికి దిక్కర స్వరాన్ని వినిపించి కుల వివక్షతను పారద్రోలడానికి తోడ్పడిన వారే అదే అంబేద్కర్ దృక్పథం.

ముగింపు

పైన చర్చించిన నాలుగు కథ లలో మొదటి రెండు కథలు ధిక్కరించిన కథలే తిరుగుబాటు తత్వం కలిగినవే మూడవది పురుషుల తిరుగుబాటు తత్వం నాలుగోది సాంఘిక తిరుగుబాటు తత్వాలపై కలిగినది ఈ నాలుగింటి కథలపై అంబేద్కర్ దృక్పథం స్పష్టంగా కనిపిస్తాయి. అలాగే ఈ కథలలో మార్క్సిజం, ఫ్యూడలిజం, అంబేద్కరిజం అనే సిద్ధాంతాల నుంచి దళితుల సమస్యలకు పరిష్కారం చూపిన దళిత కథలే ఇలాంటి మరెన్నో కథలు నాటకాలు ఉద్యమాలు మరిన్ని రచనలు రావాలని ఆశిస్తున్నాను.

ఆధార గ్రంథాలు;

1. తెలుగులో కవితోద్యమాలు – తెలుగు అకాడమీ హైదరాబాద్
2. కథ శిల్పం – వల్లంపాటి వెంకట సుబ్బయ్య
3. దళిత కథల సంకలనం– ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి. కే. లక్ష్మీనారాయణ
4. తెలుగు సాహిత్య చరిత్ర– జి నాగయ్య

రచయిత అనంతపురం, తెలుగు మరియు తునాత్మక సాహిత్య శాఖ, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థి

పరిశోధనా పత్రం

రాగ్యానాయక్ ఆడావతు
9133220230

నవ్య కవిత్వానికి వెలుగు బాటలు గురజాడ రచనలు

తెలుగులో నవ్య సాహిత్యోద్యమానికి నాంది పలికిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు. ఈయన విశాఖపట్టణం సమీపంలోని రాయవరం గ్రామంలో 1862 సెప్టెంబరు 21న జన్మించాడు. బి.ఏ వరకు చదివిన గురజాడ అధ్యాపకుడిగా, డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ గుమస్తాగా, చివరలో విజయనగర సంస్థాన పరిశోధకునిగా పనిచేశాడు. పాశ్చాత్య సాహిత్య అధ్యయన స్ఫూర్తితో తెలుగు సాహిత్యానికి అదుగుజాదగా నిలిచాడు. గురజాడ 1888లో సారంగధర ఇంగ్లీషు పద్య కావ్యం, 1910 లో తెలుగు తొలికథానిక అని చెప్పుకునే దిద్దుబాటును 1897లో తెలుగు సాహిత్యంలో అజరామరమైన కన్యాశుల్కం నాటకాన్ని రచించారు. గిడుగు రామమూర్తిగారి వ్యావహారిక భాషోద్యమానికి ఆచరణపూర్వకమైన రచనగా కన్యాశుల్కాన్ని తీర్చిదిద్దాడు. ముత్యాలసరాలు అనే సరళమైన కొత్త ఛందస్సులో రాసిన కవితలు నవ్యకవిత్వానికి వెలుగుబాటలు బిల్హణీయం, కొండుబొట్టియము నాటకాలు, వ్యాసచంద్రిక, మీ పేరేమిటి, మెటిల్డా మొదలైన కథలను రచించాడు. సార్వజనీనతకు తార్మాణమైన రచనలు చేసిన దార్శనికుడు గురజాడ అప్పారావు.

1910 నుంచి చివరి శ్వాస పీల్చే వరకూ గురజాడ సాహిత్య వ్యాసంగం బహుముఖంగా విస్తరించింది. మాత్రాఛందస్సులో ముత్యాలసరాలు కూర్చి కవితా ఖండికలను వెలయించారు. సామాజిక వ్యవస్థను చిత్రిస్తూ కథలు రచించారు. భాషా సాహిత్యాలు గురించి వాడుకభాష కావ్య భాష కావాలనే పట్టుదలతో వ్యాసాలు వ్రాశారు. జీవద్భాషను పరిరక్షించే ధర్మయుద్ధంలో గిడుగువారితో కలిసి పోరాడారు. ముందుతరాల వారి కోసం విద్యావిధానంలో పాఠ్యగ్రంథాల నిర్ణయంతో పండిత ప్రకాండుల వైఖరిలో రావలసిన మార్పులను గురించి ఉపన్యసాలిచ్చి నివేదికలు సమర్పించారు. తన దిన చర్యలను మాత్రమేకాక తాను జీవిస్తున్న కాలానికి వ్యాఖ్యాన ప్రాయంగా డైరీలు వ్రాసుకున్నారు. తన మెదడులో మెదిలే భావాలను లేఖల ద్వారా మిత్రులకు ప్రముఖులకు తెలియజేశారు.

ముత్యాల సరాలు రచనతో గురజాడ తెలుగులో నవశకం ప్రారంభించారు. తన సాహిత్యం ఏ ప్రయోజనాల కోసం ఏ ఆదర్శాల కోసం ఏ జీవిత తత్వాన్ని ప్రతిపాదించడం కోసం, ఏ ప్రమాణాలను సాధించడం కోసం అంకితమయిందో గురజాడ స్వయంగా చెప్పుకున్నారు. తెలుగులో నవ్య రీతులకు నూతన ప్రమాణాలకు ప్రయత్నించిన మొదటి కవిని నేనే. నా కావ్య కళ నవీనం. కావ్య ఇతివృత్తాలు భారతీయ కవితలో నేను ఉత్తమ ప్రయోజనాలను ఉపలక్షించాను. జీవితాన్ని నూత్న దృక్పథంతో దర్శించి కథా కవితా రూపంలో దాని తత్వాన్ని అన్వయించడానికి ప్రయత్నించాను. నా కా కళల పట్ల జీవితం పట్ల కొన్ని ఆదర్శాలున్నాయి. అను మాటలు గురజాడ ఆత్మవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నాయి

గురజాడ రచించిన కవితా ఖండికలు 12 ఉన్నాయి. విశాలాంధ్ర ప్రచురణాలయం వారు ప్రచురించిన ముత్యాలసరాలు అనే సంపుటిలో 10 గురజాడ రామాదాసు ప్రచురించిన ముత్యాల సరములు చిన్న కథలు అనే పుస్తకంలో ఉన్నా పంచమజార్జి పట్టాభి షేకాన్ని ప్రస్తుతించే గేయం ఒకటి విజయనగరం మహారాజా విజయరామగజపతి నిర్మించిన కోరుకొండ ను గురించిన గేయం మరొకటి కలిపితే మొత్తం 12 గేయాలవుతాయి.

1. దామన్ పితియస్ 2. లవణరాజు కల 3. కన్యక 4. పూర్ణమ్మ

దామన్ పితియన్ గ్రీకు కథా వస్తువు ఆధారంగా ఆదర్శమైత్రిని బోధించే కథాత్మక ఖండకావ్యం డామిన పితియస్. సుఖసంతోషాలు పంచుకోవడానికి బంధువులు చల్లగా జారుకుంటారు. సుఖాల్లోనే కాక కష్టాల్లోను భాగం పంచుకొని అవసరం వచ్చినప్పుడు ప్రాణమిచ్చే మిత్రుదే నిజమైన మిత్రుడు. త్యాగమనేది ఉత్తమ ఆదర్శమే కావచ్చు. త్యాగమైనా జీవిత వాస్తవానికి దూరం కాకూడదు. త్యాగం చేయవలసిన వ్యక్తి వివాహితుడైతే అందుకు అర్ధాంగి అంగీకారం పొందడం అవసరమని పితియస్ సతీమణి ద్వారా గురజాడ వ్యక్తం చేస్తాడు. ఆమె కొన్ని మౌలికమైన ప్రశ్నలు వేస్తుంది. ఆమె మాటలు రాజుకు కూడా కనువిప్పు కలిగిస్తాయి. చావు నిత్యం తాను చచ్చి తన మిత్రుడు దామను బతికితే ప్రజలకు మేలు కలుగుతుంది.

బ్రతికి చచ్చియు ప్రజలకెవ్వడు ప్రీతి కూర్చునో వాడెధన్యుడు అని భావిస్తాడు పితియస్ చావు నిత్యమని ఎప్పుడైనా ఒక్కటేనని చావ సిద్ధపదేవారెవరైనా ఉంటారా? దేనికైనా సమయం సందర్భం ఉంటుంది కదె మొన్నటి అన్నం ఈ రోజు తినగలమా అని ప్రశ్నిస్తుంది. పితియస్ భార్య. మనిషే చావే రాజుకి ఇష్టమైన రోజు ఎందరు చావడం లేదూ ఆ చావులతో ఆయనకు తృప్తి లేదా తప్పు ఒకచోట దండన మరొక చోటనా అది ఓప్పే అని రాజుకుతోస్తే దామనుకు బదులు తన ప్రాణమిస్తానని ఆమె అంటుంది. ఆమె మాటలు విని రాజు

విద్యలందలి మాయమర్మము
దిద్ది చెప్పిందబల యొకతె
విద్య లెరుగని ప్రేమ భారమును వింతగా చూపెన్
'వినగ తగినది వింటి నిచట
కనగ తగినది కాంచి నాడను
మనుజులిద్దరు మగువ యొక్కతే
మాన్యులీ జగతిన్'

అని ప్రస్తుతిస్తాడు.

ఆలఘు రాజ్యం కంటే ప్రేమ సంపద గొప్పదనే సత్యాన్ని రాజు గ్రహిస్తాడు.

లవణరాజు కల: జ్ఞానవాశిష్టంలోని లవణోపాఖ్యానం ముడి పదార్థంగా విరచితమైన కథా కావ్యం లవణరాజుకల. ఈ కథ

ఆధారంగా గురజాడ అనుభూతిని విశ్లేషించి చెప్పలేని శుష్క పాండిత్యాన్ని నిరసిస్తున్నారు. వర్ణధర్మ ముఖ్యంగా అంటరాని తనం మానవుడు సృష్టించిన అధ్మరమని కేవలం ఒక కులంలో పుట్టినంత మాత్రాన జ్ఞానం అలవడదని జ్ఞానం ఒక జాతి గుత్త సొత్తు కాదని గురజాడ సందేశం. లవణుడు ఇంద్రజాలికుడిచ్చిన ఉత్తమాశ్వాన్ని అధిరోహించి వింతలోకాలు తిరిగి జనాంతర బంధాలు వింత అనుభూతులు పొంది ఏడు నిమిషాల్లో ఏడులెన్నో గడపి తిరిగివస్తాడు. ఆ అనుభూతుల నుంచి వేరుపడలేక పటు విషాద సమాకు లేక్షణుడై స్వప్న వృత్తాంతాన్ని కొలువులోని వారికి వినిపిస్తాడు. అడవిలో మాలెతకు లవణునికి జరిగిన సంభాషణలో వర్ణధర్మం అధర్మధర్మమని మలిన మేమాలకాని మాలిన వృత్తులు చేసేవారు కారని మంచి చెడ్డలు అనేవి రెండే కులములని వివరిస్తాడు.

'మలిన వృత్తులు మాలవారని కలుము వేర్చిన బలియు రొకదేశమున కొందరి వెలికి దోసిరి మాలినమే మాల మంచి చెడ్డలు మనుజులందున యెంచి చూడగ రెండె కులములు మంచియన్నది మాలయైతే మాలనే అగుదున్, గాంధీ మహాత్ముని కంటే ముందుగానే అస్పృశ్యతలోని అక్రమాన్ని గుర్తించిన సంస్కర్త గురజాడ.

కన్యక : కన్యక, పూర్ణమ్మ రెండు విషాదాంత ఖండ కావ్యాలు. ఈ రెండు స్త్రీలోకాన్ని చైతన్యవంతం చేయడానికి ఉద్దేశించిన కావ్యాలు. సమాజంలో దుర్మార్గుల దౌర్జన్యానికి మానప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో మానవతుల దీనగాథలు ఆయన విన్నారు. ప్రతి ఆడది కత్తి పట్టడం నేర్చుకోవాలి లేనిచో ప్రీ తన శీలాన్ని కాపాడుకోవడం కష్టం. స్త్రీ మేలు కోవాలి ఎదిరించాలి. తిరగబడాలి అన్నారు. గురజాదు. ఈ దృష్టితో కన్యక కావ్యాన్ని రచించారు. పాలకుడైన రాజు విశ్చంఖలత్వానికి ఆహుతయిన అభిమానవతి కన్నీటి కథ కన్యక. పాలకుడే కాముకుడదైతే స్త్రీకి రక్షణ లేదు. ప్రజలకు శాంతి లేదు రాజు తలచిందేను ధర్మం రాజు చెప్పిందెల్లా శాస్త్రం అని నిరంకుశ వైఖరికి కాలదోషం పట్టింది. శెట్టి కూతురు కన్యక కన్ను చెదిరే అందమామెది. ఆమెపై నగరపాలకుని కన్నుపడింది. నడి వీధిలో ఆమెను పట్టడానికి రాజు యత్నిస్తాడు. అతనికి ఎదురు చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉంది వైశ్య సంఘం. రాజు దౌర్జన్యానికి గుణపాఠం చెప్పడానికి సిద్ధపడింది కన్యక. గుడిలో గుండం సిద్ధంగా ఉంది. మానవ రక్షణ కోసం మంటల్లో దూకడానికి ముందు వైశ్య జాతిని వెన్నుతట్టి కర్తవ్యాన్ని బోధిస్తుంది కన్యక. విద్య వీరత్వం లేని జాతి అందరికీ లోకువే.

'విద్య నేర్చినవాడు విప్రుడు/ వీర్యముండిన వాడు క్షత్రీయు;
డన్న పెద్దల ధర్మపద్ధతి/ మరచి పదవులకై / ఆశచేయక కాసువీసం
కలిగి వుంటే చాలు ననుకొని/ వీర్య మెరుగక విద్య నేర్చక
బుద్ధి మాలినచో /గలగవా యిక్కట్లు,?'

అని ప్రశ్నిస్తుంది. బుద్ధిబలం బాహుబలం పెంచుకొని రాజులలో రాజులై బ్రతకందని ప్రబోధిస్తుంది. కన్యక ద్వారా గురజాడ చేసిన ప్రబోధం కేవలం వైశ్య జాతికే కాదు. భారతజాతి కంతటికే వర్తించేది. పారతంత్ర్యంలో కుములుతున్న జాతిని మేల్కొల్పడం ఆయన ఆశయం. భారతీయులు స్వాభిమానులై స్వాతంత్ర్యాన్ని సాధించాలని వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని ఆయన కోరిక.

ఈ కావ్యంలో గురజాడ ఏ జాతికి సాహస పౌరుషాలను ప్రబోధించారో ఆజాతి చరిత్రను సృష్టించింది. ఆ ధర్మాన్ని అక్రమాన్ని అసత్యాన్ని ప్రతిఘటించి అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించి గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్య ప్రదాతగా జాతిపితగా కీర్తి పొందాడు. ఆంధ్రుల కోసం ఆత్మత్యాగం చేసి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కారణభూతుడయ్యాడు.

పూర్ణమ్మ: కాసుకోసం కన్యల నమ్ముకొనే దురాచారాన్ని ఇతివృత్తంగా స్వీకరించి కన్యాశుల్కం రచించిన గురజాడ అదే విషయాన్ని స్వీకరించి ముత్యాలసరాలు పూర్ణమ్మ కథగా రూపొందించారు. తెలుగు ప్రజల వాడుకలో ఉన్నతేట మాటల తీపిని వాడినీ ఈ కావ్యంలో కళాత్మకంగా ప్రదర్శించారు. మత సాంప్రదాయాల ముసుగులో సాగుతున్న దౌష్ట్యాన్ని బహిర్గతం చేశారు. మేలిమి బంగరు మెలతలు, కలువల కన్నుల కన్నెలు తల్లులు గన్న పిల్లలు ఆటల పాటల పేటికలు, కమ్మని మాటల కొమ్మలు అమ్మల గన్న అమ్మలూ అందరూ ఈ కథకు (శ్రోతలు ఈ కథను అందరూ వినాలని ఆహ్వానిస్తున్నారు. కాసుకులోబడి తల్లిదండ్రులు కన్నబిడ్డలను ముసలి వగ్గులకు కట్టబెట్టి వారిని మృత్యువుకు అప్పజెప్పుతున్నారు. పూర్ణమ్మ పుత్తడిబొమ్మ ఈ దురాచారానికి పూర్ణాహుతి అయింది. ఎందరు పూర్ణమ్మలు ఈ కర్మశత్వానికి బలి అవుతున్నారో స్రీలోకం (గ్రహించాలి. వారి గుండెలు ద్రవించాలి. వారు మేల్కోవాలి అని గురజాడ సంకల్పం. వాడుక మాటల్లో మాత్రాఛందస్సులో గంభీర భావాలు వ్యక్తం చేయవచ్చునని ఈ కావ్య ఖండికలో నలుగురు కూచొని నవ్వేవేళల నా పేరొకతరి తలవండి. అంటుంది పూర్ణమ్మ. అది ఆమె చివరి కోరిక. పూర్ణమ్మ పేరు తలచుకోవడం తమ బిడ్డలలో ఒకరికి ఆమె పేరు పెట్టుకోవడం ఆమె అన్నలు తమ్ములు చేయవలసినపని. రసహృదయులు సంస్కార ప్రియులు పదే పదే మననం చేయ దగ్గ కావ్యం గురజాడ వారి పూర్ణమ్మ.

మరులు ప్రేమని మది దలంచకు;/ మరులు మరలును వయసు తోడనె;
/ మాయ, మర్మములేని నేస్తము /మగువలకు మగవారి కొక్కటె /
బ్రతుకు సుఖమును రాజమార్గము./ ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును./
పేమ నిలిపిన ప్రేమ నిలుచును.

గురజాడ ప్రీ పురుషుల మధ్య అన్యోన్యమైన ప్రేమను ఆశించాడు. అది లేని జీవితాలు ఏనాటికైనా వ్యర్థమే. ప్రేమించాలి– ప్రేమించబడాలి అనే సార్వకాలిక ప్రేమైక సత్యాన్ని ఆనాదే చెప్పాడు. ప్రేమ శారీరక పరిధుల్ని దాటి మానసిన ఆవరణలోకి ఎదగాలని తపించిపోయాడు. ఆ తపనలో భాగంగానే ప్రేమికుల మధ్య, భార్యభర్తల మధ్య ఉండాల్సింది ప్రేమ మాత్రమేనని ఆకర్షణ, మోహం కాదని చెప్పాడు. కాసులు సంపదకు, బంగారానికి ప్రతీక. మానవులందరికి సంపదపట్ల సొమ్ములపట్ల వ్యామోహం అధికంగా ఉంటుంది. అంతకుమించిన సంపద, కాసుల నిపేము అని చెబుతూ, అదే జీవితాంతం నిలిచి ఉండే గొప్ప సంపదగా తెలుపుతాడు గురజాడ. మానవ సంబంధాల్లోని ప్రేమ భావనను ఆనాడే ఎంతో ఉదాత్తంగా నిర్వహించిన కవిత కాసులు.

సాహిత్యవారధి 'పత్రిక' (42 వ పుట తరువాయి)

నిదర్శనంగా నిలిచింది. పత్రిక ప్రామాణికతలో సురవరం ప్రతాపరెడ్డిగారి కృషి అనితరమైనది.

ముగింపు:

భాషాపరిరక్షణలో పత్రికలు ప్రముఖపాత్రను పోషించాయి. సామాజిక సమస్యల మీద, ప్రభుత్వ విధానాల మీద, ప్రజల్లో అవగాహనను కల్పించేవి పత్రికలు. ఆంగ్ల భాషాప్రభావం, పరభాష వ్యామోహం పెరిగిపోతున్న తరుణంలో మన భాషా మూలాలను విస్మరించ కుండా పత్రికల పఠనంతో భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు. ప్రస్తుత సమాజంలో భాష తన అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితులు పరిణమిస్తున్న తరుణంలో పత్రికలు భాషా వారధులుగా నిలుస్తున్నాయి. భాష ప్రావీణ్యాన్ని పాఠకుల్లో కలగజేయడంలో పత్రికలు బాసటగా నిలుస్తున్నాయి. భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోవటంలో వినటం, మాట్లాడటం, చదవటం, రాయటం అనే అంశాలు ప్రధానం. అటువంటి భాషానైపుణ్యాలలో భాగమైన పత్రికల పఠనం భాషాపరిరక్షణకు ఎంతగానో తోడ్పడి, తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పడంలో, భాష అస్తిత్వ పరిరక్షణలో క్రియాశీలక పాత్రను పోషిస్తున్నాయి.

ఆధారగ్రంథాలు:

1. గోపాలరెడ్డి.జి, విశ్వేశ్వరరావు. పి.ఎల్. 2001.నితెలుగుపత్రికా రంగం నిన్న–నేడు–రేపు హైదరాబాద్.

2. రామారావు. చేకూరి, 2003.నిభాషా పరివేషంరా ఖమ్మం: సాహితీ స్రవంతి.

3. తిరుమల. రామచంద్ర,, 1989.నితెలుగు పత్రికల సాహిత్య సేవు హైదరాబాద్: విశాలాంధ్రపబ్లిషింగ్.

4. చెన్నయ్య. జె, 1998. తెలుగు దినపత్రికలు భాషా సాహిత్య స్వరూప హైదరాబాద్: రవికిరణఈ పబ్లికేషన్స్.

5. సౌభాగ్యమ్మ. జి, 1992. తెలుగులో సాహిత్య పత్రికలు తిరుపతి : ఎస్.హెచ్పబ్లికేషన్స్.

రచయిత తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్

తెలంగాణ సారస్వత పరిషత్ ఒరియంటల్ కాలేజ్, బొగ్గుల కుంట,హైదరాబాద్

తెలుగు కార్టూనిస్టులకు అభినందనలు

కళలకు కాణాచి రాజమహేంద్రవరంలో జనవరి5,6,7 తేదీలలో అట్టహాసంగా జరిగిన తెలుగు మహాసభలలో తెలుగు కార్టూన్‌లకు విశేష ఆదరణ లభించింది. ఆ సందర్భంగా పాల్గొన్న తెలుగు కార్టూనిస్టులు 150కి పైగా కార్టూన్‌లను ప్రదర్శించి నవ్వుల పువ్వులు పూయించారు. తెలుగుభాషకు పూర్వ వైభవం తీసుకువద్దాం,అమ్మభాషను కాపాడుకొందాం, మాతృభాషతోనే మనోవికాసం వంటి సందేశాత్మక కార్టూన్లు చిత్రాలను 84 మంది కార్టూనిస్టులు ప్రదర్శించారు. వారందరి సమూహ దృశ్యం ఇది....



కూర్చున్నవారు వరుసగా (ఎడమనుండి) సర్వశ్రీ శంబంగి,మైనేపల్లి, మురళీధర్, టిఆర్.బాబు, శర్మ, ఆరుణ్, పద్మ, శేఖర్, బాచి(నిలబడినవారు ఎడమనుంచి) జకీర్, ప్రసాద్ కాజా,హరికృష్ణ, షేక్ సుభాని, లక్ష్మణ్, గుత్తుల శ్రీనివాస్, సునీల్ బాబు, కన్నాజి, శరత్‌బాబు, నాగిశెట్టి, రాజశేఖర్ తదితరులు,

మధురాంతకం నరేంద్ర
9866243659

నిర్మోహ విమర్శ అవసరం

భారతీయ సాహిత్య విమర్శా సంప్రదాయంలోనే నిర్వహపు objective) విమర్శకు చాలా తక్కువ స్థానం ఉన్నట్లుగా తోస్తోంది. తనకు ముందు ఉన్న కవులను అందరినీ మహాకవులుగా గౌరవించడం అనూచానంగా ఉన్న పద్ధతిగా కనబడుతుంది. ఉత్తరరామచరిత్రలో వాల్మీకి కూడా పాత్రధారి కావడమూ, వ్యాసుడిని భగవానుడుగా రూపొందించుకోవడమూ ఈ దోరణికి ఉన్న కొనసాగింపులేనని భావించవచ్చు. 20వ శతాబ్దపు ప్రారంభం వరకూ కొనసాగిన ఈ ధోరణికి ప్రపంచం అంతా పెద్ద కుగ్రామంగా మారిన తర్వాత, సాహిత్యానికి భాష అన్నది కేవలం మాధ్యమం మాత్రమేనని గుర్తించిన తర్వాత ప్రపంచ సాహిత్యాన్నంతా ఒకసారిగా, లేకపోతే తులనాత్మకంగా చదవడం ప్రారంభించిన తర్వాత దాదాపుగా నూకలు చెల్లిపోయినట్లు అయింది.

ప్రపంచ సాహిత్యంలో మేరు శిఖరమని అందరూ సంభావించే షేక్స్పియర్ హామ్లెట్ నాటకాన్ని 20వ శతాబ్దపు ప్రముఖ విమర్శకుడు టి. ఎస్. ఇలియట్ 'కళాశరమైన విఫల రచన' (Artistic failure) అని వాదిస్తాడు. అంతేకాదు, తన వాదనను సహేతుకంగా నిరూపించుకోగలిగాడు. ఇందువల్ల హామ్లెట్ నాటకానికి ఉండే గొప్పతనం ఏమీ తగ్గిపోలేదు. మానవుడు చేసే ఏ ప్రయత్నమైనా పరిపూర్ణమైన విజయాన్ని పొందడం జరుగలేదు. అయితే ఆ సంగతి తెలిసి, కళాకారుడు అన్నవాడు పరిపూర్ణత కోసం అహర్నిశమూ కృషి చేస్తూనే ఉంటాడు. విమర్శకుడు ఏ రచనకైనా ఉండే పరిమితులనూ, బలహీనతలను ఎత్తిచూపుతూనే ఉంటాడు. ఒక దృష్టిలోంచి పరిపూర్ణమైనది అనిపించే రచనే మరో దృష్టిలోంచి బలహీనమైనదిగా కనబడవచ్చు. ఈ రెండు రకాలైన వాదనలలోంచే నిజమైన సాహిత్య విమర్శ పుట్టుకొస్తుంది. దీనికి ఉదాహరణగా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నాటకాల పైన వచ్చిన విమర్శలనే గమనించండి. ఆయనపైన పెద్ద పుస్తకాన్ని రాసిన ఎడ్వర్డ్ థామ్సన్ అనే ఇంగ్లీషు రచయిత రవీంద్ర తాగూర్ను నాటక రచయితగా షేక్స్పియర్, సోఫోకస్, కాళిదాసు సరసన కూర్చోబెడతాడు. కానీ నిర్మల్ ముఖర్జీ అనే బెంగాల్ విమర్శకుడు రవీంద్రుడి నాటకాలపైన చాలా విమర్శల్ని లేవదీశాడు.
అవి ఏమిటంటే

1. ఆయన నాటకాల్లో చలనం action అనే మాటకు బలహీనమైన తెలుగు మాట) ఉండదు.
2. ఆయన నాటకాల్లో కథ అల్లిక జిగిబిగి అందగించదు.
3. సంగీతమూ, నృత్యమూ నాటకాల్ని ముంచేస్తాయి.
4. ప్రదర్శన యోగ్యంగా ఉండవు.
5. పాత్ర చిత్రణ బలంగా ఉండదు. పాత్రలన్నీ పిల్లల కథల్లోని వ్యక్తుల్లా ప్రతీకలుగా ఉంటారు. చాలా నాటకాల్లోని పాత్రలు దగకపోవడం వల్ల రవీంద్ర ఠాగూర్ వంటి ప్రపంచ ప్రఖ్యాత రచయితలకే అన్యాయం జరిగినప్పుడు ఇతరుల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రవీంద్రుడిని చేహోవ్, మొపాసా, ఓ హెన్రీ వంటి కథా వైతాళికుల్లో చేర్చే పని సరిగా జరగలేదు. కథానితను భారతీయం తోనూ, దానికి కవితాత్మకతను ఇవ్వడంలోనూ రవీంద్రుడు ఎవ్వరికీ తీసిపోరు.

అలాగే టాల్స్టాయ్, దాస్తావ్స్కీ, డికెన్స్,మార్క్ట్వైన్ లాంటి గొప్ప నవలా రచయితలని గుర్తించినవాళ్లే శరత్ చంద్ర, చటర్జీ ని పట్టించుకోకపోవడం తప్పు. టాల్ స్టాయ్, దాస్కొవ్స్కీ రామన్నప్పుడే వాళ్ళ నవలల్ని కాన్మెంట్ గార్నెట్ అనే ప్రసిద్ధ అనువాదకురాలు ఇంగ్లీషులోకి అనువాదం చేయకపోయి ఉంటే ప్రపంచ నవలా సాహిత్యం ఇప్పుడు ఉన్నంత పరిణతి చెంది ఉండేది.కాదు. ఇప్పటివరకు శరత్ నవలల్ని సాధికారంగా ఇంగ్లీషులోకి అనువాదం చేయకపోవడం దురదృష్టకరం. తాను రాసిన ప్రతి రచనా గొప్ప రచన గావడమూ, ప్రపంచ స్థాయి నవలలకు దీటైన నవలలు. చాలా రాయడమూ శరత్ విశిష్టత, ప్రపంచ సాహిత్యంలోనే అలా జరగడం అరుదు. సరైన, నిర్మోహ విమర్శ లేకపోవడంతోనే శరత్ రచనల గొప్పతనం ప్రపంచానికి తెలియలేదు.


ఇటువంటి ఉపేక్ష వల్ల సరైన ప్రపంచ స్థాయి గుర్తింపుకు నోచుకోని భారతీయ భాషల రచనలు ఎన్నో ఉన్నాయి. ప్రేమ్ చంద్, తక్కటి శివశంకర పిళ్ళై, విభూతి చరణ్ బందోపాధ్యాయ, జయశాంతస్, తెన్నేటి సూరి – ఈ జాబితా పెద్దదో! అయితే సరైన విమర్శలూ, అనువాదాలూ లేకపోవడం అన్నదే ఇక్కడా జవాబు.నిర్మోహపు విమర్శ లేకపోవడం ఒక లోటైతే, అటువంటి విమర్శను తట్టుకునే రచయితలు లేకపోవడం అన్నది మరో పెద్ద లోపం.అవుతుంది. వ్యక్తిగతమైన ఇష్టాయిష్టాలతో రచనల్ని సహేతుకం గాని పద్ధతిలో విమర్శించడం అన్నది అన్ని దేశాల్లోనూ అన్ని భాషల్లోనూ ఎప్పుడూ కనబడుతుంది. అయితే అటువంటి విమర్శల ప్రామాణికతను కాలం నిగ్గు తేల్చి నిలుపుతుంది..

నిర్మోహపు విమర్శ లేకపోవడమన్న సమస్య ఇతర భారతీయ భాషలలాగే తెలుగు సాహిత్యానికీ ఎంతగానో ఉంది.
వ్యాకరణ దీపం చాలా చిన్నదని పండితులంటూ ఉంటారు. తెలుగు విమర్శ అంతకంటే చిన్నది. 1910 లో ప్రారంభమైన తెలుగు కథల్లో ఇప్పటివరకూ కనీసం 100 ప్రపంచ స్థాయి కథలైనా వచ్చి ఉంటాయి. కనీసం 10 ప్రపంచ స్థాయి నవలలైనా వచ్చి ఉంటాయి. అయితే సరైన విమర్శ లేకపోవడంతో వాటిని అంచనా వేయడం కష్టమయ్యింది. విమర్శలు సిగ్గు తేల్చిన సాహిత్యాన్ని అనువాదకులు ఇతర భాషల్లోకి ముఖ్యంగా ఇంగ్లీషులోకి తీసుకెళ్లే పనిని బాధ్యతగా

(మిగతా 47 వ పుటలో)

పుస్తక సమీక్ష

కరణీకం- శతాబ్దాల చీకటి వెలుగులు



కరణీకం :శతాబ్దాల చీకటి వెలుగులు
రచయిత : ముత్తేవి రవీంద్రనాథ్
పుటలు:304, వెల:రు.250/-
ప్రతులకు: యం.రవీంద్రనాథ్, డోర్ నెం.20-40-5
మోతాడు లైన్, చినరావూరు
తెనాలి--522 201
సెల్ : 98491 31029

విజ్ఞానవేదిక, తెనాలివారు ప్రచురించినపుస్తకం ఇది. రచయిత శ్రీముత్తేవి రవీంద్రనాథ్.వాణిజ్యపన్నులశాఖలో పనిచేసి, ఆయనకు ఉన్న సాహిత్య, చారిత్రిక, సామాజిక మక్కువతో చేసిన రచన.కరణాల వ్యవస్థ పోయిన దాదాపు50 ఏళ్ళతర్వాతవచ్చిన పుస్తకం. రచయితమాటల్లో 14 శతాబ్దాల కరణీకాల చరిత్రలోని ముఖ్యఘట్టాలను స్థూలంగావివరించే ప్రయత్నం అన్నారు.

'కరణం' అంటే శూద్ర స్త్రీకి, వైశ్యునికి పుట్టినవాడని 'శబ్దరత్నాకరం' పేర్కొందని ప్రారంభించి, ఉపనయన సంస్కారం పొందని క్షత్రియునికీ, సవర్ణస్త్రీకీ పుట్టినవానిని 'కరణము' అని అంటారని మనుస్మృతిలో ఉందని, 'కరణీకం' అనే పదం అర్ధం కరణం చేసేపని అనీ, కరణంచేసే అన్నిపనులనూ కరణీకం అనేపదంలోనే వ్యవహరిస్తారనిముగించారు.

కరణీకం కనీసం బద్దెనకాలం (క్రీ.శ. 1196) నుంచి ఉండిఉంటుందని ఈక్రింది సుమతీశతక పద్యాన్ని ఉదహరించారు:
కరణముఃగరణము నమ్మిన /మరణాంతకమౌనుగాని మనలేడు సుమీ
కరణము తనసరి కరణము/ మరినమ్మక మర్మమీక మనవలె సుమతీ!

చివరికి ముక్తాయింపుగా ఈవిధంగాఅంటారు. ఃమనం ఎంత శోధించినా చరిత్రలో ఇంకా తేలని, రూఢిగా నిరూపణకాని చాలా ఉంటూనే ఉంటాయి. అందుబాటులో ఉన్న సాహిత్య, శాసనపరమైన ఆధారాలసాయంతో మనశక్తి మేరకు మనం నిజ నిర్ధారణప్రయత్నం చేయాల్సిఉంటుంది.

ఈ రచనలో నేను చేసింది అదే. మహాకవి శ్రీ శ్రీ అన్నట్లు 'తారీఖులు, దస్తావేజులు-ఇవికావోయ్ చరిత్రకు అర్ధం' అనే అంశం మనకు శిరోధార్యం. మనం తారీఖులు, దస్తావేజులు కోసం శిగపట్లు పట్టటం అనవసరం అని నా అభిప్రాయం అని నిర్ధారిస్తారు. చరిత్ర పునాదుల్లోకి వెళ్ళడానికి ప్రయత్నించి, అది విరమించుకొని, మనకేందుకులే అని ఊరుకోవడం ఎందుకో అర్ధంకాలేదు.

కరణీకానికి సంబంధించిన కరణంవృత్తికి మూలాలు జమీందారీవ్యవస్థలో ప్రారంభమయ్యాయి. కరణాలు ప్రభుత్వ వ్యవహారాల ఉత్తరప్రత్యుత్తరాలు వ్రాయడంలో లెక్కలపుస్తకాలు వ్రాయడంలో భూమికి సంబంధించిన రికార్డులు, వ్యవహారాల్లో ఆరితేరినవారు. తెలుగుభాషకు సంబంధించి, కరణాల తెలుగు, పండితుల తెలుగుగా ఉండేది. కరణాల తెలుగువ్యవహారాలకు దగ్గరగా ఉండేది. తెలుగు పండితుల ఉద్యోగాలకు పండితులభాష ఉపయోగపడితే, రోజువారీ వ్యవహారాలకు కరణాల తెలుగు ఉపయోగపడేది. గిడుగు వ్వవహారభాషోద్యమం, కరణాల తెలుగుకు దగ్గరిగాఉండేది.ఈ విధంగా కరణాలకు మాత్రమే కరణీకం పుస్తకం పరిమితం అయ్యిఉంటే బాగుండేది.ఈ మధ్యకాలంలో కొందరు రచయితల్లానే, ఈరచయిత కూడా తాను చేపట్టిన అంశానికి పరిమితం కాకుండా, పుస్తకవిస్తృతికీ, విషయానికీ దూరంగాఉన్న సమాచారంతో నింపడం మంచి సంప్రదాయం కాదనిపిస్తోంది. దాదాపు 300 పేజీలపుస్తకంలో,120 పేజీలు పాదిలి లింగన్న అనే ఆంధ్రనియోగులలోని గోల్కొండ వ్యాపారులశాఖకు చెందిన ఒక సాధారణ(రచయిత ప్రకారం) కరణం చూట్టూ తిరుగుతుంది. దాన్లో రచయిత యొక్క కుటుంబనేపథ్యం, బంధువులు, విన్నవీ, కన్నవీ, సామాజిక పరిస్థితులూ చోటు చేసుకుంటాయి. ఈ గ్రంథంలో రచయితకు ఉన్న సాహిత్య, సామాజిక విషయపరిజ్ఞానం పట్ల ఆసక్తిని వ్యక్తీకరించ ప్రయత్నంచడం వల్ల ఎన్నుకున్న విషయానికి ప్రాముఖ్యత పలచబడిపోయింది. నియోగులలోని 'ప్రసిద్ధకవులు' (ఎందుకంటే రచయిత దృష్టిలో ఎన్ని వర్ణాలు, శాఖలవారు పనిచేసినా కరణం అనగానే వెంటనే స్ఫురించేది నియోగులే నన్నట్టు) 'వెటకారపు రాజశేఖరచరితం, కొసరాజుగారి 'వీరశేఖరశతకం', రచనానేపథ్యం విశేషాలు, 'వీరులపాడుకథ' అనే మకుటాన ఉన్న విషయం ఎన్నుకున్న అంశానికి దూరమే.

100 పేజీలలోపు విషయం ఉన్న గ్రంథాన్ని అనేక విషయాల్ని (అత్మానుభవాలతో సహా) జోడించటం వల్ల 300 పేజీలకుచేరింది. పుస్తకంపై పేర్కొన్న శతాబ్దాల చీకటివెలుగులు మనకు కనబడవు. సరదాగా చదువుకోడానికి పనికి వచ్చేగ్రంథం.

---ఆరా

బోధనా మాధ్యమంగా మాతృభాష ఉండాలనేది నా ఖచ్చితమైన అభిప్రాయం. విద్యావ్యాప్తికి పరిశ్రమించడమే విద్యాలయాల కర్తవ్యం. విద్యాలయాల్లో బోధనా మాధ్యమంగా మాతృభాషను స్వీకరిస్తే తప్ప ఈ లక్ష్యం నెరవేరదు.
రవీంద్రనాథ్ ఠాగూర్

ఈమని శివనాగిరెడ్డ-స్థపతి
9848598446

అడుగు జాడలు-ఆనవాళ్ళు

నా కొప్పునూరు-మల్లెల గుండాల యాత్ర

ఆదివారం కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. దానికి ముందో, వెనుకో మరో శెలవు రోజు ఉందంటే ఉద్యోగులు ఎగిరి గంతేస్తారు. అనేక పనుల్ని చక్కబెట్టుకోవచ్చని. ఆహ్లాదకరంగా అనుభవించొచ్చని. నాకు కూడా అలానే అనిపించింది. అయితే ఒక పురాతన స్థలం చూడొచ్చని, ఒక శాసనాన్నో, శిల్పాన్నో పలకరించి అలనాటి సంగతుల్ని ముచ్చటించొచ్చని, ఒక శిథిలకట్టడంలో దాగి ఉన్న సౌందర్యాన్ని తిలకించి, పులకించొచ్చని. ఇలా నేను రానున్న ఆదివారం గురించి కలలు కంటుండగా, బుద్ధవనం ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్, మల్లెపల్లి లక్ష్మయ్యగారి దగ్గరి నుంచి ఫోనొచ్చింది. అక్టోబరు 14వ తేదీ బాబాసాహెబ్ అంబేద్కర్ ధమ్మదీక్ష తీసుకొన్న చారిత్రాత్మిక రోజు. ఆ రోజు తెలంగాణా ఉన్నత విద్యామండలి ఛైర్మన్, ఆచార్య లింబాద్రిగారు, నల్లగొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, వైస్‌ఛాన్సలర్ ఆచార్య గోపాలరెడ్డి, నాగపూర్, నాగార్జున ఇన్స్టిట్యూట్ అధ్యక్షులు లోకమిత్ర వస్తున్నారని, ఆ తరువాత, 16వ తేదీ, పూణెలోని డెక్కన్ కాలేజీ, పురావస్తుశాఖ విద్యార్థులు, ఆచార్య శ్రీకాంత్‌గన్‌వీర్ బుద్ధవనాన్ని సందర్శిస్తారని, మీరు ఆ మూడు రోజులూ నాగార్జున సాగర్‌లోనే ఉండాలన్నారు.

రెండు సందర్భాలూ నాకు ఆనందాన్నిచ్చేవే. అక్టోబర్ 14, 16 తేదీల మధ్య 15వ తేదీ శెలవు దొరికింది. చుట్టు పక్కల గాలించొచ్చన్న మరింత ఆనందం కలిగింది. 14వ తేదీ, బుద్ధవనంలో ధమ్మ దీక్షోత్సవం ఘనంగా జరిగింది. వచ్చిన అతిథులంతా అదే రోజు తిరిగి వెళ్లిపోయారు. నేను, శ్యాంసుందర్ మిగిలిపోయాం. ఆ రోజు సాయంత్రం, రేపు ఎక్కడికెళ్లితే బాగుంటుందని ఆలోచిస్తుంటే, మాచర్ల చరిత్రకారుడు పావులూరి సతీష్ గుర్తుకొచ్చాడు. ఫోన్ చేసి అడిగితే, కృష్ణానది ఆవలిగట్టలో కొప్పునూరు, గుండాల చూడొచ్చన్నాడు. అయితే మీరు మరో పని పెట్టుకోకుండా, పొద్దునే 7.00 గంటల కల్లా, కొప్పునూరు వచ్చి ఉండమన్నానో లేదో, ఆయన, మరో మిత్రుడూ ఇద్దరూ కొప్పునూరు ఊరుబయట ఎదురు చూస్తున్నారు. పక్కనే ఉన్న



అలుగు రాజుపల్లిలోని కాకతీయ గణపతిదేవుని సామంతుడైన కాయస్థ జన్నిగదేవుని క్రీ.శ.1261వ సం? నాటి శాసనాన్ని పరిశీలించి, దిక్కూ మొక్కు లేని ఆ శాసనాన్ని కాపాడుకోండని పొలాల్లో ఉన్న రైతులకు విన్నవించుకొని కొప్పునూరుకు చేరుకొన్నాం.

గ్రామంలో రచ్చబండ దగ్గర కూర్చున్న ఇద్దరు పెద్ద మనుషుల్ని కలిసి, ఇక్కడేమైనా శాసనాలున్నాయా అని అడిగితే సరైన సమాధానం దొరకలేదు. కనీసం పాత గుడి ఉందా అని అడిగితే, శివాలయం వుందన్నారు. ఎటువెళ్లాలో చెప్పారు. పోతుంటే మాకొక వీరగల్లు, రాతిరథ చక్రం, ఆరోజుల్లో పచ్చుళ్లు, కారం నూరుకొన్న సన్నెకల్లు కనిపించాయి. కళ్లు ఆనందంతో తుళ్లిపడ్డాయి. ఆ వీరగల్లు క్రీ.శ. 1180 ప్రాంతంలో కారెంపూడి మరికొన్ని ఊళ్లలో నాయకురాలు నాగమ్మ, బ్రహ్మనాయుడు మధ్య జరిగిన పల్నాటి యుద్ధంలో శతృవులతో పోరాడి వీరమరణం పొందిన వీరులు వారు. గ్రామస్తులంతా కలిసి, ఆ వీరుల త్యాగానికి గుర్తుగా వారి శిల్పాల్ని చెక్కించి, ఇప్పటికీ ఆరాధిస్తూనే ఉన్నారు. ఆ శిల్పాన్ని అక్కడి చారిత్రక శకలాల్ని చూస్తున్నంత సేపూ పల్నాటి వీరభారత యుద్ధానికి కొప్పునూరు కూడ ఒక కురుక్షేత్రమేననిపించింది. వీరుల నుదుటిపైన, ఛాతీలపైన రుద్దటానికి పసుపు కొమ్ముల నరగదీసిన సన్నెకల్లు. ఆ బండారు రంగును ఇంకా కాపాడుతూనే ఉంది. వీరులు తిరుగాడిన రథం విరిగిపోయినా రాతి, రథ చక్రం మాత్రం వారి పౌరుషానికి ప్రతీకగా మూగ గొంతుకై వినిపించటానికి ప్రయత్నిస్తూనే ఉంది. మాయమైన చరిత్రలో లీనమైన నేను, చిన్న పిల్లల అలికిడికి మళ్లీ ఈ లోకంలో కొచ్చాను.

అక్కణ్ణించి మళ్లీ రచ్చబండకొచ్చి, ఆ ఇద్దరు పెద్ద మనుషుల్ని అడిగాం, గుండాల ఎలా వెళ్లాలని, పొలాల్లో గుండాపోతే, వీరుల వాగొస్తుంది. దాని మొగదలే గుండాల గుడి ఉంది అన్నారు. మాతో ఎవరైనా వస్తారా అని అడుగుతుంది. ఒక యువకుడు ముందుకొచ్చాడు. అతడి పేరు దుర్గెంపూడి యుగనాధరెడ్డి. మీ ఊరు చరిత్ర కోసం అన్వేషిస్తున్నాం. గుండాల కెళ్లాలనుకొంటున్నాం మాతో వస్తారా అని అడిగాం. నా దగ్గరున్న అంతకు ముందు బెల్లంకొండవారిపాలెం శాసనం దగ్గర నేనున్న వార్తగల పాత పేపరును చూపించాను. అతనికి మామీద నమ్మకం కుదిరి, సరేనన్నాడు. మా కారు కొంత దూరమే పోయింది. ఆ తరువాత కొంతదూరం మోటారు సైకిళ్లపైన, అక్కడి నుండి మేకల బండ మీదిగా కాలి నడకన గుండాల గుడికి వెళ్ళొచ్చని చెప్పారు. తానే చొరవదీసుకొని, ఇద్దరు యువకుల్ని మాట్లాడి వాళ్ల మోటార్ సైకిళ్లపైనే అందరం వెళ్ళాం. ఎగురుదిగుడు రోడ్డుపై వెళ్తుంటే పచ్చటి మిరపతోటలు, మొక్కల్ని కాచిన పచ్చి మిరపకాయలు. అక్కడక్కడా అప్పుడప్పుడే పండడానికి ఉరకలేస్తూ ఎర్రదనాన్ని సంతరించుకొంటున్న పండు మిరపకాయలు ఊరిస్తున్నాయి. వేడి

అన్నంలో కలుపుకొని, నెయ్యి వేసుకొని తింటుంటే స్వర్గానికి బెత్తెడు ఎడంగా పోవచ్చని ఊరిస్తున్నాయి. కనుచూపు మేరలో మిరపతోటలే. అక్కడక్కడా బొప్పాయి తోటలు, మధ్యమధ్యలో పాపిటలాంటి బాటలు. జాలువారుతున్న నీటి ఊటలు. ప్రకృతి ఒడిలో ఆప్యాయతల బడిలో కాలంగడుపుతున్న ఈ రైతులు ఎంత అదృష్టవంతులో, నేను కూడా చదువుకోకపోయి ఉంటే, ఇలా ఆటుపోటుల మధ్య, పల్లెలో ఉల్లాసంగా గడిపే వాడినేమో అనుకొంటుండగా యుగనాథరెడ్డి తన మోటార్ సైకిల్ ఆపాడు. మిగిలిన ఇద్దరు కూడా. ఇక్కడ్నుంచి కాలినడకన్నారు.

నడుస్తున్నాం. ముందు ఒక సుగాలీ (లంబాడీ) యువకుడు. తరువాత నేను, నా తరువాత యుగనాథరెడ్డి, పావులూరి సతీష్, ఆయన మిత్రుడు ఉప్పుతోళ్ల రమేష్. చివరగా మరో సుగాలీ యువకుడు. చెట్లూ, పుట్టలూ దాటుతూ 3 కి.మీ. నడిచాం. తరువాత ఎల్లడి. రాతిపరుపు, దూరంగా అడవి. రాతిపైన అక్కడక్కడా మేకల గిట్టల గుర్తులు. మంద లేచిన ఆనవాళ్లు. కొంచెం ఎత్తుగా ఉండటాన ఉశ్వాస నిశ్వాసలు బరువెక్కాయి. దారి తప్పాం. పావుగంట తర్వాత మళ్లీ పాత దారికొచ్చామని యుగనాథ్‌రెడ్డి చెప్పటంతో ఊపిరి పీల్చుకొన్నామో లేదో, దూరంగా ఒక గుడి శిథిలాలు. ప్రాణం లేచొచ్చింది. ఫలితం దక్కిందనుకొన్నాం. ముందుకు సాగుతున్న మాకు పాకుతూ, పారుతూ ఆగిపోయి, ఎండిపోయిన వాగు కనిపించింది. ఇదే వీరుల వాగు అని చెప్పాడు రెడ్డి. అలసిపోయాం. వాగులోకి దిగేలోపు ఒడ్డున కాసేపు కూర్చున్నాం. కొంచెం భారీ శరీరం కావటంతో పావులూరి సతీష్ వెనకబడిపోయాడు.

అది వీరుల వాగు. పల్నాటి వీరులు యుద్ధాల్లో పాల్గొని శతృవుల కుత్తుకల్ని కత్తిరించిన కత్తుల కంటిన నెత్తుర్ని కడిగిన వాగు. ఇద్దరి మధ్య తగవకు, తెగవుగా పోరాడి, అసువులు బాచిన వీరులు. మాంగల్య సౌభాగాల్ని పోగొట్టుకొన్న వీరసోదరీమణులు కళ్లముందు కదలాడారు. సార్, అదుగో అదే మల్లెల గుండాల వెంకటేశ్వరుని గుడి అని యుగనాథరెడ్డి మాటలు, మాకు పోవాల్సిన బాటను చూపించాయి. మళ్లీ కదిలాం. వాగులో వడివడిగా దిగిన మాకు ఒకవైపు రాతిగట్టుకు చెక్కిన నిలువెత్తు ఆంజనేయుని విగ్రహం. ఒళ్లంతా సింధూరం. అప్రయత్నంగా మొక్కి వాగు ఆవలి ఒడ్డుకు చేరాం. అదే వీరుల వాగు, ఎగువ నుంచి వచ్చే నీటి దూకుడుకు ప్రారంభం.

ఒక్కసారి కలియదిరిగితే ప్రకృతి తన అందాన్నంతా ఇక్కడే కుదించుకొందా అనిపిస్తుంది. ఎర్రటి రాతి సానువులు, హోయలొలికిస్తున్న లోయల సోయగాలు, నీళ్లు లేకపోయినా వినిపిస్తున్న స్థంభించిన జలపాతపు గలగలలు. గాలికి ఊగుతూ రెపరెపలాడుతున్న జాతీయ జెండాల్ని తలపిస్తున్న చెట్ల కొమ్మలు, అందంగా తొంగిచూస్తున్న వాటి రెమ్మలు, దిమ్మదిరిగే దృశ్యం. యుద్ధంలో తలలు తెగి జారిపడిన యోధుల శరీరాల్ని తలపిస్తున్న శిథిలాల శకలాలు దృష్టిని అటు మరల్చాయి. ఎదురుగా కప్పుపై శిఖరం లేని, శిథిలాలయ ద్వారా శాఖలు, ముందు చెల్లా చెదురుగా పడి ఉన్న మంటప స్థంభాలు, దూలాలు.

నిధుల వేటగాళ్ళ గడ్డ పారలకు బలై ముక్కలైన ఆలయంలోని వీరభద్ర, భద్రకాళి, భక్తుల శిల్పాలు, బయటంతా గుండె తరుక్కుపోయేలా గుడి నుంచి పడిపోయిన రాళ్ళు. కలియజూస్తున్న




నాకు పూడుకుపోయిన రాతిపైన అక్షరాలు మిణుకు మిణుకు మంటూ కనిపిస్తూ, కవ్విస్తున్నాయి. కూర్చుని శుభ్రపరచి చూస్తే, శ్రీకృష్ణదేవరాయని క్రీ.శ.1516 నాటి శాసనం. స్థానిక పాలకుడైన బస్వానాయుడు, అక్కడున్న తిరువెంగళనాధునికి చేసిన దాన వివరాల్ని పొత్తిళ్లలో దాచుకున్న దస్తావేజు. కొత్త శాసనాన్ని గుర్తించిన ఆనందంతో ఎగిరిగంతేశాం. అప్పటి వరకూ తెలియని ఆకలి, లోపల కేకలు పెట్టడం ప్రారంభించింది. తొందరగా రావచ్చని టిఫిన్ చేయకుండా వచ్చాం. ఆకలికి అర్థం తెలిసింది. ఇక వెళదామా అన్న నాతో, లేదుసార్ వాగులో కూడా దిగి, ఒడ్డుకొచ్చి, ఇనుపయుగపు సమాధుల్ని చూద్దామని చెప్పగానే, ఆకలి కేకలు వేయటం మానేసింది. వాగులోకి దిగాం. చేతికర్రల సాయంతో ముందుకు సాగుతున్నాం. వింతగా ఉంది ఆ లోయంతా.

ముందుకు నడుస్తున్న కొద్దీ, ఇంద్రుడు వజ్రాయుధంతో కొండను కోసి తీర్చిదిద్దిన రాతి కాలువలా అనిపించిందా వాగు. పోతూ ఉన్నాం. ఆదిమ మానవుని అడుగుజాడలు కనిపించటంలేదు.



కళ్లుకాయలు కాచాయి. ఇంతలో ఒకరాయి జారి పావులూరి సతీష్ కింద పడిన శబ్దం. పరుగెత్తుకెళ్లి లేపాను. చిన్న పిల్లవాడిలా, నాకేమీ కాలేదన్నాడు. కానీ, నడ్డికి గట్టి దెబ్బే తగిలిందనిపించింది. అందరూ వచ్చే దాకా కూర్చుందామని ఒక కొండ చెరియ కింద అరుగుపై



వాలాం, మేమిద్దరం. ఇంతలో మిగిలిన ఇద్దరూ వచ్చారు. మళ్లీ ఆకలి దంచేస్తుంది. ఏం చేస్తాం. ముచ్చట్లతో కాలంగడిపి, లేచి ముందుకు సాగాం. ఒక్కటైనా అదిమ మానవుని ఆనవాలు లేకుండా వెళ్లటం ఎలా అన్న ప్రశ్న నన్ను బాధిస్తూనే ఉంది. తలోదారీ పట్టారు. నేను మాత్రం చరియ అడుగు బాగాలు, గోడలపైన సిఐడి చూపులు చూస్తున్నాను. నా కృషి ఫలించింది. కొత్తరాతియుగపు ఎద్దుబొమ్మ కనిపించింది. ఒక్కసారిగా కేకపెట్టాను. ఏదో అయ్యిందని అందరూ కంగారుగా వచ్చారు. నాకేమీ కాలేదు. ఆరువేల ఏళ్ల ఆదిమ మానవుని రాతి చిత్రం (పనిముట్లతో రాతిపై కొట్టి, కొట్టి తీర్చిదిద్దినది) కనిపించిందని దాన్ని చూపించాను. అందరి కళ్లల్లో కాకర పువ్వొత్తులు. యుగనాథరెడ్డి ఆశ్చర్యానికీ, ఆనందానికీ అవధులు లేవు. వచ్చినందుకు ఒక్కటైనా కనిపించింది సార్. చాలు ఇవాల్టికి అన్నాడు పావులూరు సతీష్.

మళ్లీ వెతికాను. నా చిలిపి కళ్లకు ఒక మనిషి బొమ్మ మరో ఎద్దు బొమ్మా కనిపించాయి. ఆహా! ఓహో అని ఆ బండల మీద నేను నటరాజ రామకృష్ణ గారినైనాను. ఇష్టం వచ్చినట్లు ఎగురుతూ, గెంతుతున్న నన్ను, మిత్రులు వింతగా చూస్తున్నారు. తేరుకొని, ఫోటోలు తీసుకొని మళ్లీ వాగులో కాలిబాట పట్టాం. ఎలాగో ఒడ్డుకు చేరుకొన్నాం. ముళ్లపొదల్లోంచి దూరుతూ, దూరుతూ మైదానాని కొచ్చాం. ఆకలి, మామూలుగా లేదు. ఏది దొరికితే అది తినాలనిపిస్తుంది. తోటకూర కాడల్లా వడలిపోయిన మమ్మల్ని చూచి, యుగనాథ్‌రెడ్డి దూరంగా పరిగెత్తి ఎండిపోయిన పుచ్చతోటలోంచి రెండు పుచ్చకాయల్ని తెచ్చి, పగలగొట్టి మాకందించినపుడు అతని విలువ తెలిసింది. పల్లెటూరి గుండె తెలిసింది. ఆకలి రణగొణ ధ్వని సద్దుమణిగింది. బట్టలనిండా మట్టి. సార్, ఇదిగో ఇనుపయుగపు సమాధి అని చూపించాడు యుగనాథ్‌రెడ్డి. బాగా ఆనవాళ్లను కోల్పోయింది. చూశామన్న తృప్తి మిగిలింది. నడుస్తున్న మాకు నాగటి సాళ్లలో కనిపిస్తున్న శాతవాహన కాలపు కుండ పెంకులు, మట్టిపూసలు, ఇటుకల రాతి ముక్కలు, కోహినూరు వజ్రాల్లా మెరుస్తున్నాయి. కొత్తరాతి యుగపు సరి కొత్త ఆధారాలు దొరికిన ఆనందం నన్ను ఆవరించింది. కారెక్కి నాగార్జునసాగర్ వెళ్తుంటే, పల్నాటి వీరభారత దృశ్యాలు, స్వాగతతోరణాల్లా మనుసును ఉల్లాసపరుస్తున్నాయి. ఆదిమ మానవుని అడుగుజాడలు మాకు దారులు చూపిస్తున్నాయి. బుద్ధవనం చేరుకొని మళ్లీ మా పనుల్లో మేం పడ్డాం.

నిర్మోహ విమర్శ అవసరం

(43వ పుట తరువాయి)

తీసుకోవాలి. ఏ భాషైనా దాని ప్రాంతంలో శాంతి సౌఖ్యాలూ, సిరిసంపదలూ బాగా ఉండే బంగారు కాలంలోనే ముందుకు వెళ్తుంది. గొప్ప విమర్శ రావడానికి అవసరమైన అధ్యయనమూ, అవగాహనా, విశ్లేషణా అటువంటి ప్రశాంతమైన భూమిక లోనుంచే పుడతాయి. గొప్ప సాహిత్యమూ గొప్ప సాహిత్య విమర్శా గొప్ప నాగరికతలోనుంచే వెల్లివిరుస్తాయి. అనువాదం లాగే సాహిత్యం కూడా గొప్ప సాధనే, పైగా పెద్దగా ప్రతిఫలం లేని నిష్కామ క్రియ. అది ఒక జీవితకాలపు పని. అందుకే అటువంటి గొప్ప పనికి పూనుకునేవాళ్ళూ, అందుకు కావలసిన అధ్యయన సాధనాలతో సన్నద్ధం అయ్యేవాళ్ళూ ఎప్పుడూ తక్కువగానే ఉంటారు. ఆ రెండు పనులూ సమర్ధవంతంగా జరగనంత వరకూ ఏ భాషా సాహిత్యపు పరిణితీ, గొప్పతనమూ తమ ప్రాంతానికి మాత్రమే కాకుండా ఇతర భాషలకూ, ప్రాంతాలకు కూడా తెలియదు. ఈ పెద్ద లోటును పూడ్చుకోవడం కోసం జరగవలసినంత కృషి జరిగితే గాని ఏ భాషా సాహిత్యపు ఉనికీ, మనకూ ఇతరులకు తెలిసిరాదు.

దేశ భాషాభిమానము తోడిదే దేశాభిమానము, ఏ కులమువారైనా, ఏ మతమువారైనా ఏ దర్జావారైనా తెలుగు మాతృభాషగా గలవారందరూ ఒక్క సంఘమువారనన్ని, సంఘములోని వారందరూ అభివృద్ధి పొందితేనే కాని, సంఘము అభివృద్ధి పొందదనిన్ని, ఎవరు వెనుకబడ్డా సంఘమునకు నష్టమే అనిన్నీ ఎవరు త్రికరణశుద్ధిగా భావిస్తారో వారే దేశాభిమానము గలవారని చెప్పవలెను.

– గిడుగు వెంకట రామమూర్తి

మాతృభాషల్ని అణిచివేసే ప్రభుత్వాలు ప్రజావ్యతిరేకమైనవి. అభివృద్ధి నిరోధకమైనవి కూడా. అలాంటి ప్రభుత్వాలను అధికారంలో ఉండనీయకూడదు.

–తెలుగు భాషోద్యమ సమాఖ్య

మోదుకూరు వేమన జయంతి ఉత్సవ కమిటీ, ఆంధ్ర లొయోలా కళాశాల, విజయవాడ సంయుక్తంగా నిర్వహించిన వేమన జయంతి ఉత్సవాలు.

మోదుకూరు వేమన జయంతి ఉత్సవ కమిటీ, ఆంధ్ర లొయోలా కాళాశాల, విజయవాడ సంయుక్తంగా నిర్వహించిన వేమన జయంతి ఉత్సవాలు.

ది 2024 జనవరి 18న ఆంధ్ర లొయోలా కాలేజీ విద్యార్థినీవిద్యార్థులకు వేమన పద్య పఠన పోటీలు నిర్వహించబడ్డాయి. కాలేజీ వైస్‌ప్రిన్సిపాల్ రె.ఫా.జి.కిరణ్‌కుమార్ యస్.జె. తమ సందేశాన్నిచ్చారు. శ్రీ తియ్యగూర సీతారామి రెడ్డి వేమనపై తాను వ్రాసిన కవితను వినిపించి విద్యార్థులకు కవిత్వరచనా ప్రేరణ నిచ్చారు. డా. మొవ్వా శ్రీనివాసరెడ్డి 1929వ సం॥ నుండి వేమన ఆశయాలను బ్రతికిస్తున్న మోదుకూరు గ్రామ ప్రజల పట్టుదలను వివరిస్తూ విద్యార్థులను రోమాంచితులను చేశారు.

ది. 2024 జనవరి 19న మోదుకూరు గ్రామంలోని వేమన సాహిత్య వికాస పరిషత్ భవనంలో వేమన జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. మధ్యాహ్నం 3–00 గంటలకు ఆంధ్ర లొయోలా కాలేజీ నుండి సుమారు 80మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. వారితో బాటు ఆ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా. మొవ్వా శ్రీనివాసరెడ్డి ,కాలేజీ తెలుగు శాఖాధిపతి డా.కోలాశేఖర్ విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. ఆహ్వానితులందరూ మోదుకూరులోని వేమన విగ్రహాన్ని పూలమాలలతో గౌరవించారు. విద్యార్థులందరూ వేమన పద్యాలను చక్కగా ఆలపించారు. నరసారావుపేటకు చెందిన శ్రీ మహేష్ వేమన పద్యాలను అర్థవంతంగా రాగయుక్తంగా, శ్రావ్యంగా ఆలపించారు. శ్రీ మొవ్వా సాంబిరెడ్డి, డా.కిష్టోఫర్, డా.మొవ్వా శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. డా.యం.యల్.యస్.దేవకుమార్ బి.సి.డి.ఇ ఆంధ్రప్రదేశ్ ముఖ్యకార్యదర్శి మోదుకూరు వేమన జయంతి ఉత్సవాల చరిత్ర (2019–2024) రెండవభాగం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా.వాసవి, డా. లిఖిత, డా. రాశిరెడ్డి తేజదీప్తిరెడ్డి అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ ఇమడాబత్తుల నాగేశ్వరరావు నిర్వహించారు.



1. ఆంధ్ర లొయోలా కళాశాలలో వేమన పద్య పఠన పోటీ నిర్వాహకులు, మరియూ పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు



మోదుకూరు వేమన జయంతి ఉత్సవాల చరిత్ర రెండవ భాగాన్ని ఆవిష్కరిస్తున్న డా. యం. యల్.యస్ దేవకుమార్ బి.సి. డి.ఇ. ఆంధ్రప్రదేశ్ ముఖ్య కార్య నిర్వాహకులు,



గాయకుడు శ్రీ మహేష్ గారిని సత్కరిస్తున్న డా.లిఖిత, డా.తేజదీప్ రెడ్డి, చిరసాని ప్రభాకర రెడ్డి, డా.శేఖర్ తదితరులు.

జి. వి. పూర్ణచందు
9440172642

తీర్థకాకం

లంచం అడగటానికి అల్లురామలింగయ్యచేత "ఆమ్యామ్యా" అంటూ నీళ్లునములుతూ మాట్లాడించి చివరికి దాన్నొక ధ్వన్యనుకరణ పదంగామార్చారు బాపూరమణలు. ఆమ్యామ్యా అంటే లంచం అనేఅర్థం అలా తెలుగుసాహిత్యంలోస్థిరపడిపోయింది.

కాకా పట్టడం కూడా ఇలాంటి పదవే! అనేక అర్థపర్యాయాలు, విపర్యాయాలు చెంది, పొగిడి పనులు చేయించుకునేవాడనే అర్థంలో స్థిరపడింది. దాని ప్రారంభం కాకితోనే జరిగింది. ఈ కాకి ఏకాకే! ఆశచేత నిలకడ లేకుండా తిరిగే కాకి. పిండాల కోసం తీర్థాల దగ్గర తిరిగే ఈ కాకిని 'తీర్థకాకి' అంటారు. తీర్థం అంటే పుణ్యస్నానాలు చేసే పవిత్ర క్షేత్రం. అక్కడ పితృదేవతలకు తర్పణాల కోసం పిండాలు చేసి కాకులకు పెడతారు. ఇలా కాకులకు పెట్టే ఆచారం ఈజిప్షియన్లకూఉంది. వాళ్లప్రాచీనభాషలో'కా' అంటే ఆత్మ. 'కా' అనే చక్రవర్తి (ఫారో-క్రీ.పూ. 3,200) తమ జాతికి ఆత్మ లాంటివాడని అతని పేరున ఆత్మని 'కా' అని పిలిచారు. ఈజిప్టు రాజవంశాల కంటే ఈ "కా" చక్రవర్తి చాలా పూర్వుడు. మనిషి మరణించినా, 'కా' ఆ వ్యక్తి శరీరాన్ని అంటిపెట్టుకునే ఉంటుందని ఫారో అనే చక్రవర్తులకు పిరమిడ్లు నిర్మించారు. 1902లో ఈజిప్టులో ఒక సమాధిని తవ్వితే అందులో ఓ స్థూపాకారపు పాత్రపైన 'కా' అనే పేరు కనిపించింది. ఆఫ్రికా పదాన్ని Af-rui-ka అని విడదీసి 'కా' అంటే మూల పురుషుల జన్మస్థలి అనే అర్థాన్ని సాధించారు. 'కా' అనే పేరుకి బహుశా మూలపురుషుడు అని అర్థం కావచ్చు.

కాకిని ఆహ్వానించి పిండప్రదానం చేసే ఆచారం మనకు లాగానే, ఈజిప్షియన్లకూ ఉంది. ఆఫ్రికన్ భాషల్లో 'కావర్' అనీ, సెమెటిక్ భాషల్లో 'కారి' అనీ, ఒమెటిక్ భాషల్లో 'కుర్' అనీ కాకిని వ్యవహరించేవారు. కాకి పితృదేవతల స్వరూపం అయ్యింది. కాకి పిండాల కథలో ద్రావిడులూ పాత్రధారులే! ఆది నుండీ ఈ పిండప్రదానం మనకూ ఉండే ఉంటుంది. నిరూపించటానికి తగిన ఆధారాల్లేవు.

నిజానికి, క్రీ.పూ. 5వ శతాబ్ది దాకా సమాధులు నిర్మించే అలవాటు మనకూ ఉండేది! మనవాళ్లు పిరమిడ్లు కట్టకపోయినా సమాధులు కట్టారు. క్రీ.పూ. 2000 నుండీ 500 మధ్య కాలాలకు చెందిన కొన్ని సమాధులు తెలుగునాట కనిపించాయి. రాతిపేటికలో శవాన్ని, అతని వస్తువుల్ని, ఆభరణాల్ని ఉంచి, పైనబండరాళ్లతో మూసి పెద్ద గూడు కట్టేవాళ్లు. వీటిని రాక్షసగుళ్ళు, పాండవగుళ్లు ఇలా పిలిచారు. ఆ సమాధులు అనాటి ప్రసిద్ధులవి కూడా కావచ్చు! మనం ఆ చరిత్రని పదిలపరచుకోలేదు. నైలు నుండి కృష్ణదాకా వ్యాపించిన ప్రజలే తొలి ద్రావిడులనే సిద్ధాంతం ప్రకారం, 'కా' పేరున 'కా+కుళం' (కృష్ణానది) లాంటి పేర్లు ఇక్కడా వ్యాప్తి చెందాయి. కాకి పిండాల ఆచారం కూడా ఇలానే ఇక్కడా వ్యాప్తిలోకి వచ్చిందని ఒక ఊహ చేయవచ్చు.

'కాకికి ఎంగిలి చెయ్యి కూడా విసరడు' అనే విమర్శకు తల్లిదండ్రులకు తద్దినం పెట్టడని భావం. సాధారణంగా పిండప్రదానాలు చెరువులు, కాలువలు లేదా నదుల వొడ్డున గానీ, శ్మశానంలో గానీ పెడతారు. పిండాల కోసం కాకులు అక్కడే ఎగుర్తుంటాయి. ఇలా పిండాలకోసం ఆశగా తీర్థాల దగ్గర ఎదురు చూసే కాకిని 'తీర్థకాకి' అంటారు. ఆహారాన్ని పసిగట్టి చేరగలిగే తెలివి కాకులకు ఉంది. తీర్థాల దగ్గర కాకులే కాదు ఉచితంగా పొందేందుకు చాలా రకాల మనుషులు గుమిచేరి విసిగించి వేధిస్తుంటారు. వీళ్లని తీర్థకాకి అంటారు ఎగతాళిగా! ఈ తీర్థకాకిని 'అదవ' అనికూడా పిలుస్తారు. అందమైన ఇలాంటి తెలుగు తిట్లు చాలా ఉన్నాయి. ఒకరి మోచేతి కింద నీళ్లు తాగే వాడు అదవ. వాడిది అదవ బతుకు. బహుశా సంస్కృత 'అధవః'కు ఇది వికృతి కావచ్చు. సారా కోసం నీచంగా దిగజారి అడుక్కొని తాగటాన్ని పాండురంగ మహాత్మ్యంలో తెనాలి రామకృష్ణుడు 'అదవతాగుడు' అన్నాడు. దీన్ని Nigger boozing అనీ, ఇలా తాగేవాణ్ణి Knave అనీ పిలుస్తారు. ఎవడో తాగిన గ్లాసులో అడుగూబొడుగూ మిగిలిన సారాచుక్కల్ని తాగే 'అదవ' అని! కాల్చి పడేసిన సిగరెట్ పీకల్ని ఏరుకుని తాగేవాడూ ఇలాంటివాడే! సిగ్గు, ఆత్మాభిమానం అన్నీ వదిలేసి తన పని నెరవేరటంకోసం ఎంతనీచానికైనా దిగజారే అదవలు తీర్థకాకుల్లా మారుతుంటారు.

తీర్థకాకిలా ఎంగిలి మెతుకుల కోసం దిగజారటాన్ని తీర్థకాకం అంటారు. దీన్ని కాకా పట్టటం అంటున్నారు. కాకి కావుకావు అంటోందంటే ఏవీ శాశ్వతం కావంటోందని కరుణశ్రీ భాష్యం చెప్పారు. కా...కా అంటోందంటే అది కాకా పట్టోందని అర్థం.


టైర్ కొట్టడం అంటే ఇదే! తైర్ లేదా తయిర్ అంటే పెరుగు అనీ, పొగడ్త అనీ రెండర్థాలూ ఉన్నాయి. తైరుకొట్టాడంటే అంటే పొగిడి కాకాపట్టాడని! పగలు చూస్తే రాత్రికి కల్లోకి వచ్చేలా ఉన్నవాణ్ణి సుందరాంగుడు అని పొగిడ్తే అది తైర్ కొట్టటం! తోమటం అనే ప్రయోగం కూడా ఉంది. ఎంత తోమితే అంత త్వరగా పని పూర్తవుతుంది! తోమించుకునే వాడికి వీడు తోముతున్నాడని తెలుసు. కాసేపు తోమించుకుని ఇద్దామనే ఆగాడన్నమాట! తాళంవేయటం, వంతపాడటం అని కూడా పిలుస్తారు.


ఎక్కడో ఎందుకో మొదలైన ఈ తీర్థకాకం జన వ్యవహారంలో ఇలా చిలవలుపలవలై కొత్త అర్థంలోకి మారిపోయింది. ఇలాంటి వ్యంగ్యవైభవాన్ని మరిచి పోతున్నామంటే సరసమూ, రసమూ, రసికతా కోల్పోయి, యాంత్రికంగా మారిపోతున్నామని అర్థం!



పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ:
రచన: డా.కత్తి పద్మారావు
పుటలు: 467, వెల: రు.500/-
ప్రతులకు : కత్తి స్వర్ణకుమారి
లోకాయత పబ్లికేషన్స్, లుంబినీ వనం
అంబేద్కర్ కాలనీ, పొన్నూరు-522 124
గుంటూరు జిల్లా, ఫోన్ - 9849741695

ఈ దేశం మాది : కవిత్వం
రచన: డా.కత్తి పద్మారావు
పుటలు: 467, వెల: రు.500/-
ప్రతులకు : కత్తి స్వర్ణకుమారి
లోకాయత పబ్లికేషన్స్, లుంబినీ వనం
అంబేద్కర్ కాలనీ, పొన్నూరు-522 124
గుంటూరు జిల్లా
ఫోన్ - 9849741695





లింగమూర్తి శతకము : శ్రీ కపిలవాయిగారి సాహితీ జీవిత విషయాత్మకం
రచన : వైద్యం వేంకటేశ్వరాచార్యులు
పుటలు:200, వెల: రు.200/
ప్రతులకు: కపిలవాయి అశోక్ బాబు,ఫ్లాట్ నెం.404,
వైదేహి నివాస్ గోల్డెన్ పాం,అచ్యుత్‌రెడ్డి మార్గ్-500044
సెల్ : 8790727772

కలాలు సజీవమే :కవిత్వం
రచన: మహమ్మద్ ఖాజామైనద్దీన్
పుటలు:92, వెల: రు.50/-
ప్రతులకు:తెలంగాణ సాహితి,
ఇంటి నెం.1-10-85,/18
సాహెబ్ గుట్ట మహబూబ్‌నగర్
ఫోన్ - 9396626276






ముక్కాలు-2
రచన :డా.జి.వి.పూర్ణచంద్ కవిత
పుటలు:104, వెల: రు.100/-
ప్రతులకు: జి.వి.పూర్ణచంద్, సుశృత ఆయుర్వేదిక్ హాస్పటల్, సత్నమ్ టవర్స్,
బకింగ్‌హామ్ పోస్టాఫీస్ ఎదురు, గవర్నర్ పేట,
విజయవాడ -520002,
ఫోన్:9440167697

మండుతున్న సూర్యులు- కవిత్వం
రచన: మహమ్మద్ ఖాజామైనద్దీన్
పుటలు:92, వెల: రు.50/-
ప్రతులకు:తెలంగాణ సాహితి, ఇంటి నెం.1-10-85,/18
సాహెబ్ గుట్ట మహబూబ్‌నగర్
ఫోన్ - 9396626276






నానీల సుగంధం:
రచయిత : డా.గిన్నారపు ఆదినారాయణ
పుటలు:120, వెల: రు.100/-
ప్రతులకు: గిన్నారపు సునీత,
ఫ్లాట్ నెం.304,3-1-23,/2, రామశంకర్ నగర్,బోడ్రై, ఓల్డ్ రామంతాపూర్,
హైదరాబాద్ -500013,
సెల్ : 9949532456


అనగనగా : కరణం కథలు
రచయిత : కరణం కృష్ణ కుమార్
పుటలు:136, వెల: రు.100/-
ప్రతులకు: కరణం కృష్ణ కుమార్
7-8/1, అంబేద్కర్ కాలనీ ఎదురు,
పెనమలూరు,విజయవాడ-521139
సెల్ : 9848428978





ఆర్మేస్- కథా వీధి
రచయిత: ఎం.ఎస్.రామకృష్ణ
పుటలు: 267, వెల: రు.400/-
ప్రతులకు : సెల్ : 7337033046


అప్పగింతలు-చలపాక ప్రకాష్ కథలు
రచన : చలపాక ప్రకాష్
పుటలు:124, వెల: రు.125/-
ప్రతులకు: చలపాక ప్రకాష్
డోర్ నెం.1-4/3-36, సంజయ్ గాంధీ కాలనీ, విద్యాధరపురం,
విజయవాడ- 520012
సెల్ : 9247475975





అనగనగా ఓ ప్రశ్న:
తెలుగు కోరా రచయితల వ్యాస సంకలనం
పుటలు: 192, వెల: అమూల్యం
ప్రతులకు : సరస్వతుల రామనరసిహం(సరసి)
సెల్ : 9440542950

సెల్ఫీ: నా లైఫ్ స్టోరీ
రచయిత : వి.వి.ప్రసాదరావు
పుటలు: 192, వెల : రు.500/-
ప్రతులకు : వి.వి.ప్రసాదరావు,
బి-911,శక్తి ప్రణామం సాకేత్ భుసత్వ రోడ్
అయోధ్యా క్రాస్ రోడ్, గౌడవల్లీ, కొంపల్లి
హైదరాబాద్- 501401,తెలంగాణ
సెల్ : 6303009010



Owned, printed & published by Samala Lakshmana Babu (9440448244) and printed at Sri Mahalakshmi Offset Printers, 16-7-20, Veera Raghavulu Street, Sharabu Bazaar, Tenali, Guntur Dist. and published from 8-386, Jivaka Bhawan, Angalakuduru Post, Tenali Mandal, Guntur Dist. - 522211. Editor: Dr. SAMALA RAMESH BABU (9848016136), RNI-APTEL/2015/62362

వైభవంగా మొదలై అట్టహాసంగా ముగిసిన
46వ ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ వార్షిక సభలు

ఆచార్య కె. సి. రెడ్డి నేతృత్వంలో, ఆచార్య వకుళాభరణం రామకృష్ణ మార్గదర్శకత్వంలో జనవరి 6,7వ తేదీలలో విశాఖపట్టణంలోని డాక్టర్ బుల్లయ్య కళాశాలలో జరిగిన చరిత్ర కాంగ్రెస్ వార్షిక సభలో తెలుగు ఉభయ రాష్ట్రాలలోని చరిత్రకారులు, మేధావులు, అధ్యాపకులు, చరిత్ర పరిశోధకులు మరియు ఇతర రాష్ట్రాలలో చరిత్రను బోధించే తెలుగు రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, తెలుగు వారి సంస్కృతినీ



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆచార్య వకుళాభరణం రామకృష్ణ

తెలుగు వారి చారిత్రక విశేషాల గొప్పతనాన్నీ దేశ విదేశాలకు తెలియజేస్తున్న ఈ ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్‌కు కూడా గొప్ప చరిత్ర ఉంది. 1976 లో కావలిలోని జవహర్ భారతి కళాశాలలో డాక్టర్ మల్లిరెడ్డి పట్టాభిరామిరెడ్డి చొరవతో మొదలైన ఈ చరిత్ర కాంగ్రెస్ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తెలుగు రాష్ట్రాలలో ఏదో ఒకచోట చరిత్రకారుల్ని సమావేశపరచి ఇంతవరకూ 46వార్షిక సభలను దిగ్విజయంగా జరుపుకొంటూ నూతన ఒరవడులను సృష్టించుకొంటోంది.

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ సభలకు ఆతిథ్యం ఇచ్చిన డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల అధ్యక్షులు ఆచార్య కె. సి. రెడ్డి జ్యోతిని వెలిగించి సమావేశాలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత డి. జి. పి. శ్రీ చెన్నూరు ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోని విశ్వ విద్యాలయాలలో చరిత్ర సబ్జెక్టును, చరిత్ర విభాగాలనూ తొలగిస్తూ చరిత్ర ప్రాధాన్యతను తక్కువ చేస్తున్నారని, మన చరిత్ర సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నదని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ పూర్వ అధ్యక్షులు విశ్రాంత ఆచార్యులు డి. కిరణ్ క్రాంత్ చౌదరి నుండి బాధ్యతలు తీసుకొన్న ప్రస్తుత సభకు అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న విశ్రాంత ఆచార్యులు మాజేటి సోమశేఖరరావు భావితరాలకు మన చరిత్ర ప్రాధాన్యతను తెలియజేస్తూ, చరిత్ర పట్ల విద్యార్థులలో మక్కువ కలుగజేయటానికి సామాజిక శాస్త్రాలను బోధించే ఉపాధ్యాయులూ, అధ్యాపకులూ కృషి చేయాలని, తమ సంస్థ చరిత్ర పునర్వైభవానికి చేస్తున్న కృషిని వివరించారు. విశ్రాంత ఆచార్యులు కె. తిమ్మారెడ్డి చరిత్ర విశిష్టతను తెలియజేస్తూ తెలుగువారి గత వైభవాన్ని గుర్తుచేసుకొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. సమత నిర్వహణలో గత సంవత్సరం కడపలో జరిగిన చరిత్ర కాంగ్రెస్ అకడమిక్ విభాగాలలో సమర్పించిన పరిశోధన పత్రాలతో ప్రచురితమైన ప్రొసీడింగ్స్ ను ఆవిష్కరించారు. ఈ పరిశోధనా



సమావేశానికి విచ్చేసిన ప్రతినిధులు

పత్రాల ప్రొసీడింగ్స్‌కు విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం వారు ఆమోదించిన జర్నల్ గా గుర్తింపు కలదు. తర్వాత ఈ సభలలో ప్రాచీన, మధ్య, ఆధునిక, ప్రాంతీయ, చరిత్ర రచన విభాగాలకు అధ్యక్షులుగా వ్యవహరించే డాక్టర్ మురళీమోహన్, నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు, డాక్టర్ జె. కృష్ణ ప్రసాద్ బాబు, జవహర్ భారతి కళాశాల, కావలి, ఆచార్య మల్లి గాంధీ, ప్రాంతీయ విద్యా కేంద్రం, మైసూరు, డాక్టర్ ఎల్. రూపవాణి, చరిత్ర అధ్యాపకులు, విశాఖపట్టణం, ఆచార్య అజీజ్ హుస్సేన్, మౌలానా జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, అలాగే మామిడిపూడి వెంకట రంగయ్య స్మారక ఉపన్యాసకులు విశ్రాంత ఆచార్యులు గారపాటి ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు భారతీయ భాషాశాస్త్రజ్ఞుల సంఘం వారిని ప్రధానకార్యదర్శి డాక్టర్ మొవ్వా శ్రీనివాస రెడ్డి సభికులకు పరిచయం చేశారు.

తర్వాత జరిగిన వివిధ అకడమిక్ విభాగాలలో 138 మంది చరిత్రకారులు తమ పరిశోధనాపత్రాలను వివిధ విభాగాలలో సమర్పించారు. సుమారు 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

వచ్చే ఏడాది ఈ సభలను ఎస్. కె. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గూడూరులో జరుపుటకు నిర్ణయించి సట్లు ప్రకటించారు.

డాక్టర్ గోవిందు సురేంద్ర
సంయుక్త కార్యదర్శి,

అమ్మనుడి తెలుగుజాతి పత్రిక
AMMANUDI (Telugu Monthly)
FEBRUARY 2024
Vol :9, Issues: 12

Date of publication : 1st of every month
Date of posting : 3rd & 6th of every month

RNI-APTEL / 2015/62362
Postal Reg NO. TEN/15/2024-26

If not delivered, please return to : 'The Publisher, AMMANUDI Monthly,
8-386, Jivaka Bhavanam,ANGALAKUDURU (po),TENALI-522 211,Guntur (dt) A.P. Cell:94929 80244